సూర్య 18 వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శనివారం | 6 సెప్టెంబర్ 2025 | హైదరాబాద్ | పేజీలు 10+8 | వెల: రూ. 6.50 సంపుటి 18 | సంచిక 316
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ... suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం భాద్రపదం మాసంచతుర్దశి రా.12.57 వరకు, ధనిష్ట రా.11.15 వరకు, వర్జ్యం లేదు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.5.48 నుంచి 7.27 వరకు

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



- స్వల్పంగా నష్టపోయిన సెన్సెక్స్, లాభాల్లో నిలిచిన నిఫ్టీ
- వెల్లువెత్తిన కొనుగోళ్లతో దూసుకెళ్లిన ఆటో షేర్లు
- అమ్మకాల ఒత్తిడితో కుప్పకూలిన ఐటీ, ఎఫ్ఎంసీజీ రంగాలు

5 లో

# బై..బై...గణేశా

జై.. బోలో గణేష్ మహరాజ్ కీ..
నినాదాలు హోరెత్తిన తెలుగు వాకిళ్లు...
నిమజ్జనాలకు తరలిన వినాయకులు

వివరాలు లోపలి పేజీల్లో



## ఉపరాష్ట్రపతి ఎన్నికపై మోడీ
# ఫోకస్

### మెజారిటీ లక్ష్యం దిశగా అడుగులు



6 లో

## రాష్ట్రంలో నూతన విద్యా
# విధానం తెస్తాం

- పదేళ్లలో విద్య అస్తవ్యస్తమయ్యింది
- మీ సోదరుడిగా విద్యా శాఖను నా దగ్గర పెట్టుకున్నా
- నేనే స్వయంగా విద్యా శాఖను పర్యవేక్షిస్తున్నా
- నేను ఉంటే విద్యా శాఖ బాగుపడుతుందనో, పేద పిల్లలు బాగుపడుతారనో కొందరు నాపై విమర్శలు
- గురుపూజోత్సవం 2025 కార్యక్రమంలో సీఎం రేవంత్



2 లో



## చైనాతో సరిహద్దు సమస్యే అతిపెద్ద సవాలు

- సామాజిక, రాజకీయ లేదా ఆర్థిక అశాంతి ఎదుర్కొంటున్న పొరుగు దేశాలు

6 లో

## పాకిస్థాన్‌కు ఊహించని షాకిచ్చిన చైనా!

చైనా, పాకిస్తాన్ ఎకనామిక్ కారిడార్ ప్రాజెక్ట్‌లో వెనకడుగు



సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## పేద ప్రజలకు
# మెరుగైన వైద్యం

- ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం కలిగేలా మెరుగైన వైద్యం అందేలా చర్యలు
- ప్రజా ప్రభుత్వంలో వైద్య ఆరోగ్య శాఖలో తొమ్మిది వేల పోస్టుల భర్తీ
- నారాయణఖేడ్ నియోజకవర్గంలో రూ.12.86 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవం చేసిన మంత్రి
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

రాష్ట్రంలోని నిరుపేద ప్రజలందరికీ మెరుగైన ఉచిత వైద్యం అందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.



2 లో

## రైజింగ్ తెలంగాణలో భాగస్వామ్యం అవ్వండి



గల్ఫ్ పారిశ్రామికవేత్తలు, ఎన్ఆర్ఐలకు మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం

## వరద బాధితులకు ఇన్ఫోసిస్ విరాళం



వివరాలు-2లో

## రాష్ట్రానికి చేరిన 11,181
# మెట్రిక్ టన్నుల యూరియా

- వచ్చే 20 రోజుల్లో ప్రతినిత్యం 10 వేల మెట్రిక్ టన్నుల చొప్పున సరఫరా
- కేంద్రాన్ని కోరిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- రైతు వేదికల వద్ద అదనపు యూరియా సేల్ కౌంటర్లు ఏర్పాటుకు ఆదేశం
- నేడు మరో 9039 మెట్రిక్ టన్నులు రాక

రాష్ట్ర వ్యాప్తంగా యూరియా సరఫరా పెరుగుతున్న నేపథ్యంలో రైతు వేదికల వద్ద అదనపు యూరియా సేల్ కౌంటర్లను ఏర్పాటు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. రైతులకు ఎరువులు సులభంగా అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది.



3 లో

## అంతా ఇంతే!




త్వరగా వెళ్లాం స్వామీ వర్షాలొస్తే ముందుగానే నిమజ్జనం అయ్యేలా ఉన్నాం!

## ఇండియా, రష్యా, చైనాలను
# కోల్పోయాం



6 లో

- వారి బంధం చాలా కాలం ఉంటుంది
- ట్రంప్ నిర్ణయాలు వ్యూహాత్మక తప్పిదమని రక్షణ నిపుణుల ఆందోళన

చైనా చేతిలో భారత్, రష్యాలు ఓడిపోయాయని ట్రంప్ అన్నారు: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ జె. ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ట్రూత్ సోషల్‌లో ఒక సంచలనాత్మక పోస్ట్ చేశారు. "మనం భారత్, రష్యాలను అత్యంత లోతైన, చీకటి చైనాకు కోల్పోయినట్లుగా మారింది.

## మంత్రి ఉత్తమ్‌తో డెన్మార్క్
# రాయబారి భేటి

- రెండు దేశాల మధ్య వాణిజ్య, పారిశ్రామిక సంబంధాలపై చర్చ
- తెలంగాణలో పెట్టుబడులకు ఆహ్వానం



2 లో

డెన్మార్క్ రాయబారి రాస్మస్ క్రిస్టేన్సన్ శుక్రవారం రోజున రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మర్యాద పూర్వకంగా భేటి అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డెన్మార్క్ రాయబారితో జరిగిన భేటీలో వాణిజ్య,పారిశ్రామిక రంగంలో రెండు దేశాల మధ్య మరింత బలపడాలని ఆకాంక్షించారు.

## హైటెక్స్‌లో కొలువుల
# పండుగ



3 లో

- కొత్తగా రిక్రూట్ అయిన గ్రామ పాలనా అధికారులు
- వారికి నియామక పత్రాలను అందజేసిన సీఎం రేవంత్ రెడ్డి
- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అంతా ఇబ్బందులేనని వ్యాఖ్య

ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌తో పాటు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, హర్కర వేణుగోపాల్, మండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులు హాజరైనారు.

## ప్రతి ఒక్కరిపై విఘ్నేశ్వరుడి
# ఆశీర్వాదం ఉండాలి

- రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా గణేష్ నవరాత్రులు
- నేడు నిమజ్జన కార్యక్రమం కోసం ఏర్పాట్లు కొనసాగుతున్నాయి
- దేశంలోనే గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ ఇస్తోంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం
- ఖైతాబాద్ గణపతిని లక్షల్లో దర్శనం చేసుకున్న భక్తులు
- నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి పొన్నం



2 లో



"మీరు మారాలనుకుంటే, ముందుగా మీ ఆలోచనలే మారాలి."

- మహాత్మా గాంధీ



"నీవు నిన్ను నమ్ముకుంటే, ప్రపంచం నిన్ను నమ్ముతుంది."

- డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం



"విఫలమైన ప్రతి ప్రయత్నం విజయం వైపు ఒక అడుగు."

- థామస్ ఎడిసన్

# తెలంగాణలో నూతన విద్యా విధానం తెస్తాం



- పదేళ్లలో విద్య అస్తవ్యస్తమయ్యింది ● మీ సోదరుడిగా విద్యా శాఖను నాదగ్గర పెట్టుకున్నా ● నేనే స్వయంగా విద్యా శాఖను పర్యవేక్షిస్తున్నా ● నేను ఉంటే విద్యా శాఖ బాగుపడుతుందనో, పేద పిల్లలు బాగుపడుతారనో కొందరు నాపై విమర్శలు ● విమర్శకులకు నేను ఒకటే చెబుతున్నా ● విద్యా శాఖలో సమస్యలు అర్థం చేసుకుని పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నా ● కేజీ టూ పీజీ ఉచిత విద్య అందిస్తామని చెప్పి పదేళ్లు గడిచింది ● అది అమలు జరిగిందా అనేది మీరే ఆలోచించుకోవాలి ● తెలంగాణ ఉద్యమంలో ప్రతీ పల్లెకు జై తెలంగాణ నినాదాన్ని చేరవేసింది ఉపాధ్యాయులే ● గురుపూజోత్సవం-2025 కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో్రపతినిధిః ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం విద్యారంగాన్ని వ్యాపారంగా మార్చుకుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. గత ప్రభుత్వంలో నూతన నియామకాలు లేవని ఆరోపించారు. గొప్ప చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ మూతపడే పరిస్థితికి వచ్చిందన్నారు. హైదరాబాద్‌లోని మాదాపూర్ శిల్పకళావేదికలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురుపూజోత్సవ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందన్నారు. విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నదని, విద్యాశాఖను స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రతిసమస్యను పరిష్కరిస్తున్నానని చెప్పారు. విద్యాశాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరముందని, తెలంగాణకు నూతన విద్యా విధానం కావాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు బోధిస్తున్నట్లు చెప్పారు. "ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ల కంటే నాణ్యమైన విద్య అందిస్తామని ప్రతిజ్ఞ చేద్దాం. ఏటా 200 మంది టీచర్లను విదేశాలకు పంపి.. అక్కడి విద్యా విధానం అధ్యయనం చేసేలా ప్రోత్సహిస్తాం. ఢిల్లీలో కేజ్రీవాల్ రెండోసారి సీఎం కావడానికి ఆయన చేసిన విద్యాభివృద్ధే కారణం. నాకూ స్వార్థం ఉంది. టీచర్లు బాగా పని చేస్తే నేనూ రెండోసారి సీఎం అవ్వాలనుకుంటున్నా. మీతోపాటే నేనూ కష్టపడతా. నేను ఫామ్ హౌస్‌లో పడుకుంటా.. మళ్లీ సీఎంను చేయండి అని అనట్లేదు. విద్యాభివృద్ధి కోసం టీచర్లు ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తా. ఐటీఐలు అప్‌డేట్ చేసి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌గా మార్చాం. ఏటీసీలో టాటా కంపెనీ కల్పించిన సదుపాయాలు చూస్తే నాకే మతిపోయింది. 140 కోట్ల మంది జనాభా ఉన్న భారత్.. ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణం సాధించలేదు. దక్షిణ కొరియాలో ఒక్క యూనివర్సిటీకి చెందిన వారే 16 స్వర్ణపతకాలు సాధించారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీయండి. వారికి ప్రభుత్వమే అన్ని సదుపాయాలు కల్పిస్తుంది. క్రీడల్లో రాణించిన క్రికెటర్ సిరాజ్, బాక్సర్ నిఖత్ జరీన్ డీఎస్పీ అయ్యారు" అని రేవంత్ తెలిపారు. "చాలా చోట్ల కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్య అందడం లేదు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉపాధ్యాయులు క్రియాశీలక పాత్ర పోషించారు. ప్రతి గ్రామానికి జై తెలంగాణ నినాదాన్ని చేరవేసింది ఉపాధ్యాయులే. జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించేలా చేశారు. రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులు తమ సమస్యలను ఏ విధంగా పరిష్కరించుకున్నారు? నేనూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనే ఈ స్థాయికి వచ్చాను. గతంలో గురుపూజోత్సవం ఎప్పుడైనా జరిగిందా..? అందులో సీఎం పాల్గొన్నారా? తెలంగాణ పునర్నిర్మాణంలో టీచర్ల సహకారం కావాలి. పిల్లలు ఎక్కువ సమయం టీచర్ల వద్దే ఉంటారు. పిల్లలతో కలిసే టీచర్ల మధ్యాహ్న భోజనం చేయాలి. వర్సిటీలకు వీసీలను నియమించడానికి గత ప్రభుత్వానికి తీరిక లేదు. ప్రస్తుతం ప్రభుత్వం, టీచర్ల చొరవతో కొత్తగా 3 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. ప్రైవేట్ స్కూళ్ల టీచర్ల కంటే.. ప్రభుత్వ టీచర్లకు నైపుణ్యం ఎక్కువ. వివాదాస్పదమైన విద్యాశాఖ తీసుకోవద్దని నాకు కొందరు సూచించారు. అయినా వినకుండా ఈ శాఖను నా వద్దే ఉంచుకున్నా"అని రేవంత్‌రెడ్డి అన్నారు

## దేశంలోనే గణేశ్ ఉత్సవాలకు ఖైరతాబాద్ ప్రసిద్ధి

- గణేశ్ ఉత్సవ సమితి సభ్యులను అభినందిస్తున్నా ● రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఉత్సవ సమితికి అన్ని విధాలుగా సహకారం అందిస్తాం ● సీఎం రేవంత్‌రెడ్డి



తెలంగాణ బ్యూరో్రపతినిధిః ఖైరతాబాద్ మహాగణపతిని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దర్శించుకున్నారు. స్వామివారికి సీఎం ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. "71 ఏళ్ల క్రితం గణేశ్ ఉత్సవ సమితి ఒకే ఒక్క అడుగు గణేశుడిని ప్రతిష్ఠించుకుని ఉత్సవాలను ప్రారంభించింది. దేశంలోనే గణేశ్ ఉత్సవాలకు ఖైరతాబాద్ ప్రసిద్ధి చెందింది. ఒక్కసారి నిర్వహణే కష్టమైన ఈరోజుల్లో ఎన్ని ఇబ్బందులు వచ్చినా వాటిని తట్టుకుంటూ ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ సమితి ఉత్సవాలను కొనసాగిస్తోంది. గతంలో పీసీసీ అధ్యక్షుడిగా, ఇప్పుడు సీఎంగా ఈ ఉత్సవాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. రాష్ట్రంలో గణేశ్ మండపాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందించింది. ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో ఎక్కడా సమస్యలు లేకుండా ఉత్సవాలను పూర్తిచేసుకున్నాం. ఉత్సవాలను విజయవంతంగా ముగించిన గణేశ్ ఉత్సవ సమితి సభ్యులను అభినందిస్తున్నా. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఉత్సవ సమితికి అన్ని విధాలుగా సహకారం అందిస్తాం" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## వరద బాధితులకు ఇన్ఫోసిస్ విరాళం

- కామారెడ్డిలో రూ.15లక్షల విలువైన 495 నిత్యావసర కిట్ల పంపిణీకి సిద్ధం ● ములుగులో రూ.20లక్షల.. 634 నిత్యావసర కిట్ల పంపిణీ చేయనున్నట్లు వెల్లడి ● ఇన్ఫోసిస్ ఫౌండేషన్‌ను అభినందించిన మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో్రపతినిధిః వరద బాధితుల కోసం ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ముందుకొచ్చింది. కామారెడ్డిలో రూ.15 లక్షల విలువైన 495 నిత్యావసర కిట్లను పంపిణీ చేయడానికి సిద్ధమైన ఫౌండేషన్‌ను ఇన్చార్జ్ మంత్రి సీతక్క అభినందించారు. ఆపద సమయంలో సహాయం అందిస్తున్న ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ప్రతినిధులు వంశీ, వినోద్‌లను ప్రజా భవన్‌లో సీతక్క ప్రత్యేకంగా అభినందించారు. ఇక ములుగులో 20 లక్షల విలువైన 634 నిత్యావసర కిట్లను త్వరలో పంపిణీ చేయనున్నట్లు ఇన్ఫోసిస్ ఫౌండేషన్ తెలిపింది.

మంత్రి సీతక్కను కలిసిన ఇస్కాన్ ప్రతినిధులు

ప్రజాభవన్లో మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన ఇస్కాన్ ప్రతినిధులు. సిరిసిల్ల జిల్లా లోని నేరెళ్ల గ్రామంలో 18 ఎకరాల్లో నిర్మిస్తున్న ఇస్కాన్ ప్రాజెక్టుకు రహదారి మార్గం కల్పించాలని మంత్రి సీతక్కకి విజ్ఞప్తి చేసిన ఇస్కాన్ బృందం. నేరెళ్లలో గోశాల, అన్నదాన సత్రం, సేంద్రియ వ్యవసాయ పద్ధతులు శిక్షణ, సోలార్ విద్యుత్, సాలిడ్ వాటర్ వేస్ట్ మేనేజ్మెంట్ తోపాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టనున్న ఇస్కాన్. ఆ ప్రాజెక్ట్ కు రహదారి వసతి కల్పించాలని మంత్రి సీతక్కకు విజ్ఞప్తి చేసిన ప్రతినిధులు. సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క. ఇస్కాన్ ప్రాజెక్టుకు రహదారి నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పిఆర్ ఈఎన్సీ కి ఆదేశాలు జారీ చేశారు.

మంత్రి సీతక్కతో నీట్ క్వాలిఫైడ్ విద్యార్థులు భేటీ

ప్రజా భవన్ లో మంత్రి సీతక్కను కలిసిన నీట్ క్వాలిఫైడ్ విద్యార్థులు, తల్లిదండ్రులు. నీట్ పరీక్షలో మంచి ర్యాంకు సాధించినా సుప్రీంకోర్టు తీర్పు కారణంగా కౌన్సిలింగ్ కు హాజరు కాలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేసిన విద్యార్థులు. తెలంగాణ బిడ్డలమైనప్పటికీ కేవలం ఇంటర్మీడియట్ పొరుగు రాష్ట్రాల్లో చదవడం వల్ల తమ నష్టపోతున్నామని సీతక్క దృష్టికి తీసుకువచ్చిన విద్యార్థులు. సంబంధిత శాఖ మంత్రి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చిన మంత్రి సీతక్క. మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు.

### గ్రామాధికారుల నియామకానికి
## శ్రీకారం చుట్టాం

- రాష్ట్ర ప్రజలకు విశేష సేవలందించండి
- ఉద్యోగులకు రెవెన్యూ మంత్రి పొంగులేటి పిలుపు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిన వెంటనే గ్రామ సుపరిపాలనపై దృష్టి సారించి గ్రామాధికారుల నియామకానికి శ్రీకారం చుట్టామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ హైటెక్స్‌లో శుక్రవారం నాడు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్న జీపీవోల నియామక పత్రాల అందజేత కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గత ప్రభుత్వం 2020 ఆర్వోఆర్ చట్టం, ధరణి పోర్టల్ వల్ల తెలంగాణ సమాజం తీవ్రంగా నష్టపోయిందన్నారు. అందువల్లే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ధరణిని బంగాళాఖాతంలో కలిపేసి భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని, దీని రూపకల్పన సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని సుమారు 36-37 గంటలకు పైగా పలుమార్లు విసిగించి ఆయన సలహాలతో మరీ అద్భుతంగా తీసుకువచ్చామని వివరించారు. భూభారతిని తొలుత 4 మండలాల్లోని 4 గ్రామాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా తీసుకువచ్చామని తర్వాత 32 మండలాల్లోనూ, జూన్ 2 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు అందించామని వివరించారు. ఎవరి నుంచి ఒక్క రూపాయికూడా తీసుకోకుండా 8.65 లక్షల దరఖాస్తులు తీసుకున్నామని తెలిపారు . గత ప్రభుత్వంలో సాదాబైనామాలపై సుమారు 9.26 లక్షల దరఖాస్తులకు మోక్షం కలగలేదని, పైగా కోర్టులలో కేసులు నమోదయ్యాయని తెలిపారు. తాజా నిర్వహించిన సదస్సులలో సుమారు 8.65 లక్షల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇందిరమ్మ ప్రభుత్వం తరఫున మరింత గట్టిగా కృషి చేసి వారం రోజుల క్రితం కోర్టులో సాదాబైనామాలపై స్టేను తొలగించేలా ప్రయత్నించి సఫలమయ్యామని తెలిపారు. గతంలో వచ్చిన దరఖాస్తులు, ప్రస్తుత తాజా దరఖాస్తులన్నింటినీ సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో 6860 క్లస్టర్‌లను ఏర్పాటు చేసి 10,954 రెవెన్యూ గ్రామాలలో గ్రామపరిపాలనాధికారుల నియామకం చేపడుతున్నామని వివరించారు. సర్వేయర్ల నియామకం ద్వారా భూ సమస్యలకు చెక్ పెడతామన్నారు. 318 మంది సర్వేయర్లుకు అదనంగా 800 మందిని నియమించడమేగాక 7000 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను వచ్చే ఉగాదిలోగా భర్తీ చేస్తామని ప్రకటించారు. అంతేగాక సుమారు 3 దశాబ్దాలుగా వివిధ ప్రాజెక్ట్ లకు జరిగిన భూ సేకరణలో ఇంకా రైతుల పేర్లు పానీలో ఉండిపోయాయని ఈ సమస్యను కూడా పరిష్కరిస్తామన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31వ తేదీనాటికి అన్ని గ్రామాల వారీగా జమాబందీ మేరకు అప్పటి వరకు జరిగిన క్రయవిక్రయాలను హక్కులను వివరించేలా ప్రకటన జారీ చేస్తామన్నారు. దీని హార్డ్‌కాపీలు ప్రతి రెవెన్యూ గ్రామంలో అందుబాటులో ఉంచుతామన్నారు. ఇకపై ప్రభుత్వానికి మాట, మచ్చ రాకుండా పనిచేయాల్సిన బాధ్యత రెవెన్యూ కుటుంబ సభ్యులదేనని చెబుతూ ఉన్నత సేవలు అందిస్తామంటూ మంత్రిగారు ప్రత్యేకంగా ప్రతిజ్ఞ చేయించారు. నాతోపాటు మీరు , మీతోపాటు నేను ప్రజలకు మరిన్ని మంచి సేవలు అందిద్దామన్నారు.

## రైజింగ్ తెలంగాణలో భాగస్వామ్యం అవ్వండి



- పరిశ్రమల ఏర్పాటుకు అన్ని రకాలుగా అనుకూలం ● పెట్టుబడులు పెట్టండి... రాష్ట్ర పురోగతిలో పాలు పంచుకోండి ● గల్ఫ్ పారిశ్రామికవేత్తలు, ఎన్ఆర్ఐలకు మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం

తెలంగాణ బ్యూరో్రపతినిధిః 'రైజింగ్ తెలంగాణ'లో భాగస్వామ్యం కావాలని గల్ఫ్ పారిశ్రామికవేత్తలు, ప్రవాస భారతీయులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. పరిశ్రమల ఏర్పాటుకు అన్ని రకాలుగా అనుకూలంగా ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. 'సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ వీకెండ్ %-% దుబాయి 2025'లో భాగంగా యూఏఈలో నిర్వహించిన సౌత్ ఇండియన్ బిజినెస్ అచీవర్స్ అవార్డు(సైబా)ల ప్రదానోత్సవానికి ఆయన అతిథిగా హాజరయ్యారు. ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలుస్తున్న తెలంగాణ పురోగతిని, భవిష్యత్ ప్రణాళికలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. 'భౌగోళిక విస్తీర్ణంలో 11, జనాభా పరంగా తెలంగాణ 12వ స్థానంలో ఉంది. అయినా... దేశ జీడీపీలో మా వాటా 5 శాతం కంటే ఎక్కువే. 2024%-%25 ఆర్థిక సంవత్సరంలో జీఎస్ డీపీ వృద్ధి రేటు 8.2 శాతంగా నమోదయ్యింది. ఇది జాతీయ సగటు కంటే ఎక్కువ. గత 18 నెలల్లో తెలంగాణ లైఫ్ సైన్సెస్, ఈవీ, ఏరోస్పేస్, లాజిస్టిక్స్, ఏఐ, పునరుత్పాదక ఇంధనం తదితర రంగాల్లో రూ.3.28 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించింది' అని చెప్పారు. 'ఎలీ లిల్లీ లాంటి అనేక ప్రపంచ దిగ్గజ సంస్థలు తెలంగాణను తమ గమ్యస్థానంగా మార్చుకున్నాయి. ఇప్పటికే యూఏఈ పెట్టుబడిదారులు రూ.2వేల కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టారు. ఇది తెలంగాణ - దుబాయ్ మధ్య రోజురోజుకీ బలపడుతున్న వాణిజ్య సంబంధాలకు చిహ్నంగా భావిస్తున్నాం' అని చెప్పారు. 'ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే వారిని మేం కేవలం వ్యాపారవేత్తలుగా మాత్రమే చూడటం లేదు. మా రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామిగా పరిగణిస్తున్నాం. ఏఐ, ఎమర్జింగ్ టెక్నాలజీస్, సైబర్ సెక్యూరిటీ, ఫిన్‌టెక్, డిజిటల్ ఎకానమీ, స్మార్ట్ మొబిలిటీ, క్లీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, లాజిస్టిక్స్, వేర్ హౌజింగ్, ట్రేడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, ఫుడ్ ప్రాసెసింగ్, ఈవీ, ఏరో స్పేస్, డిఫెన్స్ మాన్యుఫాక్చరింగ్ తదితర రంగాల్లో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటాం. తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ముందుకు రావాలి' అని పిలుపునిచ్చారు.

## పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి ప్రజా ప్రభుత్వం కృషి

- ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం కలిగేలా మెరుగైన వైద్యం అందేలా చర్యలు ● ప్రజా ప్రభుత్వంలో వైద్య ఆరోగ్య శాఖలో తొమ్మిది వేల పోస్టుల భర్తీ ● రానున్న రోజుల్లో మరో ఎనిమిది వేల పోస్టుల భర్తీకి ప్రణాళికలు సిద్ధం ● ప్రతి జిల్లాలో డే కేర్ సెంటర్లు ఏర్పాటు ● హైవేలలో ప్రమాదాలు జరిగితే వెంటనే చికిత్స అందించడానికి ట్రామా కేర్ సెంటర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు ● నారాయణఖేడ్ నియోజకవర్గంలో రూ.12.86 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవం చేసిన మంత్రి ● రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి......రాష్ట్రంలోని నిరుపేద ప్రజలందరికీ మెరుగైన ఉచిత వైద్యం అందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శుక్రవారం మంత్రి దామోదర్ రాజనర్సింహ, నారాయణఖేడ్ నియోజకవర్గం లోని పలు మండలాలలో సుడిగాలి పర్యటన చేశారు.ఈ కార్యక్రమంలో సుమారు రూ.12.86 కోట్ల విలువైన వాళ్ళు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. మొదటగా నారాయణఖేడ్ జూకల్ చౌరస్తాలో. రూ.1.15 కోట్లతో చేపట్టనున్న కన్వెన్షన్ సెంటర్ విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం నారాయణఖేడ్ మండలం జూకల్ లో అటవీ శాఖ ఆధ్వర్యంలో రూ.3.9 కోట్లతో నూతనంగా ఏర్పాటు చేయనున్న అర్బన్ ఫారెస్ట్ డెవలప్మెంట్ పార్కు శంకుస్థాపన చేశారు. దవ్వూరు నుండి మనూరు మండలం ఎన్జీ హుక్రానా వరకు ఉన్న ఆర్ అండ్ బి బీటీ రోడ్డు రూ .6 కోట్లతో చేపట్టనున్న పునరుద్ధరణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం నారాయణఖేడ్ పట్టణంలోని అంతర్గత రోడ్ల అనుసంధానానికి ఫార్మేషన్ రింగురోడ్డు ఏర్పాటు కోసం కోట్లతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం సిర్గాపూర్ లో రూ.1.56 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కార్, నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి , లతో కలిసి మంత్రి ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో నిరుపేద ప్రజలు నాణ్యమైన ఉచిత విద్యతో పాటు మెరుగైన ఉచిత వైద్య సేవలు ప్రభుత్వపరంగా అందించడానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వైద్య ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న తొమ్మిది వేల పోస్టులను భర్తీ చేసినట్లు తెలిపారు. త్వరలో వైద్య ఆరోగ్య శాఖలో మరో వేల పోస్టుల భర్తీకి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా అభివృద్ధి చేయడంతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం ఉద్యోగుల ఖాళీలను భర్తీ చేయడం ద్వారా ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రతి జిల్లాలో ఒక డేకేర్ క్యాన్సర్ సెంటర్ ను ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి గ్రామంలో మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వాహనాలు ద్వారా రోగులకు క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించేలా మొబైల్ వాహనాలు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. హైవే రోడ్డులలో ప్రమాదాలు జరిగితే వెంటనే చికిత్స అందించడానికి ప్రమాదం జరిగిన 15 నిమిషాల్లో ఆసుపత్రికి చేరుకునేలా హైవేల వెంట ట్రామా కేర్ సెంటర్ల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. హైవేల వెంట ప్రతి 30 కిలోమీటర్ల పరిధిలో ఒక ట్రామా కేర్ సెంటర్ ను ఏర్పాటు చేయడంతో పాటు అంబులెన్స్ లు పాడు చేయనున్నట్లు పేర్కొన్నారు. అవసరాన్ని బట్టి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయడానికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.ఏ రాత్రి పేషెంట్ వచ్చిన వైద్య సేవలు అందించాలని వైద్య అధికారులకు ఆదేశించారు.రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధికి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. నల్ల వాగు ప్రాజెక్టును టూరిస్టు కేంద్రంగా మార్చాలి: సంజీవరెడ్డి ఎమ్మెల్యే , నారాయణఖేడ్.సిర్గాపూర్ లోని నల్లవాగు ప్రాజెక్టుకు నిధులు కేటాయించి టూరిస్ట్ కేంద్రంగా అభివృద్ధి చేయాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఈ సందర్భంగా మంత్రికి విజ్ఞప్తి చేశారు. సిర్గాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనానికి ఇంకా నిధులు అవసరమని ఎమ్మెల్యే కోరారు. ఆసుపత్రిలో వైద్యులను ఏర్పాటు చేయడంతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రి గా మార్చాలని ఎమ్మెల్యే ,మంత్రి కి విజ్ఞప్తి చేశారు. మారుమూల ప్రాంతమైన నారాయణఖేడ్ ను విద్యా, వైద్య రంగాల లో అభివృద్ధి చేయాలి: సురేష్ షెట్కార్ జహీరాబాద్ ఎంపీ. రాష్ట్రంలోని మారుమూల నియోజకవర్గమైన నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని విద్యా, వైద్య రంగాల్లో అభివృద్ధి పరచాలని, అవసరము ఉన్నచోట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లు ఏర్పాటుచేసి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలా చర్యలు చేపట్టాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఆవిష్కరించారు ఎంపీ సురేష్ షెట్కార్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, రెవెన్యూ అధికారులు,పంచాయతీరాజ్ ,అటవీ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్‌తో డెన్మార్క్ రాయబారి భేటి

- రెండు దేశాల మధ్య వాణిజ్య,పారిశ్రామిక సంబందాలపై చర్చ
- తెలంగాణలో పెట్టుబడులకు ఆహ్వానం



తెలంగాణ బ్యూరో్రపతినిధిః డెన్మార్క్ రాయబారి రాస్మస్ క్రిస్టేన్సన్ శుక్రవారం రోజున రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మర్యాద పూర్వకంగా భేటి అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డెన్మార్క్ రాయబారితో జరిగిన భేటీలో వాణిజ్య,పారిశ్రామిక రంగంలో రెండు దేశాల మధ్య మరింత బలపడాలని ఆకాంక్షించారు. ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న నగరాలలో హైదరాబాద్ ఒకటి అని ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు అన్ని రకాలుగా అనుకూల వాతావరణం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. గ్లోబల్ సిటీగా రూపాంతరం చెందుతున్న హైదరాబాద్ నగరంతో పాటు తెలంగాణా రాష్ట్ర విశిష్టతను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆయనకు వివరించారు. ఐ. టి రంగంలో దూసుకుపోతున్న హైదరాబాద్ మహానగరంలో ఇక్కడి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఆధునిక వసతులు,ఫార్మా రంగంలో పురోగతిని ఆయన వివరించారు. ఇప్పటికే తెలంగాణా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రపంచం నలుమూలల నుండి పారిశ్రామిక వేత్తలు తరలి వస్తున్నారని డెన్మార్క్ లాంటి దేశం కుడా ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కోరారు.

## ప్రతి ఒక్కరిపై విఘ్నేశ్వరుడి ఆశీర్వాదం ఉండాలి



- రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా గణేష్ నవరాత్రులు ● నేడు నిమజ్జన కార్యక్రమం కోసం ఏర్పాట్లు కొనసాగుతున్నాయి ● దేశంలోనే గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ ఇస్తోంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ● ఖైతాబాద్ గణపతికి లక్షల్లో దర్శనం చేసుకున్న భక్తులు ● రాష్ట్ర ప్రజలు పాడిపంటలు, సుఖ సంతోషలతో ఉండాలి అని కోరుకున్నా ● గంగ, యమున తేహజీబ్ అన్నట్టుగా హైదరాబద్‌లో పండగలు ● నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి మంత్రి పొన్నం

తెలంగాణ బ్యూరో్రపతినిధిః రేపు జరగనున్న గణేష్ నిమజ్జనం ఘనంగా, అంగరంగ వైభవంగా జరిగేలా అన్ని విభాగాలు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఇంచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం హుస్సేన్ సాగర్ క్రేన్ 4, 5 పాయింట్ వద్ద నిమజ్జన ఏర్పాట్లను మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎమ్మెల్సీ బలమురి వెంకట్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందనతో కలిసి పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో జీహెచ్ఎంసీ, పోలీస్ శాఖలతోపాటు అన్ని విభాగాలు వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో సాగేందుకు కృషి చేస్తున్నాయని చెప్పారు. గణేష్ ఉత్సవ సమితులతో సమన్వయం చేస్తూ రేపటి మహా నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేశాం. ఇప్పటి వరకూ గ్రేటర్ పరిధిలో 1.50 లక్షల విగ్రహాలు విజయవంతంగా నిమజ్జనం అయ్యాయి. హుస్సేన్ సాగర్ చుట్టూ సజావుగా నిమజ్జనం జరిగేలా ఒక బాహుబలి క్రేన్‌తో సహా మొత్తం 40 క్రేన్‌లు ఏర్పాటు చేశాం. గణేష్ ఉత్సవ సమితి తో సమన్వయం చేసుకుంటూ ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం వీలైనంత త్వరగా జరిగేలా చూస్తామన్నారు. అలాగే ఖైరతాబాద్, బాలాపూర్ శోభాయాత్రలు సాఫీగా సాగేందుకు ఊరేగింపు మార్గం రోడ్ల మరమ్మత్తులు ఇప్పటికే పూర్తి చేశాం. ట్రాఫిక్ సమస్యలు రాకుండా ప్రత్యేక దృష్టి పెట్టాం," అని మంత్రి వెల్లడించారు. నగరంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూసేందుకు నిమజ్జన కార్యక్రమాలు, శోభాయాత్ర ఆటంకాలు లేకుండా సాగేందుకు 30 వేల మంది పోలీసులు, షీటీమ్‌లతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. సీసీ కెమెరాలతో పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. ప్రజలందరికీ ఆహ్వానం : హుస్సేన్ సాగర్‌లో ఆధ్యాత్మిక వాతావరణంలో కన్నుల పండువగా జరిగే గణేష్ నిమజ్జన వేడుకలు తిలకించేందుకు రావాలని రాష్ట్ర ప్రజలకు మంత్రి ఆహ్వానం పలికారు.



"అవకాశాలు వచ్చేవి కావు, వాటిని సృష్టించాలి."

- ఎలన్ మస్క్



"అసాధ్యం అనే పదం నా నిఘంటువులో లేదు."

- నెపోలియన్ బోనపార్ట్



"నిన్ను నువ్వు తెలుసుకోవడం, ప్రపంచాన్ని విజయవంతంగా ఎదుర్కొనడానికి మొదటి మెట్టు."

- స్వామి వివేకానంద



# హైటెక్స్‌లో కొలువుల పండుగ'

● కొత్తగా రిక్రూట్ అయిన గ్రామ పాలనా అధికారులు ● వారికి నియామక పత్రాలను అందజేసిన సీఎం రేవంత్ రెడ్డి ● పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అంతా ఇబ్బందులేనని వ్యాఖ్య



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కొత్తగా రిక్రూట్ అయిన గ్రామ పాలనా అధికారులకు (జీపీవోలు) నియామక పత్రాలను సీఎం రేవంత్ రెడ్డి అందజేశారు. శుక్రవారం సాయంత్రం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ తో పాటు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, హర్కర వేణుగోపాల్, మండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, ఉన్నతాధికారులు హాజరైనారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ శాఖ సిబ్బందిని ఒక దొంగలుగా, దోషులుగా నిలబెట్టే ప్రయత్నం చేశారన్నారు. తెలంగాణ చరిత్రలో పోరాటాలన్నీ భూమి కోసం జరిగినవేనన్నారు. కొము రంభీం, చాకలి అయిలమ్మ, రావి నారాయణరెడ్డి లాంటి వాళ్లు భూమి కోసమే పోరాడారన్నారు. భూమి కోసం పోరాటాలే కాదు భూదాన్ ఉద్యమానికి పునాదులు పడింది కూడా తెలంగాణ ప్రాంతంలోనే నన్నారు. వెదిరె రామచంద్రా రెడ్డి వేలాది ఎకరాలు పేదలకు పంచి భూదానోద్యమం చేశారన్నారు. మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు ఆనాడు అగ్రికల్చర్ సీలింగ్ యాక్ట్ తీసుకొచ్చి అసైన్డ్ భూములను పేదలకు పంచారన్నారు. భూమిని చెరబట్టిన వారిని తెలంగాణ ప్రజలు ఎక్కడికో తరిమారన్నారు. గత ప్రభుత్వంలో ధరణి భూతాన్ని తెచ్చి భూములను కొల్లగొట్టాలని చూశారని, తమ దోపిడీకి వీఆర్వో వీఆర్ఏ లు అడ్డుగా ఉన్నారని వారిని దోషులుగా నిలబెట్టే ప్రయత్నం చేశారన్నారు. మిమ్మల్ని దోపిడీదారులుగా చిత్రీకరించారని అధికారులను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ధరణి తెచ్చిన సమస్యలతో విసిగిపోయిన ఓ రైతు ఇబ్రహీంపట్నంలో అధికారిపై పెట్రోల్ పోసి నిప్పంటించారన్నారు. సిరిసిల్లలో అధికారులపై తాళి బొట్టు విసిరిన పరిస్థితి కనిపించిందంటే పరిస్థితులను అర్థం చేసుకోవచ్చయన్నారు. ఇది అధికారుల వల్ల జరగలేదు.. ఇది నాటి పాలకులు సృష్టించినవైరస్ అని కేసీఆర్ వ్యాఖ్యానించారు. ధరణితో పట్టుకున్న దరిద్రాన్ని భూభారతితో పరిష్కరించే ప్రయత్నం చేశామన్నారు. ప్రభుత్వానికి పేద ప్రజలకు మీరు వారధులుగా నిలవాలని అధికారులకు పిలుపు నిచ్చారు. పేద ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు మిమ్మల్ని తిరిగి నియమించామన్నారు. ఇంట్లో ఎలుకలు ఉన్నాయని ఇల్లు తగలబెట్టుకుంటామా ? ఎవరో కొందరు తప్పులు చేశారని మొత్తం వ్యవస్థనే రద్దు చేస్తారా? వాళ్లు చేసిన తప్పులు కప్పిపుచ్చుకోవడానికే వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేశారు. అని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. రూ. లక్ష కోట్లు కట్టిన కాళేశ్వరం మూడేళ్లలో కూలేశ్వరం అయింది.. మరి వాళ్ళనేం చేయాలి. తెలంగాణ సాధనలో, ప్రజా ప్రభుత్వ ఏర్పాటులో భాగస్వాములైన మీరు ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా పనిచేయాలి భూ భారతి చట్టాలను అమలు చేయడమే కాదు.. సాదా బైనామాల సమస్య పరిష్కరించాలి ఇది మీ ఆత్మగౌరవానికి సంబంధించిన సమస్య అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత పాలకులు మిమ్మల్ని తెలంగాణా సమాజంలో దోషులుగా నిలబెట్టే ప్రయత్నం చేశారు మీ మీద పడ్డ మచ్చను చెరుపుకునే అవకాశం మీకు వచ్చింది ఆ ముద్రను చెరిపేసి.. ఆనాటి పాలకుల తప్పుడు విధానాలను ప్రజలకు వివరించండి మీపై చేసిన ఆరోపణలు తప్పు అని నిరూపించుకునేలా పనిచేసి ప్రజల సమస్యలను పరిష్కరించండి అని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

## రెవెన్యూ అధికారులను కేసిఆర్ అవమానిస్తే సీఎం రేవంత్ మమ్మల్ని చేరదీశారు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఆనాడు అసెంబ్లీ వేదికపై మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారులను అవమాన పరిచారని, ఈనాడు తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి మా ఆత్మగౌరవాన్ని నిలబెట్టి న్యాయం చేశారని ఆ సంఘం చైర్మన్ గోల్కొండ సతీష్, అదనపు సెక్రటరీ జనరల్ పల్లెపాటి నరేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రాష్ట్రంలో మేము 5106 మంది గ్రామ రెవెన్యూ అధికారులు (జీపీఓలు) రోబోలుగా కష్టపడుతూ రాష్ట్ర అభివృద్ధికి అంకితమవుతున్నాం. రైతుల సేవలో నిరంతరం కృషి చేస్తాము. ప్రజల ధ్రువపత్రాల జారీ లో కీలక పాత్ర పోషిస్తాము. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసేలా శ్రమిస్తాము.ముఖ్యంగా భూసమస్యలు గ్రామస్థాయి నుండే మండలస్థాయిలో పరిష్కరించేలా కట్టుబడి పనిచేస్తాము. మా శాశ్వత నాయకుడు రేవంత్ అన్న ... ముఖ్యమంత్రివర్యులు మరియు రెవెన్యూ శాఖ మంత్రివర్యుల దిశానిర్దేశాలతో ప్రజాసేవలో నిమగ్నమై రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములమవుతామని తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల జేఏసీ భరోసా ఇస్తోంది.

# రాష్ట్రానికి చేరిన 11,181 మెట్రిక్ టన్నుల యూరియా

● వచ్చే 20 రోజుల్లో ప్రతినిత్యం 10 వేల మెట్రిక్ టన్నుల చొప్పున సరఫరా ● కేంద్రాన్ని కోరిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ● రైతు వేదికల వద్ద అదనపు యూరియా సేల్ కౌంటర్లు ఏర్పాటుకు ఆదేశం ● నేడు మరో 9039 మెట్రిక్ టన్నులు రాక

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్ర వ్యాప్తంగా యూరియా సరఫరా పెరుగుతున్న నేపథ్యంలో రైతు వేదికల వద్ద అదనపు యూరియా సేల్ కౌంటర్లను ఏర్పాటు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. రైతులకు ఎరువులు సులభంగా అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇప్పటికే కొన్ని చోట్ల ప్రయోగాత్మకంగా చేపట్టిన పంపిణీ విధానం సత్ఫలితాలు ఇస్తుండటంతో రాష్ట్ర వ్యాప్తంగా రైతు వేదికల వద్ద అదనపు యూరియా సేల్ కౌంటర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. మండలానికి ఒకటి లేదా రెండు %భూాజూ% మాత్రమే ఉన్న ప్రాంతాలలో రైతు వేదికలను వాడుకొని గ్రామాల వారీగా, పాస్ పుస్తకాల ఆధారంగా ఒక రోజు ముందుగానే గ్రామాల వారిగా టోకెన్లు జారీ చేసి రైతులకు ఎరువులు అందించే విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ముందుగానే టోకెన్లు ఇవ్వడం ద్వారా రైతులు ఇబ్బందులు లేకుండా యూరియా పొందగలుగుతున్నారని మంత్రి తెలిపారు. ఈ పంపిణీ ప్రక్రియలో ఎక్కడా అవకతవకలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. కోఆపరేటివ్ మరియు మార్క్‌ఫెడ్ అధికారులతో సమన్వయం చేసుకొని అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించామని, పోలీస్ మరియు విజిలెన్స్ విభాగాలతో కూడిన పర్యవేక్షణ వలన ఎక్కడా బ్లాక్ మార్కెటింగ్ జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.ఢిల్లీ పర్యటనలో భాగంగా వ్యవసాయశాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు రాష్ట్రంలో యూరియా పరిస్థితులను కేంద్ర మంత్రులు మరియు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వానాకాలం సాగు విస్తారంగా సాగుతున్న ప్రస్తుత సమయంలో రైతులు యూరియా ఎరువుల కొరతను ఎదుర్కొంటున్నారని మంత్రి సోదాహరణంగా వివరించి, వచ్చే 20 రోజుల్లో 2 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేయాలని గట్టిగా కోరారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, తూర్పు తీరంలోని వివిధ నౌకాశ్రయాలకు రానున్న నాలుగు దిగుమతి నౌకల నుండి తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన యూరియా కేటాయించేందుకు అంగీకరించింది. ఈ నిర్ణయం వల్ల రైతులు ప్రస్తుత పంట దశలో సకాలంలో ఎరువులు పొందగలుగుతారని మంత్రి వెల్లడించారు. దిగుమతి సరఫరా కాకుండా, ఆర్ఎఫ్‌సీఎల్ మూత పడటంతో కేంద్రం దేశీయ తయారీ యూనిట్ల నుండి కూడా అదనంగా 30,000 మెట్రిక్ టన్నుల యూరియాను తెలంగాణ రాష్ట్రానికి కేటాయించడానికి కేంద్రం అంగీకరించినట్లు తెలిపారు. దీని వలన రాష్ట్రంలో ఎరువుల సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఉంటుందని మంత్రి తుమ్మల గారు స్పష్టం చేశారు. అంతేకాకుండా, రామగుండం ఆర్ఎఫ్‌సీఎల్ ఎరువుల కర్మాగారం నిలిచిపోయిన కారణంగా రాష్ట్ర రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిగణలోనికి తీసుకొని వెంటనే ఉత్పత్తి ఆరంభించేలా చర్యలకు ఉపక్రమించాలని కేంద్ర మంత్రులను కోరడం జరిగింది. దీనిపై కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని వచ్చే 3,4 రోజుల్లో యూనిట్ తిరిగి కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చిందని ఆయన తెలిపారు. ఈ పరిణామాలతో తెలంగాణలో ఎరువుల లభ్యత మరింత మెరుగుపడుతుందని మంత్రి పేర్కొన్నారు.



ఈ రోజు రాష్ట్రానికి వివిధ కంపెనీల ద్వారా 11,181 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రంలోని రైల్వే రేక్ పాయింట్లయిన కరీంనగర్, మిర్యాలగూడ, వరంగల్, పెద్దపల్లి ప్రాంతాలకు చేరిందని, రేపు మరో 9,039 మెట్రిక్ టన్నులు క్రిష్ణపట్నం కంపెనీల నుండి వరంగల్, సనత్ నగర్, కరీంనగర్ రైల్వే రేక్ పాయింట్లకు చేరనున్నాయని మంత్రి తెలిపారు. సెప్టెంబర్ నెలలో కేవలం నాలుగు రోజుల్లోనే రాష్ట్రానికి 28,000 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా అయిందని ఆయన వివరించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 8,20,112 మెట్రిక్ టన్నుల యూరియా విక్రయాలు జరిగాయని, గత సంవత్సరం ఇదే సమయానికి 7,75,157 మెట్రిక్ టన్నుల అమ్మకాలు మాత్రమే జరిగాయని స్పష్టం చేశారు. నిన్న ఢిల్లీలో మన కార్యదర్శిగారు కేబినేట్ సెక్రటరీని కలసి వచ్చే 20 రోజుల్లో రోజుకు కనీసం 10,000 మెట్రిక్ టన్నుల చొప్పున 2 లక్షల మెట్రిక్ టన్నులు రాష్ట్రానికి సరఫరా చేయాలని గట్టిగా కోరినట్లు వివరించారు. రైతులు అవసరం మేరకే యూరియా కొనుగోలు చేయాలని, ఒకేసారి అధిక మొత్తంలో నిల్వ చేసుకోవద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. యూరియా సరఫరా వేగవంతం చేయాలని కేంద్రాన్ని వరుసగా విజ్ఞప్తి చేస్తున్నామని, రాష్ట్రంలో ఎరువుల కొరత లేకుండా రైతులకు సకాలంలో ఎరువులు అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

# బాన్సువాడ కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్‌లో చేరిక



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : శుక్రవారం రోజు ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసంలో బాన్సువాడ కు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువ కప్పి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు, ఈ చేరికల కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నేతలు, వందలాది కార్యకర్తలు భారత రాష్ట్ర సమితిలో చేరారు. వీరిలో ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు యలమంచిలి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కోటగిరి వల్లేపల్లి శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ బాన్సువాడ నార్ల రత్న కుమార్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బొట్టె గజేందర్, మాజీ సర్పంచులు పద్మ మొగులయ్య, బంజా గంగారాం, కురలేపు నగేష్, మాజీ కో-ఆప్షన్ హకీమ్ తదితరులు ఉన్నారు. భారతదేశంలోనే నంబర్ వన్ రాష్ట్రాన్ని బంగారు పళ్లెంలో పెట్టి కాంగ్రెస్ చేతిలో పెట్టామని కానీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలోనూ, గతంలో ఉన్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడంలోనూ ప్రస్తుత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. దీనికి బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి ప్రజలకు క్షమాపణ చెప్పాలని, తమకు పరిపాలన చేతకావడం లేదని, అన్ని కార్యక్రమాలను అమలు చేయలేమని నేరుగా చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కేవలం 21 నెలల్లోనే ప్రజల నుంచి సంపూర్ణ వ్యతిరేకతను మూటగట్టుకుందని కేటీఆర్ విమర్శించారు. హామీల వైఫల్యం, నమ్మకద్రోహం ఒక కారణం అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటల తీరు, వ్యవహార శైలి మరో ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పరిపాలనపై దృష్టి పెట్టకుండా ప్రతిక్షణం కేసీఆర్ పేరు తలుచుకుంటూ అడ్డగోలు మాటలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వాన్ని నడపడం చేతగాక, గత ప్రభుత్వం అప్పులు చేసిందని కాంగ్రెస్ అబద్ధాలు చెబుతోందని కేటీఆర్ మండిపడ్డారు. గత ప్రభుత్వం కేవలం రూ. 2.80 లక్షల కోట్ల అప్పు మాత్రమే చేసిందని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిందని ఆయన తెలిపారు. అయితే, ఈ 21 నెలల కాలంలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ. 2.20 లక్షల కోట్ల పైగా అప్పులు చేసిందని, ఆ అప్పుతో ఏ ఒక్క సంక్షేమ పథకం లేదా అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదని విమర్శించారు. గత ప్రభుత్వం సంవత్సరానికి రూ. 20 వేల కోట్ల అప్పు చేస్తే, ఈ ప్రభుత్వం నెలకు రూ. 20 వేల కోట్ల అప్పు చేస్తోందని ఆరోపించారు. యూరియా సంక్షోభంపై రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అనుమానాలకు దారితీస్తోందని కేటీఆర్ అన్నారు. పంటల కొనుగోళ్లకు, ఆ తర్వాత వాటికి ఇవ్వాల్సిన బోనస్‌ను ఎగగొట్టాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే యూరియా సరఫరా చేయడం లేదని ప్రజలు భావిస్తున్నారని ఆయన తెలిపారు. వ్యవసాయ రంగం, రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంత దుర్మార్గమైన ఆలోచన ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఫిరాయింపులపై సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని, త్వరలో రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావడం ఖాయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. స్పీకర్ లేదా ఫిరాయింపుదారులు ఎన్ని ప్రయత్నాలు చేసినా రాబోయే ఆరు నెలల కాలంలో ఉప ఎన్నికలు వస్తాయని ఆయన అన్నారు. ఈ ఎన్నికల్లో బాన్సువాడలో పోచారం శ్రీనివాస్ రెడ్డి ఓడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. గడువులోగా స్పీకర్ నిర్ణయం తీసుకోకపోతే మరోసారి సుప్రీంకోర్టుకు వెళ్తామని కేటీఆర్ హెచ్చరించారు. పోచారం ఎమ్మెల్యే పదవి కూడా పోయే వరకు న్యాయపోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.సుదీర్ఘ రాజకీయ జీవితం తర్వాత పోచారం శ్రీనివాస్ రెడ్డి ఏ పార్టీలో ఉన్నాడో చెప్పుకోలేని దయనీయమైన స్థితిలో ఉన్నారని, కానీ బీఆర్ఎస్‌లో ఉన్న ప్రతి కార్యకర్త గర్వంగా తెలంగాణ తెచ్చిన పార్టీలో ఉన్నామని చెప్పుకోవచ్చని కేటీఆర్ అన్నారు.

# బీసీల్లో చైతన్యం తెస్తాం

### బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పు విజయ్ కుమార్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీసీలకు జరుగున్న అన్యాయాలపై బీసీ సామాజిక వర్గంలో చైతన్యం తీసుకువస్తామని తెలంగాణ రాష్ట్ర బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పు విజయ్ కుమార్ వెల్లడించారు. ఈ మేరకు శు క్రవారం బీసీ భవన్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉప్పు విజయ్‌ను నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కృష్ణన్న ఆదేశాల మేరకు సంఘంలో నూతన ఉత్తేజాన్ని తీసుకువస్తామని తెలిపారు. విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లపై పోరాటం చేస్తామని తెలిపారు అలాగే తనను నియమించిన ఎంపీ ఆర్. కృష్ణన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రెసిడెంట్ జిలపల్లి అంజి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ లాల్ కృష్ణ, బీసీ సంక్షేమ సంఘంరాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం వెంకటేష్, బీసీ యువజన సంఘం వర్కింగ్ రాష్ట్ర ప్రెసిడెంట్ టీ రాజ్ కుమార్, నాకు సహకరించిన నా సహరించిన బీసీ మిత్రులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# ఖేలో ఇండియా 8వ ఎడిషన్‌ను తెలంగాణకు కేటాయించాలి

● క్రీడల అభివృద్ధికీ నిధులు ఇవ్వండి ● కేంద్ర క్రీడల మంత్రి మన్‌సుఖ్ మాండవియాను కోరిన మంత్రి వాకిటి శ్రీహరి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : శుక్రవారం నాడు మంత్రి వాకిటి శ్రీహరి ఢిల్లీలో మన్‌సుఖ్ మాండవియాతో ఆయన అధికారిక నివాసంలో సమావేశమయ్యారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ "నేడు ఢిల్లీలో కేంద్ర క్రీడా శాఖ మంత్రితో సమావేశమయ్యి ఖేలో ఇండియా ఎనిమిదవ ఎడిషన్‌ను తెలంగాణకు కేటాయించాలని విజ్ఞప్తి చేశాము. ఇదివరకే ఈ అంశం గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన్‌సుఖ్ మాండవియాను కలిసి విజ్ఞప్తి చేశారు. తాజాగా క్రీడల శాఖ మంత్రిగా నేను ఇవాళ కేంద్రమంత్రిని కలిసి వచ్చే సంవత్సరం ఖేలో ఇండియా క్రీడలను నిర్వహించడానికి తెలంగాణ అన్ని విధాలుగా అనువైన ప్రదేశం అని వారికి మరోసారి వివరించి వచ్చే సంవత్సరం ఖేలో ఇండియా ఎనిమిదవ ఎడిషన్ క్రీడలను తెలంగాణకు కేటాయించాలని విజ్ఞప్తి చేసాము. అలాగే.. తెలంగాణలోని హకీంపేట, ఆదిలాబాద్, కరీంనగర్, వనపర్తి సహా ఇలా వివిధ జిల్లాల్లో ఉన్న క్రీడా పాఠశాలల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలకు అమిత ప్రాముఖ్యతను ఇస్తూ రాష్ట్ర క్రీడా పాలసీ ని స్వయంగా పర్యవేక్షించి తయారు చేయించారు . స్టేడియాలు నిర్మించాలని పక్కా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. అందుకు అనుగుణంగా.. తెలంగాణ స్పోర్ట్స్ పాలసీని రూపొందించినట్టు కేంద్రమంత్రికి వివరించాం. నిధులు కావాలని కోరాం. మా విజ్ఞప్తులకు మన్‌సుఖ్ మాండవియా సానుకూలంగా స్పందించారు. 3 రోజుల షెడ్యూల్‌తో తెలంగాణకు వస్తామని చెప్పారు" అని మంత్రి వాకిటి శ్రీహరి వివరించారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనా రెడ్డి మాట్లాడుతూ.. "రాష్ట్రంలోని క్రీడా రంగానికి సంబంధించిన వివిధ పెండింగ్ పనుల గురించి కేంద్రమంత్రితో చర్చించాం. వనపర్తిలోని హాకీ అకాడమీలో మౌలిక సదుపాయాల కల్పన, స్పోర్ట్ స్కూల్స్‌లో టర్ఫ్ ఏర్పాటు, నల్గొండ, కరీంనగర్, మహబూబ్‌నగర్, జడ్చర్ల.. వంటి ప్రాంతాల్లోని స్పోర్ట్స్ స్కూల్స్‌లో ఎక్విప్‌మెంట్ కోసం ఫండ్స్ కావాలని కోరాం.


NOTICE FOR THE ATTENTION OF THE PUBLIC SHAREHOLDERS OF

## NACL INDUSTRIES LIMITED

A public company incorporated under the Companies Act, 1956
(**Corporate Identification Number**: L24219TG1986PLC016607)
**Registered Office**: No: 8-2-248/1-7-78, Plot No.12-A, C-Block, Lakshmi Towers, Nagarjuna Hills, Panjagutta, Hyderabad - 500082, Telangana, India; **Tel**: +91 40 2440 5100; **Fax**: +91 40 30702299; **Website**: https://naclind.com

**Open Offer for acquisition of up to 5,24,62,320 (Five Crore Twenty-Four Lakh Sixty Two Thousand Three Hundred Twenty) Equity Shares representing 26.00% (Twenty Six percent) of the Voting Share Capital of NACL Industries Limited ("Target Company"), from the Public Shareholders of the Target Company by Coromandel International Limited ("Acquirer") ("Open Offer" or "Offer") pursuant to and in compliance with the requirements of the Securities and Exchange Board of India (Substantial Acquisition of Shares and Takeovers) Regulations, 2011 and subsequent amendments thereto ("SEBI (SAST) Regulations").**

This addendum to the DPS (*defined below*), LoF (*defined below*) and Pre-Offer Advertisement-cum-Corrigendum (*defined below*) ("**Addendum**") is being issued by JM Financial Limited, the manager to the Open Offer (the "**Manager**" or "**Manager to the Offer**"), for and on behalf of the Acquirer, in compliance with the SEBI (SAST) Regulations.

This Addendum should be read in continuation of and in conjunction with:(a) the Public Announcement dated March 12, 2025 ("**PA**"); (b) the Detailed Public Statement dated March 19, 2025 that was published in the following newspapers: (i) Financial Express; (ii) Jansatta; (iii) Navshakti; and (iv) Surya (Surya, being the regional language newspaper of the place where the equity shares of the Target Company are listed and where registered office of the Target Company is situated) (Hyderabad Edition) (collectively, the "**Newspapers**") on March 20, 2025 ("**DPS**"); (c) the draft letter of offer filed with the Securities and Exchange Board of India on March 27, 2025 ("**DLoF**"); (d) corrigendum to the PA, DPS and the DLoF dated March 28, 2025 and published in all Newspapers in which the DPS was published on March 29, 2025 ("**Corrigendum**"); (e) the Letter of Offer dated August 12, 2025 dispatched to the Public Shareholders of the Target Company ("**LoF**"); and (f) the pre-offer advertisement and corrigendum dated August 20, 2025 with respect to the Open Offer, published in Financial Express, Jansatta, Navshakti on August 21, 2025 and Surya on August 22, 2025 ("**Pre-Offer Advertisement-cum-Corrigendum**").

Capitalised terms used in this Addendum and not defined herein shall have the same meaning as assigned to them in the LoF.

1. As disclosed in the LoF and the Pre-Offer Advertisement-cum-Corrigendum, the Tendering Period of the Open Offer was proposed to be open for a period of 10 (ten) Working Days, commencing from the Offer Opening Date on Friday, August 22, 2025, and concluding on the Offer Closing Date on Monday, September 08, 2025. This considered the non-Working Days between the Offer Opening Date and the Offer Closing Date, including the public holiday on Friday, September 05, 2025. Subsequent to the dispatch of the LoF, the Government of Maharashtra *vide* its notification dated September 03, 2025 bearing number PHD-1125/C.R.174/Japuk(29) declared Monday, September 08, 2025 to be a public holiday on account of Eid-e-Milad festival. Simultaneously, Friday, September 05, 2025 has been withdrawn as a public holiday.
2. Pursuant to the above change the Securities and Exchange Board of India ("**SEBI**") has, through its e-mail dated September 04, 2025, permitted the tendering period under the Open Offer to end one working day later than originally scheduled.
3. Accordingly, the tendering period for the Open Offer will now close on Tuesday, September 09, 2025. All references to Offer Closing Date in the LoF and Pre-Offer Advertisement-cum-Corrigendum must be read accordingly.
4. The Tendering Period will now be open for a period of 11 (eleven) Working Days.
5. The Public Shareholders are requested to note the following amendments to the DPS, LoF and the Pre-Offer Advertisement-cum-Corrigendum:

5.1. The Schedule of Major Activities Relating to the Open Offer on page 2 of the LoF stand as set out below. Section VII (*Tentative Schedule of Activity*) of the DPS and Section 5.4 of the Pre-Offer Advertisement-cum-Corrigendum stand revised accordingly:

| S. No. | Activity | Schedule of Activities (Date and Day)(1) | Revised Schedule of Activities (Date and Day)(2) |
|---|---|---|---|
| 1. | Issue of Public Announcement | Wednesday, March 12, 2025 | Wednesday, March 12, 2025 |
| 2. | Publication of the DPS in newspapers | Thursday, March 20, 2025 | Thursday, March 20, 2025 |
| 3. | Last date for filing of the draft letter of offer ("**DLoF**") with SEBI | Thursday, March 27, 2025 | Thursday, March 27, 2025 |
| 4. | Issue of corrigendum to the Public Announcement, the Detailed Public Statement and Draft Letter of Offer ("**Corrigendum**") | Friday, March 29, 2025 | Friday, March 29, 2025 |
| 5. | Last date for the public announcement for competing offer(s)(3) | Tuesday, April 15, 2025 | Tuesday, April 15, 2025 |
| 6. | Last date for receipt of SEBI observations on the DLoF (in the event SEBI has not sought clarifications or additional information from the Manager) | Wednesday, April 23, 2025 | Tuesday, August 05, 2025(4) |
| 7. | Identified Date(5) | Friday, April 25, 2025 | Thursday, August 07, 2025 |
| 8. | Last date by which the Letter of Offer ("**LoF**") is to be dispatched to the Public Shareholders whose names appear on the register of members on the Identified Date | Monday, May 05, 2025 | Thursday, August 14, 2025 |
| 9. | Last date by which the committee of the independent directors of the Target Company is required to give its recommendation to the Public Shareholders for the Open Offer | Thursday, May 08, 2025 | Wednesday, August 20, 2025(6) |
| 10. | Last date for upward revision of the Offer Price / Offer Size | Thursday, May 08, 2025 | Thursday, August 21, 2025 |
| 11. | Date of publication of offer opening public announcement in the newspapers in which the DPS has been published | Friday, May 09, 2025 | Thursday, August 21, 2025 |
| 12. | Date of commencement of the Tendering Period ("**Offer Opening Date**") | Tuesday, May 13, 2025 | Friday, August 22, 2025 |
| 13. | Date of closure of the Tendering Period ("**Offer Closing Date**") | Monday, May 26, 2025 | **Tuesday, September 09, 2025** |
| 14. | Last date of communicating the rejection / acceptance and completion of payment of consideration or refund of Equity Shares to the Public Shareholders | Monday, June 09, 2025 | **Tuesday, September 23, 2025** |
| 15. | Last date for publication of post-Offer public announcement in the newspapers in which the DPS has been published | Monday, June 16, 2025 | **Tuesday, September 30, 2025** |

***Notes:***
1. *The original schedule of activities was indicative (prepared basis the timelines provided under SEBI (SAST) Regulations and was subject to receipt of statutory and regulatory approvals.*
2. *Where last dates are mentioned for certain activities, such activities may take place on or before the respective last dates.*
3. *There is no competing offer to this Offer.*
4. *Actual date of receipt of SEBI Observations Letter.*
5. *The Identified Date is only for the purpose of determining the Public Shareholders as on such date to whom the LoF would be sent. It is clarified that all holders (registered or unregistered) of Equity Shares (except those who are excluded from the ambit of Public Shareholders) are eligible to participate in the Open Offer at any time during the Tendering Period.*
6. *The reasoned recommendation of the committee of the independent directors of the Target Company to the Public Shareholders for the Open Offer was given on July 28, 2025. The same was published in the Newspapers on July 30, 2025 in accordance with the applicable provisions of the SEBI (SAST) Regulations.*

5.2. Paragraph 6.1.3 of Part 6.1 (*Operational Terms and Conditions*) of Section 6 (*Terms and Conditions of the Offer*) on Page 60 of the LoF shall stand modified as follows:

*"6.1.3 The Identified Date for this Open Offer as per the revised schedule of key activities is Thursday, August 07, 2025. In terms of the revised schedule of key activities, the Tendering Period for the Open Offer is expected to commence on Friday, August 22, 2025, and close on **Tuesday, September 09, 2025** (both days inclusive)."*

5.3. The Tendering Period for the Offer in the Form of Acceptance-cum-Acknowledgement on Page 84 of the LoF shall stand modified as set out below and the definition of the term "Tendering Period" in the Pre-Offer Advertisement-cum-Corrigendum shall stand modified accordingly.

| TENDERING PERIOD FOR THE OFFER | |
|---|---|
| **OPENS ON** | August 22, 2025 (Friday) |
| **CLOSES ON** | **September 09, 2025 (Tuesday)** |

6. **Other information:**

6.1. Except as detailed in this Addendum, all other terms, conditions and contents of the Offer and the DPS, LoF and the Pre-Offer Advertisement-cum-Corrigendum remain unchanged.

6.2. The Acquirer and its respective directors accept full responsibility for the information contained in this Addendum (other than such information as has been obtained from public sources or provided by or relating to and confirmed by the Manager, the Target Company and/or the Seller).

6.3. A copy of this Addendum is expected to be available on the websites of SEBI (www.sebi.gov.in), BSE (www.bseindia.com) and NSE (www.nseindia.com).

| Issued on behalf of the Acquirer by the Manager to the Offer | Registrar to the Offer |
|---|---|
| JM FINANCIAL | KFINTECH |
| **JM Financial Limited**<br>7th Floor, Cnergy, Appasaheb Marathe Marg, Prabhadevi, Mumbai - 400025, India.<br>**Tel. No.**: +91 22 6630 3030<br>**Fax No.**: +91 22 6630 3330<br>**Email ID**: naclopenoffer@jmfl.com<br>**Website**: www.jmfl.com<br>**Contact Person**: Ms. Prachee Dhuri<br>**SEBI Registration Number**: INM000010361<br>**CIN**: L67120MH1986PLC038784 | **KFin Technologies Limited**<br>Selenium, Tower B, Plot No- 31 and 32, Financial District, Serilingampally, Hyderabad, Rangareddy - 500032, Telangana, India<br>**Tel**: +91 40 6716 2222; **Toll free no.**: 18003094001<br>**Fax**: +91 40 67161563<br>**E-mail:** nacl.openoffer@kfintech.com; **Website**: www.kfintech.com<br>**Investor Grievance E-mail**: einward.ris@kfintech.com<br>**Contact Person**: M. Murali Krishna<br>**SEBI Registration Number:** INR000000221<br>**CIN**: L72400MH2017PLC444072 |

**Date**: 05 September 2025
**Place**: Hyderabad / Mumbai

సూర్య
హైదరాబాద్
శనివారం
6 సెప్టెంబర్ 2025



# సంపాదకీయం

## 2038కి అమెరికాను దాటబోతున్న భారత్!

భారత్ అనే పేరు ఇప్పుడు ప్రపంచ ఆర్థిక వేదికపై శక్తివంతమైన శబ్దంగా వినిపిస్తోంది. ఒకప్పుడు వలస పాలన కింద వనరులు కోల్పోయి, పేదరికం, నిరుద్యోగం, ఆకలితో బాధపడిన ఈ దేశం, నెమ్మదిగా కానీ దృఢంగా ఎదుగుతూ, ఈ రోజు ప్రపంచంలో అతిపెద్ద ఐదు ఆర్థిక శక్తుల్లో ఒకటిగా నిలిచింది. ఇది కేవలం గణాంకాల విజయం మాత్రమే కాదు బీ ఇది కోట్లాది భారతీయుల పట్టుదల, కష్ట పడి పనిచేసే తత్వం, ఆవిష్కరణ శక్తి, మరియు సవాళ్లను ఎదుర్కొనే ధైర్యానికి ప్రతీక. ఇప్పుడు ప్రపంచం మొత్తం ఆసక్తిగా ఎదురు చూస్తున్న విషయం ఏమిటంటే, రాబోయే పదమూడు సంవత్సరాల్లో భారత్ అమెరికాను అధిగమించి ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా నిలవబోతోందన్న అంచనా. 2025 నాటికి భారత్ సగటు వయస్సు కేవలం 28.8 సంవత్సరాలు మాత్రమే. ఇది దేశానికి అపారమైన శక్తిని అందించే అంశం. ఈ వయస్సు గణాంకం ఏమిటంటే, మన దేశం మొత్తం పని చేయగల, సృజనాత్మకంగా ఆలోచించగల, కొత్త అవకాశాలను సృష్టించగల కోట్లాది యువతతో నిండి ఉందన్న మాట. ఇతర పెద్ద దేశాలు వృద్ధాప్యంలోకి అడుగుపెడుతుంటే, భారత్ మాత్రం యువశక్తితో నిండిన ఆర్థిక యంత్రంలా దూసుకెళ్తోంది. భారత్ పొదుపు రేటు ప్రపంచంలో రెండవ స్థానంలో ఉంది. పొదుపులు అంటే కేవలం డబ్బు దాచుకోవడమే కాదు, అవి పెట్టుబడులకు, అభివృద్ధికి పునాది. ఒక కుటుంబం భవిష్యత్తు కోసం పొదుపు చేస్తే ఎలా భద్రత ఏర్పడుతుందో, దేశం పొదుపు చేస్తే అలా పరిశ్రమలు, మౌలిక వసతులు, కొత్త వ్యాపారాలు పెట్టే శక్తి వస్తుంది. ఈ పెట్టుబడులు కొత్త కర్మాగారాలు, రహదారులు, రైల్వే మార్గాలు, పోర్టులు, విమానాశ్రయాలు, సాంకేతిక పరిశోధన కేంద్రాలు ఏర్పడేలా చేస్తాయి. ఇవన్నీ కలిపి ఆర్థిక వ్యవస్థను బలంగా నిలబెడతాయి. భారత్ రుణభారం క్రమంగా తగ్గుతున్నది ఈ విజయానికి మరో కారణం. 2024లో ప్రభుత్వ రుణం -జీడీపీ నిష్పత్తి 81.3 శాతం ఉండగా, 2030 నాటికి అది 75.8 శాతానికి తగ్గుతుందని అంచనా. ఇది అమెరికా పరిస్థితితో పోలిస్తే విస్మయమైన తేడా. అమెరికాలో ఈ నిష్పత్తి 120 శాతం దాటుతుందని భావిస్తున్నారు. రుణభారం తక్కువగా ఉంటే దేశానికి వడ్డీ చెల్లింపులపై కాకుండా ప్రజా అభివృద్ధిపై ఎక్కువగా ఖర్చు చేసే అవకాశం ఉంటుంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి అంచనా ప్రకారం 2030 నాటికి భారత్ ఆర్థిక పరిమాణం కొనుగోలు శక్తి సమానత్వం ప్రకారం 20.7 ట్రిలియన్ డాలర్లకు చేరుతుంది. అదే 2038 నాటికి 34.2 ట్రిలియన్ డాలర్లకు పెరిగి అమెరికాను అధిగమిస్తుంది. అమెరికా వృద్ధి రేటు సగటున రెండు శాతం మాత్రమే ఉండగా, భారత్ వృద్ధి రేటు ఆరు శాతం దాటే అవకాశముందని ఈ అంచనాలు చెబుతున్నాయి. ఈ వ్యత్యాసమే పదమూడు సంవత్సరాల తర్వాత భారత్ స్థానాన్ని మార్చి వేస్తుంది. చైనా ఇప్పటికే ఆర్థిక పరిమాణంలో ముందుంది. కానీ వృద్ధాప్య జనాభా, అధిక రుణభారం, అంతర్జాతీయ వాణిజ్య సవాళ్ల వల్ల దాని వేగాన్ని తగ్గిస్తున్నాయి. జర్మనీ, జపాన్ లాంటి దేశాలు సాంకేతికంగా అభివృద్ధి చెందినా, వృద్ధ జనాభా, గ్లోబల్ మార్కెట్లపై ఆధారపడటం వలన పరిమిత వృద్ధి మాత్రమే సాధిస్తున్నాయి. అమెరికా ఇప్పటికీ సాంకేతిక, రక్షణ, ఆవిష్కరణ రంగాల్లో బలంగా ఉన్నా, అధిక రుణభారం, తగ్గుతున్న వృద్ధి రేటు దీని భవిష్యత్తును కొంత మేర నెమ్మదింప జేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో యువశక్తి, దేశీయ డిమాండ్, సాంకేతిక పురోగతి, స్థిరమైన ఆర్థిక విధానాలు కలిగిన భారత్ మాత్రమే దీర్ఘకాలం నిలిచే వృద్ధి శిఖరంలో ఉంది. ఈ విజయానికి వెనుక ఉన్న శక్తులు ఎన్నో. ప్రభుత్వం అమలు చేసిన జీఎస్టీ వలన పన్ను వ్యవస్థ సరళమై వాణిజ్యం సులభమైంది. దివాళా చట్టం వలన వ్యాపారాలకు తిరిగి లేచే అవకాశం లభించింది. డిజిటల్ లావాదేవీల విప్లవం యుపిఐ వలన ప్రతి ఒక్కరి చేతిలో ఆర్థిక వ్యవస్థను అందించింది. ఉత్పత్తి ప్రోత్సాహక పథకాలు పరిశ్రమలకు అంతర్జాతీయ స్థాయి పోటీ శక్తిని ఇచ్చాయి. మౌలిక వసతుల విస్తరణ వలన రహదారులు, రైల్వేలు, విమానాశ్రయాలు, విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు దేశవ్యాప్తంగా వేగంగా నిర్మించబడ్డాయి. ఇవన్నీ కలిపి దేశ ఆర్థిక వ్యవస్థకు దృఢమైన పునాదిని వేసాయి. 2038 నాటికి భారత్ అమెరికాను అధిగమించడం కేవలం ఒక సంఖ్యల మార్పు కాదు. ఇది ఒక జాతి పునరుద్ధరణ క్షణం. ఇది స్వాతంత్ర్యం కోసం పోరాడిన తరాల కలల సాకారం. ఇది భవిష్యత్ తరాలకు అపారమైన అవకాశాల వేదిక. కొత్త పరిశ్రమలు, కొత్త ఉద్యోగాలు, కొత్త సాంకేతికతలు, కొత్త వాణిజ్య మార్గాలు భారత్‌ను మరింత ప్రకాశవంతం చేస్తాయి. కానీ ఈ ప్రయాణంలో పేదరికం, అసమానతలు, వాతావరణ మార్పు, అంతర్జాతీయ పోటీ వంటి సవాళ్లను జాగ్రత్తగా ఎదుర్కోవాలి. వృద్ధి ఫలితాలు అందరికీ సమానంగా చేరేలా చూడాలి. విద్యా నాణ్యత, నైపుణ్యాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి. మొత్తానికి, భారత్ 2038లో అమెరికాను అధిగమించబోతోందన్న అంచనా కేవలం ఆర్థిక గ్రాఫులపై ఆట కాదు. ఇది ఒక చరిత్రాత్మక మలుపు. ఇది ప్రపంచానికి భారత్ చెప్పే గర్వకథ. ఇది వికసిత భారత్ 2047 లక్ష్యం వైపు వేస్తున్న అత్యంత శక్తివంతమైన అడుగు. అమెరికా, యూరప్, జపాన్ వంటి పాశ్చాత్య దేశాలు ఇప్పటివరకు ప్రపంచ వ్యాపార వ్యవస్థకు దారిని చూపించాయి. వారు నిర్ణయించిన వాణిజ్య ప్రమాణాలు, ఆర్థిక ఒప్పందాలు, సాంకేతిక విధానాలు మిగతా దేశాలు అనుసరించాయి. కానీ భారత్ వృద్ధి రేటు, పెట్టుబడి ప్రవాహం, యువ జనాభా, సాంకేతిక పురోగతి వంటి అంశాలు కలిసి, ప్రపంచ దృష్టిని తూర్పు వైపు మళ్లిస్తున్నాయి. రాబోయే కాలంలో వాణిజ్య నిబంధనలను రూపొందించే వేదికల్లో భారత్ కీలక పాత్ర పోషించబోతుంది. ఇది కేవలం వినియోగదారుల మార్కెట్‌గా కాకుండా, సాంకేతిక సృష్టించే, పరిశోధనలో ముందుండే శక్తిగా మారనుంది. భారత్‌లో గత రెండు దశాబ్దాలుగా మౌలిక వసతుల రంగంలో చోటు చేసుకున్న మార్పులు విప్లవాత్మకంగా చెప్పవచ్చు. ఒకప్పుడు కిలోమీటర్ల పొడవైన రహదారుల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండేది. ఇప్పుడు అయితే, హైవేలు, ఎక్స్‌ప్రెస్ వేలు, మెట్రో రైలు మార్గాలు వేగంగా విస్తరిస్తున్నాయి. రాబోయే 15 సంవత్సరాల్లో రవాణా రంగంలో భారత్ ప్రపంచంలోనే అత్యుత్తమ నెట్‌వర్క్ కలిగి ఉండే అవకాశముంది. ఇది కేవలం సౌకర్యాన్ని కాదు, ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన లాభాలను అందిస్తుంది. వేగవంతమైన రవాణా వల్ల సరుకులు తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో మార్కెట్లో చేరతాయి. ఇది పరిశ్రమల ఉత్పాదకతను పెంచుతుంది, అంతర్జాతీయ పోటీ శక్తిని బలపరుస్తుంది. ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలు ఇంధన భద్రత. చమురు ధరలు, వాతావరణ మార్పులు, పర్యావరణ పరిరక్షణ బీ ఇవన్నీ శక్తి రంగాన్ని మార్చేలా ఒత్తిడి పెడుతున్నాయి. భారత్ ఇప్పటికే సౌరశక్తి, గాలిశక్తి, జలవిద్యుత్ రంగాల్లో భారీ పెట్టుబడులు పెడుతోంది. 2038 నాటికి భారత్ పునరుత్పాదక శక్తి ఉత్పత్తిలో ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉండే అవకాశాలున్నాయి. ఇది కేవలం పర్యావరణ పరిరక్షణకే కాదు, ఆర్థిక స్వావలంబనకూ దోహదపడుతుంది. దిగుమతి చేసుకునే చమురు, బొగ్గు మీద ఆధారాన్ని తగ్గించడం ద్వారా దేశ విదేశీ మారక నిల్వలు బలపడతాయి. భారత్ సాంకేతిక రంగంలో ఇప్పటికే ప్రపంచానికి పరిచయమే. కానీ రాబోయే 15 సంవత్సరాల్లో ఈ రంగాన్ని మరో స్థాయికి తీసుకెళ్లబోతున్నాం. కృత్రిమ మేధస్సు, సెమీ కండక్టర్ తయారీ, అంతరిక్ష పరిశోధన, బయోటెక్నాలజీ, క్వాంటం కంప్యూటింగ్ బీ ఈ అన్ని రంగాల్లో భారత్ కీలక స్థానాన్ని సంపాదించబోతోంది. ఇది కేవలం దేశ ఆర్థిక వ్యవస్థకే కాదు, అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలకూ మార్పు తెస్తుంది. ఎందుకంటే సాంకేతికత సృష్టించే దేశాలు వాణిజ్య నిబంధనలను ప్రభావితం చేసేశక్తిని కూడా కలిగి ఉంటాయి. ప్రస్తుతం భారత్ దక్షిణాసియా, మధ్య ప్రాచ్యం, ఆఫ్రికా, యూరప్, ఆసియాన్ వంటి ప్రాంతాలతో వాణిజ్యాన్ని విస్తరించుకుంటోంది. రాబోయే సంవత్సరాల్లో లాటిన్ అమెరికా, తూర్పు యూరప్, మధ్య ఆసియా ప్రాంతాలతోనూ వాణిజ్యం పెరగబోతోంది. అమెరికా వంటి ఒకేమార్కెట్‌పై ఆధారపడకుండా, విభిన్న మార్కెట్లలో స్థిరమైన స్థానాన్ని ఏర్పరచుకోవడం వల్ల, అంతర్జాతీయ ఆర్థిక సంక్షోభాలు వచ్చినా భారత్ దాని ప్రభావాన్ని తట్టుకునే అవకాశం ఉంటుంది. భారత్ ఆర్థిక ఎదుగుదల కేవలం జీడీపీ పెరుగుదలలోనే కాకుండా, ప్రజల జీవితాల్లోనూ స్పష్టంగా కనిపించబోతోంది. పేదరిక రేటు గణనీయంగా తగ్గిపోవడం, ఆరోగ్య సేవలు అందుబాటులోకి రావడం, విద్యా నాణ్యత మెరుగుపడడం, గ్రామీణ ప్రాంతాల్లో సౌకర్యాల పెరుగుదల బీ ఇవన్నీ అభివృద్ధి ప్రభావానికి నిదర్శనాలు. భారత్ ఎదుగుదలకు ప్రపంచ దేశాలు వివిధ రీతుల్లో స్పందించే అవకాశముంది. స్నేహపూర్వక దేశాలు పెట్టుబడులు పెట్టి, వాణిజ్యసంబంధాలను బలోపేతం చేస్తాయి. పోటీదారులైన కొన్ని దేశాలు మాత్రం రక్షణాత్మక వాణిజ్య విధానాలను అనుసరిస్తాయి. అయినా, భారత్ విస్తృతమైన మార్కెట్, యువ జనాభా, సాంకేతిక ప్రతిభ కారణంగా, ఏశక్తికి దీన్ని పూర్తిగాపక్కనపెట్టే అవకాశం ఉండదు. 2038లోని భారత్-ఇది కేవలం ఒక ఆర్థికశక్తి మాత్రమే కాదు. సాంకేతికతలో, వాణిజ్యంలో, శక్తిభద్రతలో, పర్యావరణ పరిరక్షణలో, అంతర్జాతీయ రాజకీయాల్లో ప్రధాన పాత్ర పోషించే మహాశక్తి. ఢిల్లీ, ముంబై, బెంగళూరు, హైదరాబాద్, చెన్నై, కోల్కతా వంటి నగరాలు ప్రపంచ వ్యాపార కేంద్రాలుగా మారడంతో పాటు, గ్రామీణ భారతం కూడా వేగవంతమైన డిజిటల్ కనెక్టివిటీ, మౌలికవసతుల విస్తరణతో ఆర్థిక పునరుజ్జీవనాన్ని అనుభవిస్తుంది. భారతీయుడిగా ఇది ఒక ఆగని ప్రవాహం లాంటిది. రాబోయే2038నాటికి అమెరికాను అధిగమిస్తున్నదన్న అంచనా కేవలం గణాంకాల మార్పు కాదు, ఇది ఒక జాతి పట్టుదల, ఆవిష్కరణ, కృషి, కలల సాకారం. యువశక్తి, సాంకేతిక దూకుడు, స్థిరమైన ఆర్థిక విధానాలు, విస్తరించిన వాణిజ్య సంబంధాలు ఇవన్నీ కలిసి భారత్‌ను కేవలం రెండవ అతిపెద్ద ఆర్థిక శక్తిగానే కాకుండా, ప్రపంచానికి మార్గనిర్దేశం చేసే శక్తిగా నిలబెడతాయి. ఇది వికసిత భారత్ వైపు వేస్తున్న అతి పెద్ద అడుగు, భవిష్యత్తు కోసం గర్వకథగా నిలిచే ఘట్టం.

# అంతర్జాతీయ వాణిజ్యంలో దూసుకుపోతున్న భారత్!

- ఆధునిక సాంకేతికత, సేవలు, ఔషధాలు, ఆటోల ఉత్పత్తిలో పురోగమనం
- అంతరిక్ష రంగాల వరకు విస్తరించి పెద్ద దేశాలతో వాణిజ్య ఒప్పందాలు
- గత పది సంవత్సరాల్లో అంతర్జాతీయ వాణిజ్యంలో వేగంగా ఎదిగిన ఇండియా
- సాంస్కృతిక మార్పిడి, విద్యా సహకారం, పర్యాటకం, వ్యాపారం లో గాఢత
- ఆసియా -భారత్ వస్తువుల వాణిజ్య ఒప్పందంతో కొత్త మార్కెట్లలోకి ప్రవేశం



తేజస్విని
హైదరాబాద్

ప్రపంచ ఆర్థిక రంగంలో భారతదేశం ఇప్పుడు ఒక ముఖ్యమైన దేశంగా ఎదుగుతోంది. ఒకప్పుడు ముడి పదార్థాల ఎగుమతి, కొన్ని దిగుమతులపైనే ఆధారపడిన మన దేశం, ఇప్పుడు ఆధునిక సాంకేతికత, సేవలు, ఔషధాలు, ఆటోలు, పునరుత్పాదక శక్తి, అంతరిక్ష రంగాల వరకు విస్తరించింది. పెద్ద దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడం, సుంకాలను తగ్గించడం, పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించడం బీ ఇవన్నీ భారత్కి అంతర్జాతీయ మార్కెట్లలో మంచి అవకాశాలను తెచ్చాయి. గత పది సంవత్సరాల్లో భారత్ అంతర్జాతీయ వాణిజ్యంలో వేగంగా ఎదిగింది. ఆసియా, యూరప్, ఆఫ్రికా, అమెరికా ౦ అన్ని ఖండాల్లో భారత ఉత్పత్తులు, సేవలు చేరాయి. ఈ విజయానికి కారణం, భారత ప్రభుత్వం తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయాలు, ఇతర దేశాలతో బలమైన సంబంధాలు, ప్రపంచ వేదికలపై భారత్కి వచ్చిన విశ్వాసం. ఇలాంటి సమయంలో, సింగపూర్ ప్రధాని భారతదేశాన్ని సందర్శించడం ప్రత్యేకమైన విషయం. ఈ సందర్భంలో సిఈసిపి మరియు ఏటిజిఏ ఒప్పందాల సమీక్షను వేగంగా పూర్తి చేయాలని నిర్ణయించారు. ఇది రెండు దేశాల మధ్య వాణిజ్యానికి కొత్త ఉత్సాహాన్ని ఇస్తుంది.

భారతదేశం మరియు సింగపూర్ మధ్య ఉన్న సంబంధం ఎప్పటిదో. 1965లో సింగపూర్ స్వతంత్ర దేశంగా అవతరించిన తర్వాతే ఈ రెండు దేశాల మధ్య అధికారిక దౌత్య సంబంధాలు ఏర్పడ్డాయి. అప్పటినుండి, ప్రతి దశాబ్దంలో ఈ బంధం మరింత బలపడింది. సాంస్కృతిక మార్పిడి, విద్యా సహకారం, పర్యాటకం, వ్యాపారం బీ ఇవన్నీ ఈ బంధాన్ని మరింత గాఢం చేశాయి. సింగపూర్ కేవలం ఒక వ్యాపార కేంద్రం మాత్రమే కాదు, ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో ఉన్న ఒక ప్రధాన ఆర్థిక ద్వారం. ఈ ద్వారం ద్వారా భారతీయ వ్యాపారాలు ఆసియా దేశాలకు సులభంగా చేరవచ్చు. అదే కారణంగా, సింగపూర్ భారత్కి ఒక ముఖ్య భాగస్వామిగా మారింది.

సమగ్ర ఆర్థిక సహకార ఒప్పందం (సిఈసిఏ) 2005లో అమల్లోకి వచ్చింది. ఈ ఒప్పందం ద్వారా రెండు దేశాలు వస్తువుల వాణిజ్యం, సేవలు, పెట్టుబడులు, నైపుణ్య మార్పిడి వంటి రంగాల్లో సహకారం పెంచుకున్నాయి. ఇప్పుడు ఈ సిఈసి ఏ సమీక్షను వేగంగా పూర్తి చేయాలని నిర్ణయం తీసుకోవడం, భవిష్యత్తులో వాణిజ్యాన్ని మరింత విస్తరించే అవకాశం ఇస్తుంది. ఆసియా%-%భారత్ వస్తువుల వాణిజ్య ఒప్పందం (ఏటిజిఏ) ద్వారా సుంకాలను తగ్గించడం, కొత్త మార్కెట్లలో ప్రవేశం కల్పించడం జరుగుతోంది. దీని వల్ల భారతీయ ఉత్పత్తులు ఆసియాన్ మార్కెట్లో మరింత పోటీ పడగలవు. 2000 నుండి 2024 వరకు సింగపూర్ నుండి భారతదేశానికి దాదాపు 160 బిలియన్ అమెరికన్ డాలర్ల పెట్టుబడి వచ్చింది. ఇది మొత్తం విదేశీ పెట్టుబడుల్లో ఒక పెద్ద భాగం. కేవలం 2024%-%25 ఆర్థిక సంవత్సరంలోనే 14.94 బిలియన్ డాలర్ల పెట్టుబడి వచ్చింది. బ్యాంకింగ్, టెలికమ్యూనికేషన్, రియల్ ఎస్టేట్, ఫార్మా, సాఫ్ట్వేర్ సేవలు ౦ ఈ రంగాలన్నిటిలో సింగపూర్ పెట్టుబడులు ఉన్నాయి. మ్యూచువల్ ఫండ్స్ రంగంలో కూడా ఇరుదేశాలు బలమైన సంబంధాలు కలిగి ఉన్నాయి. సింగపూర్ సంస్థలు భారత మార్కెట్లో పెట్టుబడులు పెంచుతుండగా, భారత ఆర్థికసంస్థలు కూడా సింగపూర్లో అవకాశాలను అన్వేషిస్తున్నాయి. సింగపూర్ ప్రధాని ఈ సందర్భంలో వాణిజ్యాన్ని రెట్టింపు చేయడం, పెట్టుబడులకు భద్రత, డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో సహకారం, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులపై భాగస్వామ్యం వంటి అంశాలను చర్చించారు. ఈ నిర్ణయాలు రెండు దేశాలకు లాభదాయకం. ముఖ్యంగా పునరుత్పాదక శక్తి, స్మార్ట్ సిటీలు, డిజిటల్ చెల్లింపులు వంటి రంగాల్లో కలసి పనిచేయడం, భవిష్యత్తులో మరింత బలమైన ఆర్థిక వృద్ధికి దారి తీస్తుంది.

భారతదేశం మరియు యూరోపియన్ యూనియన్ మధ్య వాణిజ్యం చాలా కాలంగా జరుగుతోంది. కానీ, ఒకపూర్తి స్థాయి స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు సంవత్సరాలుగా సాగుతున్నాయి. ఇప్పుడు ఆ చర్చలు వేగం పుంజుకున్నాయి. ఈ ఏడాది చివరినాటికి ఒప్పందం కుదిరే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. ఈ ఒప్పందం అమలులోకి వస్తే, యూరోపియన్ మార్కెట్లో భారతీయ ఉత్పత్తులకు సుంకాలు తగ్గుతాయి. ఇది టెక్స్టైల్, ఫార్మా, ఐటీ సేవలు, ఆటోమొబైల్, ఇంజనీరింగ్ ఉత్పత్తులు వంటి రంగాలకు చాలా పెద్ద ప్రయోజనం కలిగిస్తుంది. అదే సమయంలో, యూరోప్ నుంచి వచ్చే అధునాతన సాంకేతికత, పెట్టుబడులు, పునరుత్పాదక శక్తి ప్రాజెక్టులు భారత్కి చేరతాయి. 2023%-%24 ఆర్థిక సంవత్సరంలో భారత్-యురోపియన్ యునియన్ ద్వైపాక్షిక వాణిజ్యం సుమా రు 137 బిలియన్ అమెరికన్ డాలర్లకు చేరుకుంది. గత దశాబ్దంలో ఇది దాదాపు 90% పెరిగింది. ఈ ఒప్పందం కుదిరితే ఈ సంఖ్య మరింత వేగంగా పెరిగే అవకాశం ఉంది. ఇక మిగిలిన వాణిజ్య మిత్ర దేశాల విషయానికి వస్తే, యూఏఈ భారతదేశానికి పశ్చిమాసియా గవాక్షం లాంటిది. రెండు దేశాల మధ్య కుదిరిన సిఈపిఏ ఒప్పందం వలన వాణిజ్యం రికార్డు స్థాయికి చేరుకుంది. బంగారం, వజ్రాలు, ఆభరణాలు, ఆహార పదార్థాలు, పెట్రో ఉత్పత్తులు వంటి రంగాల్లో వ్యాపారం విస్తృతమైంది. యూఏఈలో నివసించే లక్షలాది భారతీయులు పంపే రమితులు, రెండు దేశాల ఆర్థిక బంధాన్ని మరింత గాఢం చేస్తున్నాయి. ఇది కేవలం వస్తువుల వ్యాపారానికి మాత్రమే పరిమితం కాకుండా, పెట్టుబడులు, పర్యాటకం, సాంకేతికత, విద్య రంగాల్లో కూడా సహకారం పెరుగుతోంది.

యూరోపియన్ యూనియన్లోని నెదర్లాండ్స్, జర్మనీ, ఇటలీ, ఫ్రాన్స్, బెల్జియం వంటి దేశాలు భారత వ్యవసాయ ఉత్పత్తులు, టెక్స్టైల్స్, ఇంజనీరింగ్ వస్తువులు, రసాయనాలను అధిక స్థాయిలో దిగుమతి చేసుకుంటున్నాయి. అదే సమయంలో, మనం అక్కడి నుండి యంత్రాలు, ఆటోమొబైల్ భాగాలు, పరిశ్రమల పరికరాలు, పునరుత్పాదక శక్తి సాంకేతికత తెచ్చుకుంటున్నాం. రాబోయే ఫ్రీ ట్రేడ్ ఒప్పందం ఈ బంధాన్ని మరింత బలోపేతం చేయనుంది. సుంకాలు తగ్గిపోవడం వల్ల మన



టెక్స్టైల్, ఫార్మా, ఐటీ సేవలు, ఇంజనీరింగ్ ఉత్పత్తుల ఎగుమతులు వేగంగా పెరుగుతాయి. జపాన్ భారతదేశానికి తూర్పు ఆసియాలో ఒక ప్రధాన మిత్రదేశం. వారి పెట్టుబడులు మన మెట్రో రైలు ప్రాజెక్టులు, జాతీయ రహదారులు, పారిశ్రామిక పార్కులు, పునరుత్పాదక శక్తి ప్రాజెక్టుల్లో విస్తృతమై ఉన్నాయి. జపాన్ సహకారంతో నిర్మాణ రంగం, రవాణా మౌలిక సదుపాయాలు గణనీయంగా అభివృద్ధి చెందుతున్నాయి.

దక్షిణ కొరియా ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో మన దేశానికి బలమైన భాగస్వామి. వారి కంపెనీలు భారత మార్కెట్లో భారీగా పెట్టుబడులు పెట్టి, తయారీ పరిశ్రమకు సాంకేతిక సహకారం అందిస్తున్నాయి. దీని ఫలితంగా మన తయారీ రంగం నాణ్యత, ఉత్పత్తి సామర్థ్యం రెండింటిలోనూ ముందుకు వెళ్తోంది.

ఆస్ట్రేలియాతో మన బంధం విద్య, ఖనిజాలు, వ్యవసాయ రంగాల్లో బలంగా ఉంది. అక్కడి నుంచి బొగ్గు, బంగారం, ఇనుము ఖనిజం, ఇతర లోహాలు దిగుమతి చేసుకుంటున్నాం. ఆస్ట్రేలియా విశ్వవిద్యాలయాల్లో చదువుతున్న భారతీయ విద్యార్థులు కూడా రెండు దేశాల మధ్య మానవ సంబంధాలను బలోపేతం చేస్తున్నారు. అంతేకాక, పునరుత్పాదక శక్తి, ఖనిజ ప్రాసెసింగ్ రంగాల్లో సహకారం పెరుగుతోంది. రష్యా భారతదేశానికి ఇంధన భద్రతలో ఒక కీలక భాగస్వామి. చమురు, సహజ వాయువు, ఎరువులు, సైనిక సాంకేతికత వంటి రంగాల్లో రష్యా నుంచి దిగుమతులు విస్తృతంగా జరుగుతున్నాయి. అదే సమయంలో, మన వ్యవసాయ ఉత్పత్తులు, ఔషధాలు రష్యా మార్కెట్లో స్థిరమైన స్థానం సంపాదించాయి. సౌదీ అరేబియాతో వాణిజ్యం ప్రధానంగా పెట్రో ఉత్పత్తులు, పెట్రోకెమికల్స్ మీద ఆధారపడి ఉంది. కానీ, ఇటీవల ఆహార ప్రాసెసింగ్, నిర్మాణ సామగ్రి, సాంకేతిక రంగాల్లో కూడా భాగస్వామ్యం పెరుగు తోంది. ఇది రెండు దేశాల మధ్య వ్యాపార సంబంధాలను మరింత విస్తృతం చేస్తోంది.

ఈ బలమైన బంధాలు భారతదేశానికి అనేక లాభాలను తెస్తున్నాయి ౦ కొత్త మార్కెట్లు, అధిక ఎగుమతులు, విదేశీ పెట్టుబడుల ప్రవాహం, సాంకేతికత మార్పిడి, ఉపాధి అవకాశాల సృష్టి. అంతర్జాతీయ వేదికలపై ఒక నమ్మకమైన వాణిజ్య భాగస్వామిగా భారత్కి మంచి పేరు వస్తోంది. ఇది భవిష్యత్తులో మన ఆర్థిక వృద్ధిని వేగవంతం చేసే ప్రధాన శక్తిగా నిలవనుంది.

భారతదేశం తన ప్రధాన వాణిజ్య భాగస్వాములతో బంధాలను మరింత బలోపేతం చేసేందుకు పలు దిశల్లో కృషి చేస్తోంది. ప్రపంచ వాణిజ్య పటంలో మన స్థానం బలపడటానికి ప్రభుత్వ విధానాలు, దౌత్యపరమైన కృషి, సాంకేతిక అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ ౦ అన్నీ కలిసి ఒక సమగ్ర వ్యూహంగా మారాయి. మొదటగా, వాణిజ్య ఒప్పందాలు ఈ వ్యూహానికి పునాది వంటివి. భారతదేశం సిఈపిఏ, సి ఈసి ఏ,ఎఫ్టిఏ,పి టిఏ వంటి పలు ద్వైపాక్షిక మరియు బహుపాక్షిక ఒప్పందాలను కుదుర్చుకుంటూ వస్తోంది. ఈ ఒప్పందాల ద్వారా సుంకాలు తగ్గించడం, దిగుమతుల అడ్డంకులను తొలగించడం, ఎగుమతులకు ప్రత్యేక రాయితీలు ఇవ్వడం జరుగుతోంది. దీని వల్ల మన ఉత్పత్తులు ఇతర దేశాల మార్కెట్లో పోటీగా నిలబడగలుగుతున్నాయి.

రెండవది, పెట్టుబడులకు అనుకూల వాతావరణం సృష్టించడం. పారిశ్రామిక కారిడార్లు, ప్రత్యేక ఆర్థిక మండలాలు (సెజ్ లు ), ఉత్పత్తి ప్రోత్సాహక పథకాలు (పి ఎల్ ఐ ), సులభమైన నియంత్రణా వ్యవస్థ ౦ ఇవన్నీ విదేశీ పెట్టుబడిదారులకు ఆకర్షణీయమైన పరిస్థితులు సృష్టిస్తున్నాయి. దీని ఫలితంగా అనేక గ్లోబల్ కంపెనీలు భారత్లో తయారీ యూనిట్లు, పరిశోధనా కేంద్రాలు, సేవా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాయి. మూడవది, మౌలిక సదుపాయాల అభివృద్ధి. సముద్రపట్టణాలు, విమానాశ్రయాలు, జాతీయ రహదారులు, సరుకు రవాణా కారిడార్లు ౦ ఇవి అన్నీ వాణిజ్య ప్రవాహాన్ని వేగవంతం చేస్తున్నాయి. 'గతి శక్తి' మాస్టర్ ప్లాన్, 'భారత మాల' ప్రాజెక్టులు సరుకు రవాణాలో సమయం, ఖర్చు రెండింటినీ తగ్గిస్తున్నాయి. నాలుగవది, సాంకేతికత మరియు డిజిటలైజేషన్ ద్వారా వాణిజ్య ప్రక్రియలను సులభతరం చేయడం. సింగిల్-విండో క్లియరెన్స్ సిస్టమ్, డిజిటల్ పేమెంట్స్, ఈ-ఇన్వాయ్సింగ్, ఆన్లైన్ ఎగుమతి దిగుమతి అనుమతులు ౦ ఇవన్నీ వ్యాపారులకు వేగం, పారదర్శకతను అందిస్తున్నాయి. ఐదవది, పునరుత్పాదక శక్తి, గ్రీన్ టెక్నాలజీ రంగాల్లో భాగస్వామ్యాలు. గ్లోబల్ మార్కెట్లో ఈ రంగాల భవిష్యత్తు విస్తృతంగా ఉందని తెలుసుకున్న భారత్, సౌర శక్తి, గాలి శక్తి, హరిత హైడ్రోజన్, ఎలక్ట్రిక్ వాహన తయారీ రంగాల్లో భాగస్వామ్యాలను ప్రోత్సహిస్తోంది.

ఆరవది, మానవ వనరుల అభివృద్ధి. నైపుణ్యాభివృద్ధి పథకాలు, విదేశీ విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యం, పరిశ్రమ%-%విద్యాసంస్థల అనుసంధానం ౦ ఇవన్నీ మన యువతను గ్లోబల్ ఉద్యోగ మార్కెట్లో పోటీగా నిలిపేలా తయారు చేస్తున్నాయి. ఇది ప్రత్యక్షంగా, పరోక్షంగా వాణిజ్య సంబంధాలను కూడా బలోపేతం చేస్తోంది. ఈ అన్ని వ్యూహాలు కలసి, భారతదేశానికిఅంతర్జాతీయ వాణిజ్యంలో స్థిరమైన మరియు దీర్ఘకాలిక ప్రాధాన్యతను అందిస్తున్నాయి. ప్రతి భాగస్వామ్య దేశంతో సంబంధాలను కేవలం వస్తువుల మార్పిడి వరకు పరిమితం చేయకుండా, పెట్టుబడులు, సాంకేతిక మార్పిడి, మానవ వనరుల అభివృద్ధి, సంస్కృతి, విద్య వంటి విభాగాల్లో విస్తరించడం వల్ల మన బంధాలు మరింత పటిష్టం అవుతున్నాయి. ప్రపంచ వాణిజ్య పటంలో భారతదేశం ఇకపై ఒక వీక్షక దేశం కాదు, ఒక నాయక దేశంగా ఎదుగుతోంది. . శక్తివంతమైన వాణిజ్య భాగస్వాములు, సమర్థమైన వ్యూహాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సాంకేతిక పురోగతి బీ ఇవన్నీ కలసి భారత్ను ఒక అజేయ ఆర్థిక శక్తిగా మలుస్తున్నాయి. ఈ బలమైన పునాదిపై, రాబోయే సంవత్సరాల్లో భారత్ మరింత దూరం పయనించే స్థితిలో ఉంది. ప్రతీ ఒప్పందం, ప్రతీ పెట్టుబడి, ప్రతీ భాగస్వామ్యం బీ దేశానికి కొత్త అవకాశాలు తెస్తోంది. ఇది కేవలం సంఖ్యల్లో కొలిచే ఆర్థిక వృద్ధి కాదు, మన యువతకు ఉపాధి, వ్యాపారులకు కొత్త మార్కెట్లు, రైతులకు మెరుగైన ధరలు, పరిశ్రమలకు అంతర్జాతీయ గుర్తింపు. ఈ మార్గంలో భారత్ ముందుకు సాగుతూ, తన వాణిజ్య బంధాలను కేవలం లాభ నష్టాల గణాంకాలుగా కాకుండా, పరస్పర నమ్మకం, దీర్ఘకాలిక సహకారం, గ్లోబల్ స్థిరత్వానికి ఆధారంగా నిలుపుకుంటోంది. ప్రపంచం మారినా, సవాళ్లు పెరిగినా, ఈ బంధాల బలం భారత్ను ఎప్పటికీ ముందంజలో ఉంచుతుంది.

# గ్రూప్ 2 అభ్యర్థుల గోడు పట్టించుకోండి

- అవరోధాలను అధిగమించి డిఎస్సీ పూర్తి
- ఉద్యోగ సాధనలో ఏళ్లకు తరబడి నిమగ్నమయిన అభ్యర్థులు
- నిరుద్యోగ అభ్యర్థులకు గుడిబండలా మారుతున్న కోర్టు కేసులు
- తీసుకువచ్చిన స్టే లతో నోటిఫికేషన్ ప్రక్రియ నిలుపుదల
- జిఓ 77తో తుది ఫలితాల వెల్లడికి ముందెన్నడూ లేని చిక్కుముడులు



- జి.వి.సాయి కుమార్ గుంత
9391142989

హామీ ఇచ్చిన మేరకు 16000 పోస్టులతో ఇచ్చిన మెగా డియస్సి నోటిఫికేషన్ ను ఎన్నో అడ్డంకులు వచ్చినా నారా లోకేష్ గారి ఆధ్వర్యంలో వాటన్నిటినీ అధిగమించి దాదాపు పూర్తి చేశారు. ఇది శుభపరిణామం. కానీ ఆంధ్రప్రదేశ్ గ్రూప్ 1,2 ,డీవైఈవో,ఎఫ్ఆర్వో మొదలగు అభ్యర్థులు తుది ఫలితాల కోసం కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూస్తున్నారు. గత ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఈ నోటిఫికేషన్లు వచ్చి దాదాపు 20 నెలలు పూర్తయింది. పోటీ పరీక్షలే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి నిచ్చెన గా, ప్రభుత్వ ఉద్యోగమే జీవిత లక్ష్యంగా భావించే అభ్యర్థులు ఏళ్లకు తరబడి ఉద్యోగ సాధనలో నిమగ్నమయ్యారు. కష్టాన్ని మాత్రమే నమ్ముకుని సాధన చేసే నిరుద్యోగ అభ్యర్థులకు కోర్టు కేసులు గుడిబండలా మారుతున్నాయి. కేసులు వేసి స్టే తీసుకుకువచ్చి, నోటిఫికేషన్ ప్రక్రియ ను నిలుపుదల చేసి మరలా ఆ కేసు ముఖం చూడని వాళ్ళు ఎందరో. అలాంటి విచిత్ర మనస్తత్వం వల్ల నిఖార్సైన అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. అంతిమ విజయం ఎలా ఉన్నప్పటికి విలువైన సమయం ఈ స్టే ల వల్ల వృథా అవుతుంది. తుది ఫలితాల వెల్లడికి ఇంతకు ముందెన్నడూ లేని చిక్కుముడులు జీవో 77 వలన ఏర్పడ్డాయి. ఈ జీవో వలన స్పోర్ట్స్,దివ్యఅంగులు మొదలగు హారిజాంటల్ విధానం లో రిజర్వేషన్ పొందే వారి జాబితా లేకుండా పూర్తి స్థాయి ఎంపిక జాబితా తయారు చేయడానికి ఆస్కారం లేకుండా పోయింది. ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ పాత్ర ఇక్కడ కీలకంగా మారింది. సాప్ వారు త్వరితగతిన క్రీడా అభ్యర్థుల జాబితా పూర్తి చేసి ప్రభుత్వ ఉన్నత స్థాయి కమిటీ ఆమోదం పొంది ఏపిపిఎస్సీ వారికి ఆ జాబితా అందిస్తే అప్పుడు తుది ఫలితాల విడుదల కు మార్గం సుగమం అవుతుంది.

**తప్పుడు వార్తలు :-** ప్రస్తుతం గ్రూప్ అభ్యర్థులు మరియు తల్లి తండ్రులు తీవ్రమైన ఒత్తిడిలో ఉన్నారు. ఈ నోటిఫికేషన్లకు న్యాయ చిక్కుముడులు ఉత్పన్నం చేసి అడ్డంకులు సృష్టించి ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలని విపక్షాలు, వారి పత్రికలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. మొన్న జరిగిన ఎపిపియస్సి కార్యదర్శి రాజబాబు విలేకరుల సమావేశంలో మాట్లాడిన దానికి పొంతన లేకుండా కొన్ని ప్రధాన పత్రికలు తమ మనసులోని మాటను, తాము కొమ్ము కాస్తున్న పార్టీల ఉద్దేశాలను ప్రచురించాయి. గ్రూప్ 2 మీద ఎటువంటి స్టే లేకపోయినప్పటికి స్టే ఉన్నట్లు రాసుకొచ్చాయి ఆయా పత్రికలు. ఇప్పటికే తీవ్ర ఒత్తిడిలో ఉన్న మాకు మా తల్లి తండ్రులకి ఇలాంటి తప్పుడు వార్తలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. సీనియర్ ఫాకల్టీలు గా చెలామణి అయ్యే వారు సైతం స్పష్టత ఇవ్వాల్సింది పోయి అదే తప్పుడు వార్తలకు సామాజిక మాధ్యమాల వేదికగా మరింత ప్రచారం కల్పించారు. నోటిఫికేషన్లను కూల్చడానికి పన్నిన కుట్రలో వీరు కూడా భాగస్వాములు అవ్వడం అత్యంత బాధాకరమైన విషయం. తుది ఫలితాలు ఈ సెప్టెంబర్ నెలలో విడుదల అవ్వకపోతే మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉంది. ఎపిపియస్సి చైర్మన్ గారి పదవి కాలం వచ్చే నెల తొమ్మిద్ఁవ తేదీన పూర్తవుతుంది. మరలా నూతన చైర్మన్ పదవి బాధ్యతలు చేపట్టే వరకు ఫలితాల వెల్లడికి ఆస్కారం లేనట్లే. కాబట్టి ఈ నెలలోనే ఫలితాల వెల్లడికి ఎపిపి యస్సి చర్యలు తీసుకోవాలి అని అభ్యర్థిస్తున్నాము. గ్రూప్ అభ్యర్థులు కూడా ఫలితాల వెల్లడయ్యే వరకు జాగరూకతతో ఉంటూ ఫలితాల వెల్లడి కోసం కలిసి కట్టుగా కృషి చేసి,నోటిఫికేషన్ కి అవాంఛిత అడ్డంకులు సృష్టించే రాజకీయ నాయకుల, కొన్ని కోచింగ్ సంస్థల కుట్రలు భగ్నం చేయాల్సిన భాధ్యత మన మీద ఉంది. అధికారులు సైతం కోర్టు కేసులకు దారితీసే అంశాలు ముందే గుర్తించి వాటి మీద శ్రద్ధ తీసుకుని నోటిఫికేషన్లు జారీ చేస్తే నిరుద్యోగులకు ఒక వరంగా ఉంటుంది. ప్రక్రియ లో సంభవించే కొద్ది పాటి తప్పుల్ని కొందరు ఆకతాయి అభ్యర్థులు లక్ష్యంగా చేసుకుని నోటిఫికేషన్ కి న్యాయస్థానంలో అడ్డంకులు సృష్టిస్తున్నారు. ఈ రుగ్మతకు మూలకారణం కొద్ది పాటి తప్పులు. అవి లేకుండా తగిన చర్యలు తీసుకుంటే నోటిఫికేషన్ ప్రక్రియ సజావుగా సాగి సకాలంలో ఫలితాలు పొందడానికి ఆస్కారం ఉంటుంది. నిరుద్యోగులకు వ్యవస్థల పట్ల నమ్మకం కొనసాగుతుంది.

జీవో 5 ప్రకారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రిలిమ్స్ నుంచి మెయిన్స్ కి ఎంపికకు సంబంధించి కట్ ఆఫ్ మార్కులు నిర్ణయించే విచక్షణను ఎపిపియస్సి కి బదలాయించింది. నోటిఫికేషన్ జారీచేసే సమయంలోనే ఈ విచక్షణ ను వినియోగించి నిష్పత్తి ని పేర్కొనలి. అప్పుడు మాత్రమే నిజాయితీ గా సన్నద్ధం అయ్యే నిరుద్యోగులకు న్యాయం జరుగుతుంది. లేకపోతే ఎక్కువ మంది ఎంపిక చేయాలంటూ ఉద్యమాలకు ఆస్కారం లభిస్తుంది. ఈ విషయంలో ఎపిపియస్సి వారు చర్యలు తీసుకోవాలి. గ్రూప్2 విషయంలో కూడా ప్రిలిమ్స్ పేపర్ కఠినంగా ఉందని ,తాము నష్టపోయామని కాబట్టి 1:50 బదులు 1:100 నిష్పత్తి లో చేపట్టి తమకి కలిగిన అన్యాయాన్ని భర్తీ చేయాలని అభ్యర్థులు కోరడం దరిమిలా 1:100 నిర్ణయం జరిగింది. దీనివలన 150 మార్కులకి 18 మార్కుల వచ్చిన వారు కూడా మెయిన్స్ కి అర్హత సాధించడం అనేది జరిగిపోయాయి. ఇది గ్రూప్2 చరిత్ర లో అత్యంత తక్కువ కట్ ఆఫ్ మార్కులు. ఆ మార్కులు కూడా సాధించని వారు కేసు వేసి నోటిఫికేషన్ రద్దు కోసం ప్రయత్నాలు చేస్తుండడం ఎంత వరకు సబబు.

# పరోక్ష పన్నుల నుండి కాస్తా ఉపశమనం

జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయం ద్వారా కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పన్నుల విధానం లో సరళీకరణ,పన్నుల్లో కోతల ద్వారా ప్రజలకు ఉపశమనం కలుగజేసింది. కొద్ది రోజుల్లో రానున్న ఈ మార్పులు దేశ ఆర్థికానికి,ప్రజల జేబులకు కొంత మేలు చేయగలవు. అది ఏ స్థాయిలోనన్నది ఇప్పుడే చెప్పలేం కానీ మంచి మాత్రం జరుగుతుంది. నిత్యావసరాల్లో చాలా వాటిపై పన్ను 18 శాతం నుండి ఐదు శాతం కి తగ్గడం సామాన్యులకు ఊరట. కొన్ని ప్రాణ రక్షక మందులు, ఆహార పదార్థాలు,ఆరోగ్య బీమా పాలసీల పై పన్నులు పూర్తిగా ఎత్తివేయడం అభినందనీయం. అవసరమైన చర్య. అలాగే పన్నుల స్లాబుల్ని రెండింటికి పరిమితం చెయ్యడం సరళీకరణలో భాగం. ఒకే ఒక పన్ను స్లాబ్ ఉండే విషయం. ఈ మార్పుల వల్ల రాగల లాభం,అంతిమ వినియోగదారుని వరకూ బదిలీ కావాలి. అప్పుడే వస్తుసేవల వినిమయం పెరిగి ఆర్థిక వ్యవస్థకు దన్నుగా మారుతుంది. పై స్థాయిలోనే,లేదా మధ్యలోనే ఆగితే సేవలు అందించే సంస్థలకు,లేదా వస్తువుల తయారీదారులకు మాత్రమే పరిమితమైతే సామాన్యుడి వరకూ చేరవేస్తూ ఆర్థికానికి ఊతం లేదు. దానికి దేశీయ వినిమయం పెంచడం ద్వారా బాహ్య ప్రపంచం నుండి ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కోవాలన్న ఆశయం నెరవేరదు. పన్నుల తగ్గింపు,సేవలు,వస్తువుల ధరలు పైపైకి పోతే దెబ్బ




అలాగే ఉంటుంది. వాటిని కూడా అదుపులో ఉంచాలి. కేంద్రం (రాష్ట్రాలతో పంచుకొనే) జీఎస్టీ రాబడి లో నలభై ఏడు వేల కోట్ల రూపాయలు ఈ మార్పుల వల్ల నష్టపోతుందని అంచనా. అయితే ఆ పేరుతో రాష్ట్రాలకు నష్టం మిగల్చకుండా,వాటా పెంచి సర్దుబాటు చెయ్యాలి. రాష్ట్రాలకు విదల్చని సెస్ రూపేణా వసూళ్లు కూడా నియంత్రణలో ఉండాలి. వాటిలో కూడా రాష్ట్రాలకు వాటా ఉండాలి. అది కేంద్ర,రాష్ట్రాల నడుమ సహకార స్ఫూర్తి ని పెంచుతుంది. ఏమైనా ఇది మంచి నిర్ణయం. లాభం సామాన్యుడి వరకూ చేరినప్పుడు దేశానికి,ప్రజలకు బలం.

డా.డివి.జి. శంకరరావు,మాజీ ఎంపీ
9440836931.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి
మెయిల్ : suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

సూర్య

హైదరాబాద్

శనివారం

6 సెప్టెంబర్ 2025




# బిజినెస్

## జిఎస్‌టీ 2.0తో భారీగా తగ్గనున్న కొత్త కార్ల ధరలు



ఆగస్టు 15న తన ప్రసంగంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జిఎస్‌టీపై కీలక ప్రకటన చేసిన విషయం తెలిసిందే. అనంతరం తాజాగా జీఎస్టీ సంస్కరణలు దేశంలో చోటుచేసుకున్నాయి. దీంతో దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చిన కొత్త జిఎస్‌టీ రేట్లతో ఆటోమొబైల్ రంగంలో ఉత్సాహం నెలకొంది. తాజాగా జిఎస్‌టీ 2.0 తో కొత్త కార్ల ధరలు ఎంత మేరకు తగ్గాయో తెలుసా.. ఈ స్టోరీలో ఏయే కార్లపై ఎంత మేరకు తగ్గిదల నమోదు అయ్యిందో తెలుసుకుందాం..మారుతి సుజుకి ఆల్టో కె10 : భారతదేశంలో అత్యంత సరసమైన కారు. 1.0-లీటర్ పెట్రోల్ ఇంజిన్ ప్రొపెల్డ్ హ్యాచ్‌బ్యాక్‌లు కలిగి ఉండటం దీని ప్రత్యేక. తక్కువ ధరకు రావడంతో ఇది ప్రైవేట్, టాక్సీ విభాగాలలో బాగా ప్రాచుర్యం పొందింది. జిఎస్‌టీ 2.0తో ఆల్టో కె10 ఖర్చు తగ్గనుంది. దీని ధర ₹ 4.23 లక్షల (ఎక్స్-షోరూమ్) నుంచి సుమారు ₹ 3.89 లక్షల (ఎక్స్-షోరూమ్) వరకు తగ్గుతుందని భావిస్తున్నారు. హ్యుందాయ్ గ్రాండ్ ఐ10 నియోస్ : హ్యుందాయ్ గ్రాండ్ ఐ10 దక్షిణ కొరియా ఆటోమేకర్ కోసం ఎంట్రీ-లెవల్ హ్యాచ్‌బ్యాక్‌గా వస్తుంది. జిఎస్‌టీ 2.0 తో ఈ 1.2-లీటర్ ఇంజిన్-శక్తితో కూడిన చిన్న హ్యాచ్‌బ్యాక్ ₹ 5.98 లక్షల (ఎక్స్-షోరూమ్) నుంచి ₹ 5.51 లక్షల (ఎక్స్-షోరూమ్)వరకు రావచ్చు అని అంటున్నారు.మారుతి సుజుకి ఎస్-ప్రెస్సో : మారుతి సుజుకి ఎస్-ప్రెస్సో దేశంలో ప్రారంభించిన కొద్ది కాలంలోనే భారతీయ కార్ల కొనుగోలుదారులలో గొప్ప ప్రజాదరణను సొంతం చేసుకుంది. పొడవైన ఎస్ యువి స్టాన్స్‌తో కూడిన ఈ చిన్న హ్యాచ్‌బ్యాక్ 1.0-లీటర్ పెప్పీ ఇంజిన్‌తో శక్తినిస్తుంది. చిన్న, కాంపాక్ట్ సైజు, దీని ఇంజిన్ దేశంలోని చాలా మంది వినియోగదారులకు, ప్రైవేట్, టాక్సీ విభాగాలలో మంచి పేరు సొంతం చేసుకుంది. ఇది కూడా జీఎస్టీ సంస్కరణలతో ధర తగ్గుతుందని భావిస్తున్నారు.

### కార్ల్స్‌బర్గ్ ఐటీ గ్లోబల్ కేంద్రం గురుగ్రామ్‌లో ప్రారంభం



ప్రపంచ ప్రఖ్యాత బీర్ల తయారీ సంస్థ కార్ల్స్‌బర్గ్ గ్రూప్, తన తొలి ఐటీ గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్‌ను (జిసిసి) భారతదేశంలోని గురుగ్రామ్‌లో ప్రారంభించింది. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌ను వేగవంతం చేయడమే కాక, భారత్‌లో తన పాదముద్రను మరింత బలపరిచే దిశగా ఇది ఒక కీలకమైన అడుగుగా నిలిచింది. జీసీసీ స్థాపన సహకారంతో ఏర్పడిన ఈ కేంద్రం, ప్రాథమిక దశలో గురుగ్రామ్ మరియు హైదరాబాద్‌లో 300 మందికి పైగా ఐటీ నిపుణులను నియమించనుంది. ఈ కేంద్రం ద్వారా కార్ల్స్‌బర్గ్ యొక్క గ్లోబల్ ఐటీ కార్యకలాపాలు, డేటా విభాగం, మరియు సురక్షితమైన డిజిటల్ ఆపరేషన్లను స్థిరపరచాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇది కేవలం సాంకేతిక వరంగా కాకుండా, సంస్థ స్థిరత్వం, మానవ వనరుల పెరుగుదల, మరియు సుస్థిర అభివృద్ధికి దోహదపడనుంది.

### సిట్రోయెన్ బాసాల్ట్ ఎక్స్ కారుతో భారతీయ మార్కెట్‌కి అరంగేట్రం



సిట్రోయెన్ ఇండియా తన "సిట్రోయెన్ 2.0 %-% కొత్త దానిలోకి మారండి" వ్యూహం భాగంగా, కారా అనే భారతదేశపు తొలి ఇంటెలిజెంట్ ఇన్-కార్ అసిస్టెంట్‌తో కూడిన బసాల్ట్ ఎక్స్ రేంజ్‌ను విడుదల చేసింది. కారా మల్టీలాంగ్వేజ్, కాంటెక్స్ట్ అవేర్ ఫీచర్లతో సహజ సంభాషణను అందించగలగడంతో పాటు, వాహనం పనితీరును సమర్థవంతంగా మానిటర్ చేస్తుంది. బసాల్ట్ ఎక్స్ రేంజ్‌లో 360° హాలో కెమెరా, (ప్రాక్సీ-సెన్స్) పిఇపిఎస్, వెంటిలేటెడ్ సీట్స్, ఎలక్ట్రోక్రోమిక్ ఐఆర్‌విఎం, 6 ఎయిర్‌బ్యాగ్స్ లాంటి అత్యాధునిక ఫీచర్లు ఉన్నాయి. 85% హై-గ్రేడ్ స్టీల్‌తో తయారైన బాడీ మరియు అత్యాధునిక సేఫ్టీ ఫీచర్లు దీనికి భద్రతను కల్పిస్తున్నాయి. స్టైలిష్ కూపే డిజైన్‌తో పాటు క్లాస్-లీడింగ్ కంఫర్ట్‌ను అందించడంలో బసాల్ట్ ఎక్స్ ముందుంది. భారతదేశం నుండి అభివృద్ధి చేయబడిన కారా ద్వారా, స్టెల్లాంటిస్ సంస్థ గ్లోబల్‌కి టెక్నాలజీ సొల్యూషన్లను అందించేందుకు భారత్ కీలక కేంద్రంగా మారుతోంది. ప్రారంభ ధర ₹7.95 లక్షల నుండి ప్రారంభమవుతుంది మరియు పండుగ కాలంలో డెలివరీలు ప్రారంభం కానున్నాయి.

### జైపూర్ రగ్స్ రగ్ ఉత్సవ్ 2025: కళ, వారసత్వం, సేవ



జైపూర్ రగ్స్ వారి వార్షిక ఉత్సవమైన రగ్ ఉత్సవ్ 2025 సెప్టెంబర్ 3న ప్రారంభమైంది. ఈ వేడుకలో 14,000కు పైగా హ్యాండ్‌మేడ్ రగ్స్ ప్రదర్శించబడ్డాయి, అందులో మాండాలా వంటి ప్రత్యేక డిజైన్లతోపాటు 100 ఏళ్లకు పైగా పురాతనమైన రగ్స్ కూడా ఉన్నాయి. తొలిసారిగా 60% వరకు డిస్కౌంట్లు ఇవ్వడం ద్వారా ఈ కళాఖండాలను వినియోగదారులకు మరింత అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ ఉత్సవం ద్వారా లభించే ఆదాయం గ్రామీణ కార్మికుల కోసం ఆరోగ్య సేవలు మరియు స్వచ్ఛ నీటి వనరులు అభివృద్ధి చేసే దిశగా వినియోగించనున్నారు. ఢిల్లీ, ముంబయి, చెన్నై, బెంగళూరు వంటి ప్రధాన నగరాల్లో ఉన్న షోరూమ్‌లతోపాటు, www.jaipurrugs.com/in ద్వారా కూడా ఈ ఉత్సవాన్ని ఆనందించవచ్చు. ఇది కేవలం ఒక విక్రయోత్సవం కాక, కళ, కార్మికుల గౌరవాన్ని మరియు సామాజిక ప్రభావాన్ని కలిపిన ప్రత్యేక ఉద్యమంగా నిలుస్తోంది.

### మేరియట్ ఇంటర్నేషనల్‌లో కిరణ్ అందికాటకు కొత్త నాయకత్వ బాధ్యత



మేరియట్ ఇంటర్నేషనల్ సౌత్ ఆసియా ప్రాంతానికి సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా కిరణ్ అందికాటను నియమించింది. ఆయన ప్రస్తుతం ఆపరేషన్స్, డెవలప్‌మెంట్ బాధ్యతలు వహిస్తారు. 30 ఏళ్ల అనుభవంతో, కిరణ్ భారత్, శ్రీలంక, భూటాన్, నేపాల్, బాంగ్లాదేశ్‌లలో 220కి పైగా హోటళ్ల ఒప్పందాలను సాధించారు. 2024లో 42 హోటళ్లతో 7,000 గదులు సైన్ చేయడం, కన్వెర్ట్ హాస్పిటాలిటీ తో 115 ఫెర్న్ హోటళ్లను మారియట్ సిరీస్ లో కలపడం వంటి కీలక విజయాలు ఆయన నాయకత్వంలో సాధించబడ్డాయి. మారియట్ ప్రస్తుతం భారత్‌లో టియర్ 2, 3 నగరాల్లోకి విస్తరిస్తోంది. సౌత్ ఆసియాలో మరింత అభివృద్ధి దిశగా కిరణ్ నాయకత్వం కీలకం కానుందని సంస్థ తెలిపింది.

### ఎడిషన్‌లలో కొత్తగా క్రెటా ఈవీ, ఐ20, ఆల్కాజార్ హ్యుందాయ్ నైట్



హ్యుందాయ్ మోటార్ ఇండియా తమ ప్రజాదరణ పొందిన నైట్ ఎడిషన్ లైనప్‌ను విస్తరిస్తూ క్రెటా ఎలక్ట్రిక్ నైట్, ఐ20 నైట్, మరియు ఆల్కాజార్ నైట్ వేరియంట్లను విడుదల చేసింది. నల్ల థీమ్ డిజైన్, ఎక్స్‌క్లూజివ్ బాడీ హైలైట్స్, బ్రాస్ కలర్ ఇంటీరియర్ టచ్‌లతో ఈ వాహనాలు స్టైలిష్ రూపాన్ని కలిగించాయి. క్రెటా ఎలక్ట్రిక్ నైట్ రెండు వేరియంట్లలో (42కిలోవాట్ మరియు 51.4కిలోవాట్ బ్యాటరీలతో) 510 కి.మీ వరకు రేంజ్‌ను అందిస్తుంది. ఐ20 నైట్ 1.2 లీటర్ పెట్రోల్ ఇంజిన్‌తో, ఆల్కాజార్ నైట్ పెట్రోల్, డీజిల్ ఆప్షన్లలో లభిస్తుంది. కొత్తగా మాట్టే నలుపు కలర్ కూడా పరిచయం చేశారు. ఈ ఉత్సవ కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రకటించిన ఈ కొత్త నైట్ ఎడిషన్లు, స్టైల్, ప్రీమియమ్ ఫీచర్లు మరియు పనితీరును కలగలిపి వినియోగదారులను ఆకర్షించే కేంద్రబిందువవుతున్నాయి.

### హైదరాబాద్‌లో గ్రాండ్‌గా డిజైన్ డెమోక్రసీ 2025 ప్రారంభం



డిజైన్ డెమోక్రసీ 2025, భారతదేశంలో ప్రీమియర్ డిజైన్ మరియు ఆర్కిటెక్చర్ ఉత్సవం, సెప్టెంబర్ 5న హైదరాబాద్ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఘనంగా ప్రారంభమైంది. మూడు రోజుల పాటు జరుగుతున్న ఈ ఫెస్టివల్‌లో 120కి పైగా బ్రాండ్లు, 80కి పైగా ప్రసిద్ధ స్పీకర్లు పాల్గొంటున్నారు. డిజైన్, కళ, సాంస్కృతిక భావాల మేళవింపుగా రూపొందించిన అటెలియర్, కాన్వాస్, మ్యూస్ పావిలియన్లతోపాటు, డిడి టాక్స్, డిడి ఫోకస్, మరియు ప్రత్యేక ప్రదర్శనలు తెలంగాణ మ్యూజియం, స్థిరత్వ గ్యాలరీ, విలువైన వస్తువులు, మరియు ప్రవాహం వేదికలపై ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. 15,000 మందికి పైగా హాజరు కావాలని అంచనా వేయబడిన ఈ ఫెస్టివల్, హైదరాబాద్‌ను దక్షిణ భారత డిజైన్ రాజధానిగా నిలబెడుతోంది.పూర్తి వివరాలకు: %https://de-signdemocracy.in

### హెటిచ్ హైదరాబాద్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ నూతన రూపంలో ప్రారంభం



ప్రీమియం ఫర్నిచర్ ఫిట్టింగ్స్ మరియు ఇంటీరియర్ సొల్యూషన్లకు ప్రఖ్యాతమైన హెటిచ్, తమ హైదరాబాద్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను పూర్తిగా మరిచించి సెప్టెంబర్ 5, 2025న తిరిగి ప్రారంభించింది. ఇది దక్షిణ భారత మార్కెట్లపై ఉన్న ఆ కంపెనీ నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది. నూతన సెంటర్‌లో జర్మన్ ఇంజినీరింగ్‌తో రూపొందించిన ఫర్నిచర్ ఫిట్టింగ్స్, డోర్ హార్డ్‌వేర్, లైటింగ్ మరియు కిచెన్ అప్లయన్సెస్‌ను ఇంటరాక్టివ్ అనుభవంలో ఏర్పాటు చేశారు. ప్రీ డిజైన్ సర్వీసులు, డోర్‌స్టెప్ కన్సల్టేషన్ వంటి అదనపు సేవలు కూడా అందిస్తున్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన వెబ్‌సైట్ ద్వారా వేగవంతమైన డెలివరీలు, మెరుగైన సేవలు అందించనున్నారు. ఈ పునఃప్రారంభం ద్వారా హెటిచ్, తమ డిజైన్, నవీనత, విశ్వాసం అనే వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తోంది.

### బిగ్‌బాస్ తెలుగు 9కి మళ్లీ స్పాన్సర్‌గా హైయర్ ఇండియా



హైయర్ ఇండియా, వరుసగా 6వ సారి బిగ్‌బాస్ తెలుగుకు అసోసియేట్ స్పాన్సర్‌గా మారింది. స్టార్ మా %-% జియోహాట్‌స్టార్‌లో ప్రసారమవుతున్న ఈ పాపులర్ రియాలిటీ షో ద్వారా హైయర్, తమ లేటెస్ట్ ఏఐ-ఆధారిత టీవీలు, రిఫ్రిజిరేటర్లు, ఏసీలు మరియు వాషింగ్ మెషీన్లు హౌస్‌లో ప్రత్యేక టాస్కుల రూపంలో ప్రదర్శిస్తోంది. "మరిన్ని సృష్టి, మరిన్ని అవకాశాలు" కాన్సెప్ట్‌తో బ్రాండ్ తన ఏఐ టెక్నాలజీ, డిజైన్ %-% ఇంటెలిజెంట్ ఫీచర్లను ముందుంచుతోంది. హైయర్ ప్రెసిడెంట్ ఎన్‌ఎస్ సతీష్ ఈ భాగస్వామ్యం దక్షిణ భారతీయ మార్కెట్‌లో వినియోగదారులతో ముడిపడే గొప్ప అవకాశమని తెలిపారు. ఈ పండుగ కాలంలో బ్రాండ్ దాని ఉనికిని మరింతగా బలపరిచి, తెలుగు ప్రేక్షకులతో సాన్నిహిత్యం పెంచే దిశగా అడుగులు వేస్తోంది.

## జీఎస్టీ ఊరటతో స్టాక్ మార్కెట్‌కు ఉత్సాహం

### భారీ లాభాల్లో సూచీలు



స్టాక్ మార్కెట్‌కు జీఎస్టీ ఊరట కలిసొచ్చింది. సామాన్యుడికి ఉపశమనం కలిగించేలా జీఎస్టీ స్లాబ్‌లను కేంద్రం తగ్గించింది. దీంతో వస్తువుల ధరలు దిగిరానున్నాయి. కేంద్రం నిర్ణయం మార్కెట్లకు బాగా కలిసొచ్చింది. గురువారం ఉదయం స్టాక్ మార్కెట్ ప్రారంభంకాగానే సూచీలు భారీ లాభాల్లో పరుగులు పెట్టాయి. ప్రారంభంలో సెన్సెక్స్ 700 పాయింట్లకు పైగా లాభంతో దూసుకెళ్లింది. అలాగే నిఫ్టీ కూడా పరుగులు పెట్టింది.

ప్రస్తుతం సెన్సెక్స్ 660 పాయింట్ల లాభంతో 81, 228 దగ్గర కొనసాగుతోంది. ఇక నిఫ్టీ 192 పాయింట్ల లాభంతో 24, 907 దగ్గర కొనసాగుతోంది. ఇక బజాజ్ ఫైనాన్స్, హెచ్‌యుఎల్ , గ్రాసిమ్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫిన్‌సర్వ్, ట్రెంట్ నిఫ్టీలో ప్రధాన లాభాలను ఆర్జించగా.. ఎన్‌టీపీసీ , రిలయన్స్ ఇండస్ట్రీస్, హిందాల్కో ఇండస్ట్రీస్, హెచ్ సిఎల్ టెక్నాలజీస్, ఓఎన్‌జీసీ నష్టపోయాయి. బీఎస్ ఇ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు మాత్రం ఫ్లాట్‌గా ట్రేడవుతున్నాయి. మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్ స్టాక్‌లు ఒత్తిడిలో ఉన్నాయి.

**జీఎస్టీ ఊరట..**

దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలపై పన్నుల భారాన్ని తగ్గిస్తూ జీఎస్టీ కౌన్సిల్ సంచలన నిర్ణయాలు తీసుకుంది. సామాన్యుడి నడ్డి విరు- స్తున్న 12%, 28% పన్ను శ్లాబులను పూర్తిగా రద్దు చేసి, కేవలం 5%, 18% శ్లాబులను మాత్రమే కొనసాగించాలని చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా ముఖ్యంగా ప్రతి మధ్యతరగతి కుటుంబానికి అత్యవసరమైన హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్‌లపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేసి భారీ ఊరటనిచ్చింది. విలాసవంతమైన వస్తువులపై 40% పన్ను విధించాలని నిర్ణయించింది. ఈ కొత్త, సరళమైన పన్ను విధానం ఈ నెల 22 నుంచే అమల్లోకి రానుండటంతో, దేశ ప్రజలకు దీపావళి పండగ నెల ముందే వచ్చేసినట్లయింది.

## తోలారం వెల్నెస్ లిమిటెడ్ తో సాంప్రే న్యూట్రిషన్స్ లిమిటెడ్ ఒప్పందం

SAMPRE

Sampre Nutrition Limited

న్యూట్రాస్యూటికల్ మరియు ఆహార కార్యకలాపాలను పెంచడానికి మరియు ప్రపంచ పాదముద్రను విస్తరించడానికి మూడు సంవత్సరాల ఒప్పందంప్రముఖ మిఠాయి తయారీదారు అయిన సాంప్రే న్యూట్రిషన్స్ లిమిటెడ్ నైజీరియాలోని టోలారామ్ వెల్నెస్ లిమిటెడ్‌తో ఆగస్టు 16, 2025న తయారీ ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు ప్రకటించింది. ఒప్పందం ప్రకారం, సాంప్రే న్యూట్రిషన్స్ అంగీకరించిన స్పెసిఫికేషన్‌లు మరియు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా టోలారామ్ వెల్నెస్‌కు న్యూట్రాస్యూటికల్ మరియు ఆహార ఉత్పత్తులను తయారు చేసి సరఫరా చేస్తుంది.ఈ ఒప్పందం ఏటా రూ. 10 కోట్ల వ్యాపారాన్ని ఉత్పత్తి చేస్తుందని అంచనా వేయబడింది, ఇది మూడు సంవత్సరాలలో ది రూ. 30 కోట్ల విలువైనది. ఈ ఒప్పందం సాంప్రే ఆదాయాలకు అర్థవంతంగా దోహదపడుతుంది మరియు దాని న్యూట్రాస్యూటికల్ మరియు ఆహార ఉత్పత్తి కార్యకలాపాలను బలోపేతం చేస్తుంది. ఒప్పంద చెల్లింపు నిబంధనలు 50% ముందస్తు మరియు డిస్పాచ్‌పై బ్యాలెన్స్‌ను అందిస్తాయిబీ రవాణాను టోలారామ్ వెల్నెస్ భరిస్తుంది. ఈ ఒప్పందం సంబంధిత పార్టీ లావాదేవీ కాదు మరియు అమలు ప్రకారం, టోలారామ్ వెల్నెస్ సాంప్రే న్యూట్రిషన్స్‌లో ఎటువంటి వాటాలను కలిగి లేదు. అదనంగా, కంపెనీ ఇటీవల ఆగస్టు 19, 2025న న్యూట్రాస్యూటికల్ మరియు ఆహార ఉత్పత్తులను ఉత్పత్తి చేయడానికి రామా ఎక్స్‌పోర్ట్స్‌తో మూడు సంవత్సరాల తయారీ ఒప్పందంపై సంతకం చేసింది. ఈ ఒప్పందం ప్రకారం, సాంప్రే న్యూట్రిషన్స్ ఉత్పత్తుల తయారీ, సరఫరా, నాణ్యత హామీ మరియు ప్యాకేజింగ్‌కు బాధ్యత వహిస్తుంది, కంపెనీ బ్రాండ్ స్పెసిఫికేషన్‌లు మరియు ట్రేడ్‌మార్క్‌లకు పూర్తిగా కట్టుబడి ఉంటుంది. ఈ ఒప్పందం దాని పదవీకాలంలో రూ. 15 కోట్ల వ్యాపారాన్ని ఉత్పత్తి చేస్తుందని అంచనా వేయబడింది, ఇది న్యూట్రాస్యూటికల్ మరియు ఆహార రంగంలో దీర్ఘకాలిక భాగస్వామ్యాలకు సాంప్రే యొక్క కార్యాచరణ లోతు మరియు నిబద్ధతను మరింత బలోపేతం చేస్తుంది.

ఒప్పందంపై వ్యాఖ్యానిస్తూ, సాంప్రే న్యూట్రిషన్స్ లిమిటెడ్ యాజమాన్యం, "ఈ తయారీ ఒప్పందం కింద తోలారామ్ వెల్నెస్ లిమిటెడ్‌తో భాగస్వామ్యం చేసుకోవడానికి మేము సంతోషిస్తున్నాము. ఈ ఒప్పందం న్యూట్రాస్యూటికల్ మరియు ఆహార ఉత్పత్తుల తయారీలో మా పట్టును బలపరుస్తుంది మరియు మా నాణ్యత-ఆధారిత విస్తరణ ప్రణాళికలకు మద్దతు ఇస్తుంది. ఈ ఒప్పందం కింద స్థిరమైన వార్షిక వ్యాపారం, మా ఇటీవలి బలమైన త్రైమాసిక పనితీరు మరియు ప్రణాళికాబద్ధమైన నిధుల సేకరణ చొరవలతో కలిసి, కార్యకలాపాలను స్కేల్ చేయడానికి మరియు ప్రపంచ కస్టమర్‌లకు విశ్వసనీయంగా సేవ చేయడానికి మాకు సహాయపడుతుంది." అన్నారు.

## ఇండియాపై జపనీస్ చిప్ కంపెనీల ఆసక్తి

### త్వరలో ప్లాంట్ పెడతామన్న ఫుజిఫిల్మ్-ఆఫీస్‌ను ఏర్పాటు చేయనున్న టోక్యో ఎలక్ట్రాన్



న్యూఢిల్లీ: జపాన్‌కు చెందిన సెమికండక్టర్ కంపెనీ ఫుజిఫిల్మ్ ఎలక్ట్రానిక్స్ మెటీరియల్స్ భారత్‌లో ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని చూస్తోంది. ఈ కంపెనీ జనరల్ మేనేజర్ టెట్సుయా ఇవాసాకి సెమికాన్ ఇండియా 2025 కార్యక్రమంలో మాట్లాడారు. భారత్‌కు సెమికండక్టర్ తయారీ, సరఫరా నిర్వహణ, కొత్త టెక్నాలజీలు, ఇన్నోవేషన్, కెపాసిటీ పెంచుకోవడం వంటి అంశాల్లో అనేక అవకాశాలు ఉన్నాయన్నారు. మైక్రాన్ వంటి గ్లోబల్ కంపెనీలు కూడా ఇండియాలో తయారీ మొదలు పెట్టాయని, ఇందుకు కారణం ఇక్కడ నైపుణ్యం కలిగిన మానవ వనరులు ఉండడమేనని అభిప్రాయపడ్డారు. టీఎస్ఎంసీ, గ్లోబల్‌ఫౌండరీస్ వంటి చిప్ తయారీ కంపెనీలకు వాఫర్ ప్రాసెసింగ్ మెటీరియల్స్‌ను ఫుజిఫిల్మ్ సరఫరా చేస్తోంది. ఇవాసాకి ప్రకారం, గుజరాత్‌లోని ధోలేరాలో ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడానికి కంపెనీ ఆసక్తి చూపిస్తోంది. సొంతంగా ఉత్పత్తి చేయడం, భారత కంపెనీల ద్వారా లైసెన్స్ ఉత్పత్తి, సెమికండక్టర్ తయారీదారులతో జాయింట్ వెంచర్ ఏర్పాటు చేయడం..ఈ మూడు ప్రతిపాదనలను పరిశీలిస్తోంది.

**గుజరాత్‌లో టోక్యో ఎలక్ట్రాన్ ఆఫీస్..**

జపాన్‌కు చెందిన సెమికండక్టర్ పరికరాల తయారీ సంస్థ టోక్యో ఎలక్ట్రాన్ భారత్‌లో టాటా ఎలక్ట్రానిక్స్ నిర్మిస్తున్న ఫ్యాబ్, అసెంబ్లీ, టెస్ట్ యూనిట్లకు మద్దతుగా గుజరాత్‌లోని ధోలేరా, అస్సాంలో కార్యాలయాలు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. కంపెనీ ప్రతినిధి టకేషి ఓకుబో ప్రకారం, ధోలేరా కార్యాలయం టాటా ఫ్యాబ్ ప్రాజెక్ట్‌కు అనుగుణంగా 200%-%300 ఇంజనీర్ల సామర్థ్యంతో, శిక్షణ కేంద్రం, పార్ట్స్ వేర్‌హౌస్‌తో ఏర్పాటవుతుంది. అస్సాంలోని కార్యాలయం చిన్నదిగా ఉండనుంది. భారత్‌లో తయారీ ప్లాంట్ ఏర్పాటు చేసే ముందు ఏఐ, రోబోటిక్స్, సాఫ్ట్‌వేర్ ఆర్ అండ్ డీలో పాల్గొనాలని కంపెనీ భావిస్తోంది.

## ఎగుమతిదారులకు అండగా త్వరలో కేంద్ర ప్యాకేజీ

### కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భరోసా



న్యూఢిల్లీ: అమెరికా ఇబ్బడిముబ్బడిగా విధించిన సుంకాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎగుమతుదారులను ఆదుకుంటామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భరోసా ఇచ్చారు. ఎగుమతిదారులకు ఉపశమనం కల్గించేందుకు త్వరలోనే ఒక ప్యాకేజీ ని ప్రకటిస్తామని శుక్రవారంనాడు తెలిపారు. ఆగస్టు 27 నుంచి అమెరికా అమలు చేస్తున్న 50 శాతం సుంకాల ప్రభావం పడిన పరిశ్రమలకు కేంద్ర ప్యాకేజీ సహాయకారిగా ఉంటుందని చెప్పారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ వస్తువులపై 25 శాతం విధించిన సుంకానికి అదనంగా ఇటీవల మరో 25 శాతం డ్యూటీ విధించారు. అది ప్రస్తుతం అమల్లోకి వచ్చింది. దుస్తులు, ఆభరణాలు, పాదరక్షల నుంచి కెమికల్స్ వరకూ 50 శాతం సుంకాలను భారత్ ఎదుర్కొంటోంది.

**క్లిష్ట పరిస్థితుల్లో అండగా ఉంటాం..**

క్లిష్ట పరిస్థితుల్లో ఎగుమతిదారులను విడిచిపెట్టేది లేదని, వారిని ఆదుకుంటామని నిర్మలా సీతారామన్ తెలిపారు. 'పరిశ్రమలు తమ సమస్యలను వివరించాయి. దీనిపై ప్రభుత్వం ఒక ఆలోచనతో ఉంది. 50 శాతం టారిఫ్ ఎదుర్కొంటున్న కంపెనీలకు త్వరలోనే దీనిని వర్తింపజేస్తాం' అని చెప్పారు. ప్రతిపాదిత ప్లాన్‌కు మంత్రివర్గ ఆమోదం అవసరమని చెప్పారు.

టారిఫ్‌లతో ఎదురవుతున్న లిక్విడిటీ సవాళ్లను పరిష్కరించేందుకు 'సమగ్ర ఎగుమతి మద్దతు వ్యూహాన్ని' కేంద్రం ఖరారు చేయనున్నట్టు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. కోవిడ్ సమయంలో తీసుకున్న లిక్విడిటీ రిలీఫ్ చర్యల తరహాలోనే మార్కెట్ డైవర్సిఫికేషన్, సప్లయ్ చైన్ ఇంటిగ్రేషన్ కోసం మధ్యతరహా, దీర్ఘకాలిక వ్యూహాలను ప్రభుత్వం అన్వేషిస్తున్నట్టు ఆ వర్గాలు పేర్కొన్నాయి.

## జీఎస్‌టీ రేట్లు తగ్గించడం ఎంతో మేలు

### కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని మెచ్చుకుంటున్న పారిశ్రామికవేత్తలు



న్యూఢిల్లీ: కేంద్రం జీఎస్‌టీ రేట్లు తగ్గించడాన్ని పారిశ్రామికవేత్తలు మెచ్చుకుంటున్నారు. భారత ఆర్థిక వ్యవస్థలో వినియోగం ఊపందుకుంటుందని అభిప్రాయపడుతున్నారు. ఈ నెల 22న ప్రారంభమయ్యే నవరాత్రి రోజున కొత్త జీఎస్‌టీ పన్ను విధానం అమల్లోకి రానుంది. ప్రస్తుతం 5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతం స్లాబ్‌లు ఉండగా, తాజాగా 12, 28 శాతం స్లాబ్‌లను ప్రభుత్వం తొలగించింది. 5శాతం, 18శాతం.. ఈ రెండు స్లాబ్‌లు మాత్రమే అమల్లో ఉంటాయి.

పారిశ్రామికవేత్తలు ఏమంటున్నారంటే?

"జీఎస్‌టీని సులభతరం చేయడంతో క్లాసిఫికేషన్‌కు సంబంధించిన వివాదాలు తగ్గుతాయి. కంప్లయన్స్ (రూల్స్ పాటించడం) మెరుగవుతుంది. ఇన్వర్టెడ్ డ్యూటీ స్ట్రక్చర్ సమస్యలు పరిష్కారమవుతాయి. రేట్లు తగ్గడంతో ప్రజలు డబ్బులు ఆదా చేయగలుగుతారు. దీంతో వినియోగం పెరుగుతుంది" అని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) అధ్యక్షుడు హర్షవర్ధన్ అగర్వాల్ అన్నారు. తుది ఉత్పత్తిపై కంటే రా మెటీరియల్స్‌పై ఎక్కువ జీఎస్‌టీ పడడాన్ని ఇన్వర్టెడ్ డ్యూటీ స్ట్రక్చర్ అంటారు. పాల ఉత్పత్తులు, మందులు, రోజువారీ వస్తువులపై జీఎస్‌టీ తగ్గడం, జీఎస్‌టీ ప్రాసెస్‌లో సంస్కరణలు, సంస్థల బలోపేతం.. ఇవన్నీ మధ్య తరగతి, వినియోగదారులు, పరిశ్రమలకు ప్రత్యక్షంగా లాభం చేకూరుస్తాయని కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) ఎకనామిక్ కౌన్సిల్ చైర్మన్ ఆర్. దినేష్ అభిప్రాయపడ్డారు.

ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ అధికారి రాజనీష్ కుమార్ ప్రకారం, పండుగ సీజన్ ముందు ఈ సంస్కరణలు అమలవడం వల్ల భారీగా వినియోగం పెరుగుతుంది. మార్కెట్‌లో ప్రొడక్ట్‌లు మరింతగా అందుబాటులోకి వస్తాయి. తాజా జీఎస్‌టీ సంస్కరణతో "వికసిత భారత్" లక్ష్యాలను చేరుకోవచ్చు. ఈ సంస్కరణలు కార్మిక ఆధారిత పరిశ్రమలకు మద్దతుగా నిలుస్తాయని ఫైనాన్షియల్ కంపెనీ ఇన్‌క్రెడ్ వెల్త్ సీఈఓ నితిన్ రావు అన్నారు. ఇటువంటి చర్యలు జీడీపీ వృద్ధికి గణనీయంగా దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. ఆర్‌బీఐ 50 బేసిస్ పాయింట్ల రేటు తగ్గింపు, తాజాగా జీఎస్‌టీని సులభతరం చేయడం వంటివి ఆర్థిక వృద్ధికి బలమైన ఊపునిస్తాయని ముత్తూట్ మైక్రోఫిన్ సీఈఓ సదాఫ్ సయీద్ అన్నారు. రేట్ల తగ్గింపుతో వినియోగం సహజంగా పెరుగుతుందని అంచనా వేశారు. "భారత ఆర్థిక చరిత్రలో జీఎస్‌టీ అత్యంత ముఖ్యమైన సంస్కరణ. తాజా మార్పులు ఆర్థిక వ్యవస్థను మరింత ముందుకు తీసుకెళ్తాయి" అని స్టాక్‌ఎక్స్ఛేంజ్ ఎన్ఎస్ఈ సీఈఓ ఆశిష్ కుమార్ చౌహాన్ అభిప్రాయపడ్డారు. "జీఎస్‌టీ 2.0 సంస్కరణలను స్వాగతిస్తున్నాను. ఇవి భారత ఆర్థిక వృద్ధికి పెద్ద ఊపునిస్తాయి. తాజా సంస్కరణలతో వినియోగదారులపై ధరల భారం తగ్గుతుంది. వ్యాపారాలు సులభంగా జీఎస్‌టీని ప్రాసెస్ చేయగలుగుతాయి. ద్రవ్యోల్బణ నియంత్రణలో ఉంటుంది. రిటైల్ రంగంలో వినియోగం పెరుగుతుంది. జీఎస్‌టీ అమలు మొదటి రోజు నుంచే పన్ను ప్రయోజనాలను వినియోగదారులకు రిలయన్స్ రిటైల్ అందిస్తుంది" – ముకేశ్ అంబానీ, రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ "ఈ రేట్ల తగ్గింపుతో వ్యవస్థలో డిమాండ్ పెరుగుతుంది. మాక్రో ఆర్థికవ్యవస్థ స్థిరంగా ఉంటుంది.

## 2025 యమహా ఆర్15 కొత్త కలర్స్‌లో విడుదల



యమహా మోటార్ ఇండియా తమ ప్రసిద్ధ ఆర్15 సిరీస్‌కి కొత్త కలర్ ఆప్షన్లను అందించింది.ఆర్15ఎం ఇప్పుడు మెటాలిక్ గ్రే షేడ్లో వస్తుండగా, ఆర్15 వెర్షన్ 4కి మెటాలిక్ బ్లాక్ మరియు ఫ్రెష్ గ్రాఫిక్స్‌తో రేసింగ్ బ్లూ కలర్ అందుబాటులోకి వచ్చింది.ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన మాట్టే పెర్ల్ వైట్ షేడ్ తొలిసారి భారతీయ మార్కెట్‌లో ఆర్15వి4లో పరిచయం అవుతోంది.ఆర్ 15ఎస్ కి కొత్త మాట్టే నలుపు ఫినిష్ మరియు వెర్మిలియన్ విండ్స్ తో స్టైలిష్ లుక్ వచ్చింది.ఈ మోడల్స్ కొత్త రంగులతో రూ. 1.67 లక్షల ప్రారంభ ధర వద్ద (ఎక్స్-షోరూమ్, ఢిల్లీ) లభించనున్నాయి.యువతలో అత్యంత ప్రజాదరణ పొందిన స్పోర్ట్స్‌బైక్‌గా ఆర్15 సిరీస్ ఇప్పటికీ అగ్రస్థానంలో ఉంది, 10 లక్షల యూనిట్లు తయారయ్యాయి.155సిసి లిక్విడ్-కూల్డ్ ఇంజిన్, డెల్టాబాక్స్ ఫ్రేమ్, ట్రాక్షన్ కంట్రోల్, క్విక్ షిఫ్టర్ వంటి ఫీచర్లతో పర్ఫార్మెన్స్‌లో లీడర్గా నిలుస్తోంది.పండుగ సీజన్‌లో కొనుగోలుదారులను ఆకట్టుకునేలా ఈ కొత్త వెర్షన్లు స్టైల్, విలువ, వేగాన్ని సమ్మిళితం చేస్తున్నాయి.ఈ అప్‌డేట్లు 'ది కాల్ ఆఫ్ ది బ్లూ' బ్రాండ్ క్యాంపెయిన్ భాగంగా తీసుకువచ్చారు.

## ఫెస్టివల్ సీజన్‌కు ముందే స్విగ్గీ గిఫ్టబుల్స్ ప్రారంభం




స్విగ్గీ తన కొత్త సేవ 'గిఫ్టబుల్స్' ను లాంచ్ చేసింది, ఇది వినియోగదారులకు 10,000కి పైగా క్యూరేట్ చేసిన గిఫ్ట్‌ల ఎంపికను అందిస్తుంది.కేక్స్, చాక్లెట్లు, పూలు, పర్ఫ్యూమ్స్, ఎలక్ట్రానిక్స్, టాయ్స్ లాంటి ఐటమ్స్‌ను ఒకే ఆర్డర్‌లో కలిపి 10%-%60 నిమిషాల్లో డెలివరీ చేయవచ్చు.ఏఐ ఆధారిత చాట్‌బాట్ త్వరలో ప్రారంభం కానుంది %-% ఇది మీరు చెప్పిన సందర్భం, రిలేషన్‌షిప్ లేదా వ్యక్తిత్వం ఆధారంగా గిఫ్ట్‌లను సజెస్ట్ చేస్తుంది.ఈ సేవ ప్రస్తుతం బెంగళూరులో లైవ్‌లో ఉండగా, త్వరలో ముంబై, ఢిల్లీ, ఇతర మెట్రో నగరాల్లో కూడా అందుబాటులోకి రానుంది.గిఫ్ట్‌లు ఏ సందర్భానికైనా ం పుట్టిన రోజు, ఆకస్మిక పార్టీ, హౌస్‌వార్మింగ్ ం వెంటనే సరిపోయేలా డిజైన్ చేయబడింది.వినియోగదారులు గిఫ్ట్‌ను తమకు లేదా నేరుగా రిసీవర్‌కి పంపించొచ్చు.గిఫ్ట్ ఎంపికలు అవసరం, సంబంధం లేదా క్యాటగిరీ ఆధారంగా సులభంగా బ్రౌజ్ చేయవచ్చు.స్విగ్గీ కో-ఫౌండర్ ఫణి కిషన్ మాట్లాడుతూ: "లాస్ట్ మినిట్ గిఫ్టింగ్ సమస్యకు ఇది సరైన పరిష్కారం," అని అన్నారు.ఇప్పుడు ఒక్క అప్లికేషన్‌తో, ఒక్క ఆర్డర్‌తో, మీరు మరిచిపోయిన బహుమతిని కూడా మధురమైన స్మృతిగా మార్చవచ్చు!

## ఆలియా భట్ లీవైస్ గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపిక




అంతర్జాతీయ డెనిమ్ బ్రాండ్ లీవైస్, ప్రముఖ బాలీవుడ్ నటిగా గుర్తింపు పొందిన ఆలియా భట్ను తన గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్గా ప్రకటించింది.ఈ భాగస్వామ్యం ద్వారా డెనిమ్ ఫ్యాషన్‌లో కొత్త అధ్యాయం మొదలవుతోంది.ప్రస్తుతం మహిళల ఫ్యాషన్‌లో వైడ్ లెగ్స్, లూజ్ ఫిట్స్, రిలాక్స్‌డ్ స్టైల్‌లు ప్రాముఖ్యం పొందుతున్న సమయంలో, లీవైస్ ఈ మార్పుకు నేతృత్వం వహిస్తోంది.ఆలియా మాట్లాడుతూ, "జీన్స్ అనేది కేవలం దుస్తి మాత్రమే కాదు, అది మన జీవితం భాగం," అని పేర్కొన్నారు.ఈ భాగస్వామ్యం ద్వారా లీవైస్ మహిళల కస్టమ్ ఫిట్ స్టైల్స్‌కి మరింత ట్రెండ్ ఫార్వర్డ్ దృష్టిని అందించనుంది.ఆలియా సహ బ్రాండ్, నూతన తరానికి అనుగుణంగా స్టైల్‌ని కొత్తగా నిర్వచించేందుకు సిద్ధమవుతున్నాయి.లీవైస్ ఎండీ హిరెన్ గోర్ తెలిపిన ప్రకారం, "ఆలియా సినిమాలు, ఫ్యాషన్ రంగాల్లో మాత్రమే కాదు, సంభాషణలకూ దారితీసే శక్తి ఉన్న వ్యక్తి."ఆమె సాంస్కృతిక ప్రభావం, స్టైల్ అథారిటీతో లీవైస్ మరింత ఆధునిక మరియు స్టైల్-సెంట్రిక్ బ్రాండ్‌గా నిలవనుంది.లీవైస్ తన క్లాసిక్ డెనిమ్ విలువలను కాపాడుతూ, కొత్త ఫిట్స్, స్టైల్స్‌తో వినూత్నతను కొనసాగించనుంది.

### ఆధునిక ఐడెంటిటీ భద్రతకు సైల్పాయింట్-హెచ్ఎస్ఎల్టెక్ భాగస్వామ్యం

SailPoint

కృత్రిమ మేధస్సు యుగంలో ఎంటర్ప్రైజ్ స్థాయిలో ఆధునిక ఐడెంటిటీ భద్రతను అందించేందుకు సైల్పాయింట్ మరియు హెచ్ఎస్ఎల్టెక్ భాగస్వామ్యం ప్రకటించాయి. సైల్పాయింట్ యొక్క ఏఐ ఆధారిత ఐడెంటిటీ ప్లాట్‌ఫామ్ "అట్లస్" మరియు హెచ్ఎస్ఎల్టెక్ యొక్క ఐఎఎమ్ అనుభవం కలిసివచ్చి పెద్ద సంస్థలకు సమర్థవంతమైన ఐడెంటిటీ నిర్వహణను అందించనున్నాయి. ఇది మల్టీక్లౌడ్, హైబ్రిడ్ మరియు ఏఐ పర్యావరణాల్లో జీవచక్ర యాక్సెస్ నియంత్రణను ఆటోమేట్ చేస్తుంది. హెచ్ఎస్ఎల్టెక్‌కు గ్లోబల్ డెలివరీ అడ్మిరల్ గుర్తింపు లభించింది, ఇది వారి నైపుణ్యాన్ని చాటుతుంది.

## యుకెబి ఎలక్ట్రానిక్స్ రూ. 800 కోట్లు ఐపో దాఖలు




యుకెబి ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, ఈ ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ సేవల కంపెనీ, రూ. 800 కోట్లు వరకు రీక్యోర్స్ చేయడానికి సెబికి డిఆర్‌హెచ్‌పి దాఖలు చేసింది. ఈ ఫండ్ రైజింగ్ ద్వారా కొత్త షేర్ల విడుదల (రూ. 400 కోట్లు) మరియు విక్రయదారుల షేర్ల ఆఫర్ (రూ. 400 కోట్లు) ఉంటాయి. సేకరించిన నిధులను రుణములు తిరిగి చెల్లించడానికీ, పరికరాలు కొనుగోలుకీ, మరియు సాధారణ కార్పొరేట్ అవసరాలకీ వినియోగిస్తారు. కంపెనీ భారతదేశంలో వివిధ రంగాలలో అనేక ఉత్పత్తులను తయారు చేస్తూ, 17 దేశాలకు ఉత్పత్తులు ఎగుమతి చేస్తుంది. షేర్లు బిఎస్ఇ, ఎన్ఎస్ఇలో లిస్ట్ అవుతాయి.

### సస్టైనబుల్ వర్క్‌స్పేస్‌లు వ్యాపార విజయానికి నూతన ప్రేరణ



కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ యొక్క ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ మరియు డెన్మార్క్ కన్ఫెడరేషన్ ఆఫ్ ఇండస్ట్రీ కలిసి చేసిన పరిశోధన ప్రకారం, సస్టైనబుల్ వర్క్‌స్పేస్‌లు (హరిత పనిముట్లు) ఉద్యోగుల శారీరక, మానసిక, సామాజిక ఆరోగ్యాన్ని మెరుగుపరిచి సంస్థల ఉత్పాదకత, లాభదాయకతను పెంచుతాయి. 'గ్రీన్ ఇండెక్స్' (ఐఇక్యూ ం కంఫర్ట్) 1% పెరిగితే, ఉద్యోగుల తేలిక, నిమగ్నత 2%-%3% పెరుగుతుందని ఫలితాలు చెబుతున్నాయి. వివిధ నగరాల్లో 1100 మంది ఉద్యోగులపై నిర్వహించిన అధ్యయనంలో ఈ సంబంధం స్పష్టమైంది. ఇండోర్ ఎన్విరాన్మెంటల్ క్వాలిటీ పెరిగితే ఉద్యోగి పని నైపుణ్యం, సంతృప్తి, నిబద్ధత మెరుగవుతాయి. ఈ అధ్యయనాన్ని బిజినెస్‌లు, పాలిసీమేకర్లు, ఆర్కిటెక్టులు, ఇన్వెస్టర్లు తమ నిర్ణయాల్లో వినియోగించుకోవాలి. అవగాహనతో కూడిన, సౌకర్యవంతమైన, సుస్థిరమైన వాతావరణాలు ఉద్యోగుల అభివృద్ధికి తోడ్పడతాయని నివేదిక స్పష్టం చేస్తోంది.

## ఆల్ టైం రికార్డుకి బంగారం ధరలు



బంగారం ధరలు రోజురోజుకు భారీగా పెరుగుతున్నాయి. దసరా పండగ ముందు బంగారం కొనుగోలు చేసే వాళ్లను ప్రస్తుత ధరలు బెంబేలెత్తిస్తున్నాయి. నిన్న లక్షా 6 వేల 860 ఉన్న బంగారం ధర.. ఇవాళ ఒక్క రోజే రూ. 790 పెరిగింది. దీంతో బంగారం ధర ఆల్ టైమ్ రికార్డ్ కు చేరింది. అటు సిల్వర్ కేజీ ధర రూ. లక్షా 37 వేలు ఉండగా.. వెయ్యి రూపాయలు తగ్గి రూ. లక్షా 36 వేలకు చేరింది. ప్రస్తుతం హైదరాబాద్ లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 760 పెరిగి రూ. లక్షా 7 వేల 620కి చేరింది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 700 పెరగడంతో రూ. 98 వేల 650కి చేరింది. 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 580 పెరిగి రూ. 80 వేల 720కి చేరింది.బంగారం ధరలు గత పది రోజులుగా భారీగా పెరుగుతున్నాయి. ఆగస్టు 27 న లక్షా 2 వేలు ఉన్న 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర సెప్టెంబర్ 5 నాటికి అంటే ఈ పది రోజుల్లోనే దాదాపు ఐదు వేలకు పైగా పెరిగింది. (నిన్న) ఒక్క రోజు తప్ప మిగతా రోజులు భారీగా పెరిగింది.

### హైదరాబాద్ - ఆమ్‌స్టర్‌డామ్ మధ్య కేఎల్ ఎం విమానాయాన సేవలు



హైదరాబాద్ హైదరాబాద్ ( మరియు ఆమ్‌స్టర్‌డామ్ షిపోల్ విమానాశ్రయం మధ్య తన నూతన డైరెక్ట్ విమానయాన సేవలను ప్రారంభిస్తున్నామని కెఎంఎల్ రాయల్ డచ్ ఎయిర్‌లైన్స్ సగర్వంగా ప్రకటించింది. ఇది భారతదేశంలో విమానయాన సంస్థకు నాల్గవ గేట్‌వేగా నిలుస్తోంది. హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి మొదటి విమానం కెఎల్ 874 సెప్టెంబరు 3, 2025న ఆమ్‌స్టర్‌డామ్ షిపోల్ విమానాశ్రయానికి బయలుదేరడంతో ఈ నూతన విమానయాన సేవలు అధికారికంగా ప్రారంభమయ్యాయి.బెంగళూరు, ఢిల్లీ మరియు ముంబయి నుంచి కంపెనీకి ఇప్పటికే నేరుగా విమానయాన సేవలు ఉండగా, భారతదేశం నుంచి హైదరాబాద్ 4వ గేట్‌వేగా మారింది.కేఎల్‌ఎం చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మార్టెన్ స్టీనెన్ మాట్లాడుతూ, "హైదరాబాద్ బలమైన ఆర్థిక వ్యవస్థతో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం. దీనితో ఫార్మాస్యూటికల్ పరిశ్రమలు, ప్రపంచ ఐటీ కంపెనీలు ఇక్కడ అనేకం వేళ్లూనుకున్నాయి. హైదరాబాద్, ఆమ్‌స్టర్‌డామ్ మధ్య ప్రత్యక్ష సంబంధాన్ని మా నెట్‌వర్క్‌కు జోడిస్తున్నందుకు మేము సంతోషిస్తున్నాము. ఆమ్‌స్టర్‌డామ్ షిపోల్ విమానాశ్రయం యూరప్‌లోని ప్రముఖ కేంద్రాలలో ఒకటి కాగా, కేఎల్‌ఎం తో ప్రపంచవ్యాప్తంగా 160కి పైగా గమ్యస్థానాలకు సేవలు అందిస్తోంది. ఈ కొత్త మార్గంతో, భారతదేశంలో వృద్ధి చెందుతున్న అంతర్జాతీయ కనెక్టివిటీకి, భారతదేశం మరియు మిగిలిన ప్రపంచం మధ్య సంబంధాలను బలోపేతం చేస్తున్నందుకు మేము గర్విస్తున్నాము. కేఎల్‌ఎం కు 70 ఏళ్లకు భారతదేశం ఒక ముఖ్యమైన గమ్యస్థానంగా ఉంది.



"సంకల్పమే విజయానికి బీజం.
డా. బి.ఆర్. అంబేద్కర్



"బలహీనతలను చూపడం కాదు, బలాన్ని చూపించడం మహిళాశక్తి లక్షణం."
ఇందిరా గాంధీ



"పరిస్థితులు మనం ఏం కావాలనుకుంటామో నిర్ణయించవు, మనమే మన పరిస్థితులను నిర్ణయిస్తాం."
జెఫ్ బెజోస్

# ఉపరాష్ట్రపతి ఎన్నికలలో మెజార్టీ కోసం ఫోకస్



● మరో మూడు రోజుల్లో ఉపరాష్ట్రపతి ఎన్నిక ● ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేసిన ఎన్నికల కమిషన్ ● ఎన్డీఏ అభ్యర్థికి గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నది సుస్పష్టం ● వీలైనన్నిఎక్కువ ఓట్లు తెచ్చుకుని ఇండియా కూటమికి చెక్ పెట్టేలా వ్యూహం ఆ పనిలో నిమగ్నమయిన మోడీ - షా ద్వయం ● సన్నిహిత పార్టీలందరితో మంతనాలు జరుపుతున్న కమలనాథులు ● మరోవైపు ఎన్డీఏకు షాక్ ఇచ్చేందుకు ఇండియా కూటమి ప్రయత్నాలు

న్యూఢిల్లీః ఉపరాష్ట్రపతి ఎన్నికకు అంతా సిద్ధమైంది. ఈ నెల 9న ఈ ఉప ఎన్నిక జరగనుంది. ఈ ఎన్నికల్లో అధికార ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్, ఇండియా కూటమి తరపున జస్టిస్ సుదర్శన్ రెడ్డి బరిలో ఉన్నారు. సంఖ్యాబలం పరంగా ఎన్డీఏ అభ్యర్థికి గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నప్పటికీ, తెలుగు వ్యక్తి, మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తిని బరిలోకి దింపడం ద్వారా ఇండియా కూటమి వ్యూహాత్మకంగా వ్యవహరించింది. దీంతో ఉపరాష్ట్రపతి ఎన్నిక ఆసక్తికరంగా మారింది.

**గెలుపు కోసం ఎన్డీఏ వ్యూహాలు :** ప్రస్తుతానికి ఎన్డీఏకు గెలుపునకు అవసరమైన సంఖ్యాబలం ఉన్నప్పటికీ, క్రాస్-ఓటింగ్ జరగకుండా, చెల్లని ఓట్లను నిరోధించడానికి ఎన్డీఏ జాగ్రత్తలు తీసుకుంటోంది. ప్రధానంగా ఈ ఎన్నికలో బీజేపీకి సొంతంగా పూర్తి మెజారిటీ లేకపోవడంతో ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలైన టీడీపీ, జేడీయూ, శివసేన, జేడీఎస్, అప్నాదళ్, ఎల్జేపీ వంటి పార్టీల మద్దతు తప్పనిసరిగా మారింది.

**ఎన్డీఏ కీలక చర్యలు:** ఓటింగ్ ప్రక్రియపై శిక్షణ: సెప్టెంబర్ 6-8 వరకు ఎన్డీఏ ఎంపీలకు ఓటింగ్ ప్రక్రియపై శిక్షణా శిబిరాలు నిర్వహించనున్నారు. బ్యాలెట్ను సరిగ్గా ఎలా మార్క్ చేయాలి, ఎన్నికల అధికారి ఇచ్చిన పెన్నునే ఎలా ఉపయోగించాలి, బ్యాలెట్ను సరిగ్గా మడతపెట్టడం వంటి విషయాలను వారికి వివరిస్తారు. ఎన్డీఏ ఎంపీలందరూ తప్పకుండా ఓటు వేసేలా చూసేందుకు కేంద్ర మంత్రులు, ఎంపీలను రాష్ట్రాల వారీగా నియమించారు. గెలుపునకు అవసరమైన 391 ఓట్ల కంటే ఎక్కువ, అంటే 436 ఓట్లు తమకు వచ్చే అవకాశం ఉందని ఎన్డీఏ అంచనా వేస్తోంది. వైసీపీ ఇప్పటికే మద్దతు ప్రకటించగా, తటస్థ పార్టీలైన బిజూ జనతాదళ్ (బీజేడీ), బీఆర్ఎస్ మద్దతు కోసం కూడా ఎన్డీఏ ప్రయత్నిస్తోంది.

**ఇండియా కూటమి ప్రయత్నాలు :** సంఖ్యాబలం లేనప్పటికీ ఇండియా కూటమి తమ అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి గెలుపు కోసం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. సుదర్శన్ రెడ్డి ఇప్పటికే పార్లమెంటు ఉభయ సభల ఎంపీలకు లేఖ రాశారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ కోసం తమ అంతరాత్మ ప్రబోధానికి అనుగుణంగా ఓటు వేయాలని ఆయన కోరారు. ఆయన ఢిల్లీ, తమిళనాడు, మహారాష్ట్ర, తెలంగాణ, జార?ండ్, ఉత్తరప్రదేశ్లలో పర్యటించి ఇండియా కూటమి పార్టీల మద్దతు కోరారు. చాలా విపక్ష పార్టీల అధినేతలు తమ మద్దతు ఆయనకేనని ప్రకటించాయి. ఈ ఎన్నికలో మొత్తం 782 మంది ఎంపీలు ఓటు వేయడానికి అర్హులు. పూర్తి ఓటింగ్ జరిగితే గెలుపునకు కనీసం 392 ఓట్లు అవసరం. ఈ నేపథ్యంలో ఇరు కూటములు తమ అభ్యర్థి గెలుపు కోసం తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ప్రధాని మోదీ కూడా సెప్టెంబర్ 8న ఢిల్లీలో ఎన్డీఏ ఎంపీలకు విందు ఇవ్వనున్నారు. ఈ ఎన్నికలు భారత రాజకీయాల్లో కీలక ఘట్టంగా మారనున్నాయి.

# ఇండియా, రష్యాలను చైనాకు కోల్పోయాం

## వారి బంధం చాలా కాలం ఉంటుంది



ట్రంప్ నిర్ణయాలు వ్యూహాత్మక తప్పిదమని రక్షణ నిపుణుల ఆందోళన వాషింగ్టన్ః చైనా చేతిలో భారత్, రష్యాలు ఓడిపోయాయని ట్రంప్ అన్నారు: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ జె. ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్ఫాం ట్రూత్ సోషల్లో ఒక సంచలనాత్మక పోస్ట్ చేశారు. "మనం భారత్, రష్యాలను అత్యంత లోతైన, చీకటి చైనాకు కోల్పోయినట్లుగా మారింది. వారు దీర్ఘకాలిక, సమృద్ధివంతమైన భవిష్యత్తును కలిగి ఉండాలని కోరుకుంటున్నాను!" అని ఆయన రాశారు.

**ట్రంప్ పోస్టులో వ్యంగ్యం ఉందా.. నిరాశ ఉందా ?**
ట్రంప్ తన పోస్ట్లో భారత ప్రధాని నరేంద్ర మోదీ , చైనా అధ్యక్షుడు షీ జిన్పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ల ఫోటోను షేర్ చేశారు. ఈ ఫోటో ఇటీవల బీజింగ్లో జరిగిన షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్సీఓ) సమ్మిట్లో పాల్గొన్నారు. ఈ సమ్మిట్లో మూడు దేశాల నాయకులు ఒకే వేదికపై తమ దేశాల హకారాన్ని చర్చించారు. ట్రంప్ వ్యంగ్యంగా ఈ ట్వీట్ చేశారు. అయినా అమెరికా విదేశాంగ విధానాల వైఫల్యాన్ని సూచిస్తున్నాయని ఎక్కువ మంది ఉన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ట్రూత్ సోషల్లో ఇలా రాశారు, "మనం భారతదేశం మరియు రష్యాలను అత్యంత లోతైన, చీకటి చైనా చేతిలో కోల్పోయినట్లు కనిపిస్తోంది. వారికి కలిసి సుదీర్ఘమైన మరియు సంపన్నమైన భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నాను!" అని అన్నారాయన

**అందర్నీ టారిఫ్ల పేరుతో బెదిరిస్తున్న ట్రంప్ :** రష్యా నుంచి భారత్ ఆయిల్ కొనుగోలు చేస్తోందంటూ పెద్ద ఎత్తున సంకాలు విధించారు. దీంతో భారత్ అమెరికాకు దూరమవుతూ వస్తోంది. అదే సమయంలో చైనాకు దగ్గరవుతోంది. బ్రిక్స్ దేశాలు బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, సౌత్ ఆఫ్రికా.. డాలర్ ఆధిపత్యాన్ని గండికొట్టడానికి ప్రయత్నిస్తున్నాయని ట్రంప్ అనుమానిస్తున్నారు. ఆ దేశాల కూటమి విస్తరణ , ఎస్సీఓ వంటి సంస్థలు చైనా నాయకత్వంలో బలపడుతున్నాయి. ఇది అమెరికా-కేంద్రీకృత ప్రపంచ వ్యవస్థకు సవాలుగా మారుతోంది. ప్రభావం తగ్గుతోందని.. అమెరికా అధ్యక్షుడి వ్యాఖ్యల ద్వారా స్పష్టమవుతోందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

**చైనాను డార్కెస్ట్ గా అభివర్ణించడంతో ట్రంప్ తీరు స్పష్టం :** చైనాను 'డార్కెస్ట్' చిత్రీకరిస్తూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు వ్యూహాత్మకంగానే మేరకు. ప్రస్తుతం భారత్, రష్యా, చైనా ప్రభుత్వాల నుంచి అధికారిక స్పందనలు రాలేదు. కొందరు ట్రంప్ వ్యాఖ్యలను వ్యంగ్యంగా చూస్తుండగా, మరికొందరు భౌగోళిక రాజకీయాల్లో మార్పులను గుర్తు చేస్తున్నారు. ఈ వ్యాఖ్యలు అమెరికా-భారత సంబంధాలపై ప్రభావం చూపకపోవచ్చని, కానీ చైనా ఎదుర్కోవడంలో అమెరికా సవాళ్లను హైలెట్ చేస్తున్నదని విశఅలేషిస్తున్నారు. ట్రంప్ వ్యాఖ్యలు ప్రపంచ రాజకీయాల్లో మారుతున్న డైనమిక్స్ను సూచిస్తున్నాయి. చైనా ఆధిపత్యం పెరుగుతున్న తరుణంలో అమెరికా తన మిత్రులను నిలబెట్టుకోవడంలో సవాళ్లు ఎదుర్కొంటోంది. ఈ ఘటనలో అనేక మార్పులకు కారణం.

# చైనాతో సరిహద్దు సమస్యే అతిపెద్ద సవాలు



● సామాజిక, రాజకీయ లేదా ఆర్థిక అంశాంతి ఎదుర్కొంటున్న పొరుగు దేశాలు ● వార్ డొమైన్స్లో మార్పులు చోటుచేసుకోవడం ఆందోళన కరం ● ఇప్పుడు సైబర్,అంతరిక్షం కూడా ఉండటంతో దిగజారుతున్న పరిస్తితులు ● చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్

న్యూఢిల్లీ: చైనాతో సరిహద్దు వివాదమే భారత్ ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాల్ అని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్ అన్నారు. పాకిస్థాన్ సాగిస్తున్న పరోక్ష యుద్ధం రెండవ ప్రధాన సవాలుగా అభివర్ణించారు. ఒక దేశం ముందుండే సవాళు క్షణికమైనవి కావని, వివిధ రూపాల్లో ఉంటాయని అన్నారు. ఉత్తరప్రదేశ్లోని గోరఖ్పూర్లో జరిగిన ఒక కార్యక్రమంలో సీడీఎస్ ఈ వ్యాఖ్యలు చేశారు.'చైనాతో సరిహద్దు వివాదం భారతదేశానికి అతిపెద్ద సవాలని నేను భావిస్తున్నాను. అది అలాగే కొనసాగుతుంది. భారత్పై పాక్ సాగిస్తున్న పరోక్ష యుద్ధం రెండో ప్రధాన సవాలు' అని సీడీఎస్ అన్నారు. ప్రాంతీయ అస్థిరత కూడా ఆందోళన కలిగిస్తోందని చెప్పారు. భారత్కు పొరుగున ఉన్న దేశాలు సామాజిక, రాజకీయ లేదా ఆర్థిక అంశాంతిని ఎదుర్కొంటున్నాయని అన్నారు. వార్ డొమైన్స్లో మార్పులు చోటుచేసుకోవడం మరో ఆందోళన కలిగించే అంశమని, అందులో ఇప్పుడు సైబర్, అంతరిక్షం కూడా ఉన్నాయని చెప్పారు.

**అణ్వాయుధ శక్తులు :** 'మన ప్రత్యర్థులు ఇద్దరూ అణుశక్తి దేశాలు. వారిపై మనం ఏ తరహా ఆపరేషన్లు జరపాలో నిర్ణయించుకోవడం ఎల్లప్పుడూ ఒక సవాలుగానే ఉంటుంది' అని సీడీఎస్ తెలిపారు. ఆపరేషన్ సిందూర్లో ప్రణాళికలు వేయడం, లక్ష్యాలను ఎంచుకునే విషయంలో సాయుధ బలగాలకు సంపూర్ణ స్వేచ్ఛ ఇచ్చారని చెప్పారు. ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకోవడం ఆపరేషన్ సిందూర్ ఉద్దేశం కాదని, దేశ సహనానికి ఎరుపుగీత గీయడమని అన్నారు. ఆపరేషన్ సిందూర్ అనేది సైబర్ వార్ఫేర్తో సహా మల్టీ డొమైన్ ఆపరేషన్ అని, మిలటరీ విభాగాల మధ్య సమన్వయం చేసుకోవడం, జాయింట్ మొబిలైజేషన్ దీనిలో కీలకమైన అంశమని వివరించారు.

# పాకిస్థాన్‌కు ఊహించని షాకిచ్చిన చైనా!

● చైనా, పాకిస్తాన్ ఎకనామిక్ కారిడార్ ప్రాజెక్ట్‌లో వెనకడుగు ● బీజింగ్ పర్యటనలో కొత్త నిధులు సేకరించడంలో పాకిస్థాన్ ప్రధాని విఫలం ● అమెరికాతో పాకిస్తాన్‌కు మెరుగైన సంబంధాలు కూడా కారణం ● భారత్- చైనా -రష్యా సాన్నిహిత్యం వంటి అంశాలు ఈ నిర్ణయానికి కారణం.





న్యూఢిల్లీః ఇటీవలె ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడితో సమావేశం అయ్యారు. భారత్, చైనా, రష్యా దోస్తీతో అమెరికా ఒక్కసారిగా ఉలిక్కిపడింది. అయితే చైనాతో భారత్ స్నేహం అమెరికాకు కాదు.. మన శత్రు దేశం పాకిస్థాన్కు కూడా ఊహించని షాకిచ్చింది. పాకిస్తాన్కు చెందిన అత్యంత ప్రతిష్టాత్మకమైన చైనా-పాకిస్తాన్ ఎకనామిక్ కారిడార్ ప్రాజెక్ట్, మెయిన్ లైన్-1 రైల్వే అప్గ్రేడ్ నుండి చైనా వైదొలిగింది . పాకిస్తాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ ఇటీవల బీజింగ్ పర్యటన తర్వాత చైనా ఈ నిర్ణయం తీసుకుంది. అక్కడ ఆయన చైనా-పాకిస్తాన్ ఎకనామిక్ కారిడార్ ఫేజ్-2 కింద కొత్త నిధులు లేదా ప్రధాన ప్రాజెక్టులను పొందడంలో విఫలమయ్యారు. బదులుగా ఆయన 8.5 బిలియన్ డాలర్ల విలువైన అవగాహన ఒప్పందాలతో తిరిగి వచ్చారు. ప్రధానంగా వ్యవసాయం, ఎలక్ట్రిక్ వాహనాలు, సౌరశక్తి, ఆరోగ్యం, ఉక్కులో ప్రధాన పెట్టుబడులు లేవు.అదే సమయంలో వాషింగ్టన్తో ఇస్లామాబాద్ సంబంధాలు వేడెక్కడం, టియాంజిన్లో జరిగిన షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశం తర్వాత చైనా, రష్యాతో భారత్కు పెరుగుతున్న సాన్నిహిత్యం, బీజింగ్ విడిపోవడానికి సంక్లిష్టమైన భౌగోళిక రాజకీయ నేపథ్యాన్ని జోడించాయి.

**చైనా-పాకిస్తాన్ ఎకనామిక్ కారిడార్ ప్రాజెక్ట్ అంటే ఏమిటి?**
చైనా-పాకిస్తాన్ ఎకనామిక్ కారిడార్ అనేది చైనా వాయువ్య జిన్జియాంగ్ ప్రాంతాన్ని పాకిస్తాన్ అరేబియా సముద్ర ఓడరేవు గ్వాదర్తో రోడ్లు, రైల్వేలు, పైప్లైన్లు, ఇంధన ప్రాజెక్టుల నెట్వర్క్ ద్వారా అనుసంధానించే లక్ష్యంతో ఉన్న ఒక ప్రధాన మౌలిక సదుపాయాల ప్రాజెక్ట్.
చైనా-పాకిస్తాన్ ఎకనామిక్ కారిడార్ సుమారు 3,000 కి.మీ. విస్తరించి ఉంది. చైనా బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ లో కీలకమైన భాగంగా ఉంది.ఈ కారిడార్ దక్షిణాసియా, మధ్య ఆసియా, మధ్యప్రాచ్యం, ఆఫ్రికాలను అనుసంధానించడం ద్వారా ప్రాంతీయ కనెక్టివిటీని మెరుగుపరుస్తుందని భావిస్తున్నారు. ఇది చైనా, పాకిస్తాన్ మధ్య వాణిజ్యాన్ని పెంచడం, చైనా ఇంధన దిగుమతులను సులభతరం చేయడం, ఆర్థిక వృద్ధిని పెంపొందించడం, పెట్టుబడులు 60 బిలియన్ డాలర్లకు మించి ఉంటాయని అంచనా.

# భారత్‌లో ఫస్ట్ టెస్లా కార్ విడుదల





● వై' మోడల్ ఎలక్ట్రిక్ కారును కొన్న మహారాష్ట్ర మంత్రి ● తన మనవడికి గిఫ్ట్ ఇచ్చిన రవాణా శాఖ మంత్రి ప్రతాప్ సర్నాయక్

న్యూఢిల్లీః అపర కుబేరుడు ఎలాన్ మస్క్కు చెందిన టెస్లా, భారత్లో తన మొదటికారును శుక్రవారం డెలివరీ చేసింది. పూర్తి తెలుపు రంగులో ఉన్న ఈ 'వై'(%%) మోడల్ ఎలక్ట్రిక్ కారు మహారాష్ట్ర రవాణా శాఖ మంత్రి ప్రతాప్ సర్నాయక్ కొనుగోలు చేశారు. ఆయన ఈ కారును తన మనవడికి కానుకగా ఇవ్వనున్నట్లు తెలిపారు. టెస్లా జులై 15న ముంబయిలోని బీకేసీలో తన మొదటి షోరూంను ప్రారంభించింది. ఇప్పటి వరకు 600 బుకింగ్స్ జరిగినట్లు తెలుస్తోంది. అయితే మొదటి కారును మహారాష్ట్ర మంత్రి ప్రతాప్ కొనుగోలు చేశారు. దీనితో సెప్టెంబర్ 5న ముంబయిలోని టెస్లా ఎక్స్పీరియెన్స్ సెంటర్ ప్రతినిధులు మంత్రి ప్రతాప్కు ఆ కారును డెలివరీ చేసి, తాళాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.దేశంలో తొలి టెస్లా కారును కొన్నందుకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. తను ఈ కారు కొనుగోలు కోసం ఎలాంటి డిస్కౌంట్ తీసుకోలేదనీ పూర్తి మొత్తం చెల్లించినట్లు చెప్పారు. దీనిని తన మనవడికి కానుకగా ఇస్తున్నాననీ ఇందులో కూర్చొని స్కూల్కు వెళ్లి, అందరికీ పర్యావరణ అనుకూల వాహనాల గురించి సందేశాన్ని ఇస్తానని ఎందుకంటే, పర్యావరణ హితమైన వాహనాలను అందుబాటులోకి తెచ్చేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందనీ అన్నారు.విద్యుత్ వాహనాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతోనే తను ఈ వాహనాన్ని కొనుగోలు చేశాననీ రానున్న 10 ఏళ్లలో మరిన్ని ఈవీలు రోడ్లపైకి రావాలని మంత్రి ప్రతాప్ చెప్పారు. తమ ప్రభుత్వం కూడా వీలైనంత వరకు పర్యావరణ అనుకూల కార్లను ప్రోత్సహించడానికి కృషి చేస్తోందనీ రాష్ట్ర ప్రభుత్వం అన్ని టోల్ బూత్ల వద్ద ఈవీ వాహనాలకు డిస్కౌంట్లు ఇస్తోందనీ అన్నారు. అలాగే ఆటోమొబైల్ కంపెనీలు కూడా వినియోగదారులకు ప్రతి చోట ఛార్జింగ్ సౌకర్యాలను అందించడానికి ప్రయత్నిస్తున్నాయనీ తెలిపారు.

# బెంజ్‌కు.. హవాయి చెప్పులకు ఒకే జీఎస్టీ వేయలేం

● మన దేశ ఆర్థిక వ్యవస్థ వైవిధ్యభరితం ● తాజా సంస్కరణలపై మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : మన దేశ ఆర్థిక వ్యవస్థ వైవిధ్యభరితమైనదని, ఇలాంటి సమయంలో ఒకే పన్ను విధానాన్ని తీసుకురావడం అసాధ్యమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అభిప్రాయపడ్డారు. వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) స్వరూపంలో కేంద్రం తీసుకొచ్చిన సంస్కరణల పై ఆమె మాట్లాడారు. సామాన్యులపై పన్ను భారం తగ్గించేందుకే జీఎస్టీ విధానంలో ఈ సవరణలు చేసినట్లు తెలిపారు. జాతీయ మీడియా సంస్థ 'ఇండియాటుడే'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో నిర్మలమ్మ ఈ వ్యాఖ్యలు చేశారు."వన్ నేషన్- వన్ ట్యాక్స్ మంచి ఆలోచనే కానీ.. ఆచరణలో అది సాధ్యం కాదు. అభివృద్ధిలో వైవిధ్యాలు ఉన్నప్పుడు ఏకరూప జీఎస్టీ రేటును అమలు చేయడం అన్యాయమవుతుంది. మెర్సిడెస్ బెంజ్ కారు, హవాయి చెప్పులకు ఒకే పన్ను రేటు విధించగలమా? ప్రస్తుతం మన దేశ ఆర్థిక వ్యవస్థ వైవిధ్యభరితంగా ఉంది. అభివృద్ధి చెందిన రంగాలు అధిక పన్నులను కట్టగలుగుతాయి. అభివృద్ధి చెందని రంగాలకు అది భారమవుతుంది. ఒకవేళ భారత్ అన్ని రంగాల్లో సంపూర్ణంగా అభివృద్ధి చెందితే అప్పుడు ఒకే పన్ను విధానం సాధ్యమవుతుంది" అని నిర్మలా సీతారామన్ వెల్లడించారు.

**గబ్బర్ సింగ్ ట్యాక్స్ అన్నవ్రారే :** ఈ సందర్భంగా విపక్ష కాంగ్రెస్ పార్టీపై ఆర్థిక మంత్రి విమర్శలు గుప్పించారు. "ఒకప్పుడు జీఎస్టీని గబ్బర్ సింగ్ ట్యాక్స్ అంటూ ఎగతాళి చేసిన వారే.. ఇప్పుడు పన్ను సంస్కరణలు చేయగానే క్రెడిట్ తీసుకునేందుకు ఆరాటపడుతున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో 91శాతం వరకు ఆదాయపు పన్ను విధించిన రోజులు ఉన్నాయి" అని దుయ్యబట్టారు.జీఎస్టీలో సంస్కరణ వల్ల రాష్ట్రాలతో పాటు కేంద్రానికి కూడా ఆదాయంలో కొంత కోత ఉంటుందని నిర్మలమ్మ తెలిపారు. తమ ప్రభుత్వానికి పౌరుల అవసరాలే ప్రథమ ప్రాధాన్యమని, ఆ తర్వాతే ఆదాయం గురించి ఆలోచిస్తామని పేర్కొన్నారు. టారిఫ్ల వల్ల ఎగుమతిదారులకు ఎదురయ్యే సమస్యల పరిష్కారంపైనా కేంద్రం దృష్టిపెట్టినట్లు తెలిపారు. ప్రస్తుతానికి పెట్రోల్, డీజిల్ను జీఎస్టీ పరిధిలోకి తీసుకొచ్చే ప్రతిపాదనేదీ లేదని మరోసారి స్పష్టం చేశారు.

# ఉక్రెయిన్‌కు సహకరించారో జాగ్రత్త

● ఆ దేశాలను లక్ష్యం చేసుకుంటాం ● రష్యా అధ్యక్షుడు పుతిన్ హెచ్చరికలు



మాస్కో : ఉక్రెయిన్కు మద్దతుగా ఆ దేశంలో తమ దళాలను మోహరించే ఏ దేశాలనైనా తమ సైన్యం లక్ష్యంగా చేసుకుంటుందని రష్యా అధ్యక్షుడు పుతిన్ హెచ్చరించారు. ఉక్రెయిన్తో యుద్ధం జరుగుతున్న సమయంలో తమకు వ్యతిరేకంగా నిలిచే దేశాలను చట్టబద్ధమైన లక్ష్యాలుగా చేసుకునే అధికారం తమకు ఉంటుందన్నారు. ఇటువంటి బలగాల మోహరింపు దీర్ఘకాలిక శాంతికి అనుకూలంగా ఉండదని అభిప్రాయం వ్యక్తం చేశారు. పశ్చిమ దేశాలతో ఉక్రెయిన్కు ఉన్న సన్నిహిత సైనిక సంబంధాలు ఇరుదేశాల మధ్య సంఘర్షణకు మూలకారణాలని వ్యాఖ్యానించారు.ఇరుదేశాల మధ్య శాంతిచర్చలు ఫలించి యుద్ధం ఆగిపోతే, ఉక్రెయిన్కు మద్దతుగా ఆ దేశంలో ఇతర దళాలను మోహరించాల్సిన అవసరం ఏముంటుందని పుతిన్ ప్రశ్నించారు. దీర్ఘకాలిక శాంతికి దారితీసే నిర్ణయాలు తీసుకుంటే.. అసలు ఉక్రెయిన్లో ఇతర దళాలు మోహరించాల్సిన అవసరమే ఉండదన్నారు. తాము చేసుకున్న ఒప్పందానికి రష్యా కట్టుబడి ఉంటుందని తెలిపారు. 26 ఐరోపా దేశాల నేతలు పారిస్లో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ తో సమావేశమైన నేపథ్యంలో పుతిన్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

**ఉక్రెయిన్ భద్రతకు హామీగా ఉంటాం :** గురువారం పారిస్లో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ తో సమావేశమైన ఐరోపా నేతలు కీవ్కు కావాల్సిన భద్రతా హామీల గురించి చర్చించారు. అమెరికా తరఫున ఈ భేటీలో ఆ దేశ ప్రత్యేక రాయబారి విట్కాఫ్ పాల్గొన్నారు. సమావేశానికి ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా మెక్రాన్ మాట్లాడుతూ.. ఉక్రెయిన్ భద్రతకు ఐరోపా హామీగా ఉంటుందని పేర్కొన్నారు. అయితే వివరాలను వెల్లడించలేదు. శాంతిచర్చలు ఫలించి యుద్ధం ఆగిపోతే, ఉక్రెయిన్కు మద్దతుగా ఆ దేశంలో తమ దళాలను మోహరించడానికి 26 ఐరోపా దేశాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఉక్రెయిన్కు సుదీర్ఘ శ్రేణి క్షిపణులను సరఫరా చేయాలని ఐరోపా కూటమి నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

# ఆస్ట్రేలియాలో రెచ్చిపోతున్న రేసిజం

● ఇండియన్సే టార్గెట్‌గా దాడులు ● విపరీతమైన ద్వేషంతో ఇతర దేశస్థులపై ఆగ్రహావేశాలు ● ఇమ్మిగ్రెంట్స్‌గో బ్యాక్ అంటూ ర్యాలీలు ● భయంతో బతుకుతున్న విదేశీయులు





న్యూఢిల్లీః ఆస్ట్రేలియాలో రేసిజం మొదలైంది. విపరీతమైన ద్వేషంతో ఇండియన్స్, ఇతర దేశస్థులపై దాడులు నిర్వహిస్తున్నారు. ఇమ్మిగ్రెంట్స్ గో బ్యాక్ అంటూ ర్యాలీలు చేపడుతున్నారు ఆస్ట్రేలియన్లు. స్కూళ్లో చదివే వాళ్లపైన, ఆఫీసుల్లో, కార్మికులపై వివక్ష చూపిస్తున్నారు. దీంతో ఆస్ట్రేలియా వీధులన్నీ యుద్ధ వాతావరణాన్ని తలపిస్తున్నాయి. దీంతో ఎప్పుడు ఎవరు దాడిచేస్తారోనని భయంతో బతుకుతున్నారు విదేశీయులు.ఆస్ట్రేలియాలో మాస్ ఇమ్మిగ్రేషన్ ఆపేయాలని స్థానికులు ఆందోళన బాట పట్టారు. మార్చ్ ఫర్ ఆస్ట్రేలియా.. పేరుతో మొదలైన ర్యాలీలు కార్చిచ్చులా దేశమంతా అంటుకున్నాయి. ర్యాలీల సందర్భంగా విదేశీయులపై దారుణంగా దాడులకు తెగబడుతున్నారు. సిడ్నీ మారథాన్ లో 35వేల మంది రన్నర్స్ పాల్గొన్నారు. అనంతరం సిటీలో ఉన్న ఒపెరా హౌస్ ను చుట్టుముట్టారు. ఈ ర్యాలీలో వేల మందికి పైగా పాల్గొని.. అక్కడ యుద్ధ వాతావరణాన్ని సృష్టించారు.ఆగస్టు 31 ఆదివారం సిడ్నీలో మొదలైన ర్యాలీలు దేశవ్యాప్తంగా విస్తరించాయి. సిడ్నితో పాటు ఇతర రాష్ట్రాల రాజధానులు, పట్టణాలు, గ్రామాలు రేసిజంతో అట్టుడికిపోయాయి. మాస్ ఇమ్మిగ్రేషన్ మా కమ్యూనిటీస్ ఏకతాటిపైకి తీసుకొచ్చాయన్నారు నిరసనకారులు. ప్రభుత్వం విదేశీయులను వెనక్కి పంపే ధైర్యం చేయలేరని తెలిపారు. కానీ తామే ఆ పని చేస్తున్నామని ప్రకటించారు. తమ సంప్రదాయాలు, సంస్కృతి, విద్య, ఉద్యోగాలు కాపాడుకునేందుకు ఎంతవరకైనా పోరాడతామని చెప్పుకొచ్చారు. ముఖ్యంగా ఇండియన్స్ తమ ఉపాధిపై దెబ్బకొడున్నాయని ఆరోపించారు.

# సమాజాన్ని మార్చేది సానుకూల మనస్తత్వమే

● టెడ్ ఎక్స్ వేదికపై మాట్లాడి చరిత్ర సృష్టించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి ● బీసీ మహిళా ఎమ్మెల్యేకు దక్కిన అరుదైన అవకాశం ● వేదిక నుంచి మాట్లాడిన తొలి ఆంధ్ర మహిళ



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి మరోసారి తన ప్రత్యేకతను చాటుకున్నారు. హైదరాబాదులోని సింబియోసిస్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీలో జరిగిన ప్రతిష్టాత్మక టెడ్ ఎక్స్ కార్యక్రమంలో ప్రసంగించి చరిత్ర సృష్టించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఈ వేదికపై మాట్లాడిన తొలి రాజకీయ నాయకురాలిగా నిలిచారు.సానుకూల మనస్తత్వం సమాజాన్ని మార్చగలదు. సమస్యలను దాటుకొని ముందుకు సాగేందుకు ప్రతి ఒక్కరి లోపలే శక్తి ఉంది" అని గళ్ళా మాధవి తన ప్రసంగంలో స్పష్టం చేశారు. నేటి యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే లక్ష్యంగా, స్ఫూర్తినిచ్చేలా ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రసంగించారు.సమాజంలో మార్పు తీసుకురావడానికి రాజకీయాలు శక్తివంతమైన సాధనం అని, మహిళలు మరింతగా రాజకీయాల్లోకి రావాలని ఆమె పిలుపునిచ్చారు. "సమాజాన్ని సమగ్రంగా, సమానత్వంతో ముందుకు తీసుకెళ్లడం మన అందరి బాధ్యత అని , మార్పు మనలో నుంచే మొదలవ్వాలి" అంటూ ప్రేక్షకులను ఉత్సాహపరిచారు.ఈ ప్రసంగం టెడ్ ఎక్స్ నిర్వాహకులు, విద్యార్థులు, పాల్గొన్న ప్రతిభావంతులను ఆకట్టుకుంది. రాజకీయ నాయకురాలిగా మాత్రమే కాకుండా, ఒక మోటివేషనల్ స్పీకర్ గా గళ్ళా మాధవి తన ముద్ర వేసిన ఈ సందర్భం గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి గర్వకారణంగా నిలిచారు.

# ముంబయిలో గణేశ్ నిమజ్జనంకు భారీ ఏర్పాట్లు

## 21వేల మంది పోలీసుల గస్తీ.. 10వేల సీసీటీవీలతో నిఘా!



ముంబయి: గణేశ్ నిమజ్జనానికి ముంబయి పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ వేడుకను సజావుగా, ప్రశాంతంగా పూర్తి చేసేందుకు ముంబయి నగర వ్యాప్తంగా 21వేల మంది పోలీసులను మోహరించనున్నారు. దీంతో పాటు అదనంగా డ్రోన్లు, ఏఐ సాంకేతికతను వినియోగించనున్నారు. శనివారం నిమజ్జన కార్యక్రమం నేపథ్యంలో మొత్తంగా 12మంది అదనపు పోలీస్ కమిషనర్లు, 40మంది డీసీపీలు, 61మంది ఏసీపీలతో పాటు 3వేల మంది ఆఫీసర్లు, 18వేల మంది పోలీసు సిబ్బందిని మోహరించనున్నట్లు ఉన్నతాధికారులు వెల్లడించారు. మరోవైపు, ట్రాఫిక్ సంబంధిత అప్డేట్స్, రూట్, రియల్టైమ్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ను పర్యవేక్షించేందుకు ఈ ఏడాది తొలిసారిగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను వినియోగిస్తున్నట్లు తెలిపారు.



"నీవు రాయలేని పదాలను పలుకుతున్నాడే కవి."
- శ్రీ శ్రీ



"ప్రతీ సమస్యకు ఒక పరిష్కారం ఉంటుంది. కేవలం దాన్ని కనుగొనాలి."
- సుధా మూర్తి



"నిన్ను నీవు మించిపోయే ప్రతిసారీ, నీవే విజేతవవు."
- సందీప్ మహేశ్వరి

# సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో రద్దీ తగ్గించేందుకు దక్షిణ మధ్య రైల్వే సన్నద్ధం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గణేష్ నిమజ్జనం తో పాటు రానున్న పండుగల సీజన్ నేపథ్యంలో ప్రయాణికుల రద్దీని పక్కాగా నిర్వహించేందుకు దక్షిణ మధ్య రైల్వే సన్నద్ధమవుతోంది. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే సమగ్ర ప్రణాళికను రూపొందిస్తోంది. . గడచిన సంవత్సరాల కాలానికి అనుగుణంగా హైదరాబాద్ జంట నగర ప్రాంతంలోని వివిధ స్టేషన్ల నుండి గోవా, పూణే, తిరుమల తదితర ప్రసిద్ధ గమ్యస్థానాలకు అదనపు రైలు సర్వీసులు నడపనున్నారు. అయితే సికింద్రాబాద్‌లోని ప్రధాన పునరాభివృద్ధి పనుల దృష్ట్యా, టెర్మినల్ భవనాల ప్రధాన భాగాలు మరియు ఒక ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ పనిచేయవు. సికింద్రాబాద్ స్టేషన్‌లో ప్రయాణికుల రద్దీని తగ్గించడానికి మరియు రద్దీని నియంత్రించడానికి దక్షిణ మధ్య రైల్వే ఒక సమగ్ర ప్రణాళికను ప్రారంభించింది.సికింద్రాబాద్ స్టేషన్ విషయానికి వస్తే.. సికింద్రాబాద్ స్టేషన్‌లో సాధారణ రోజుల్లో రోజుకు 1.3 లక్షల మంది ప్రయాణికులు మరియు పండుగ కాలంలో రోజుకు 2 లక్షలకు పైగా ప్రయాణికులు వస్తుంటారు. . స్టేషన్ లోపల ప్రయాణికుల ప్రవాహాన్ని అర్థం చేసుకోవడానికి, 2 రోజులలో వివరణాత్మక అధ్యయనం నిర్వహించబడింది. ఈ అధ్యయనం ప్రకారం ప్లాట్‌ఫారం-1 వైపు ప్రవేశ, నిష్క్రమణ మార్గంగా ప్రసిద్ధ చెందినది, రిజర్వేషన్ లేని ప్రయాణీకులలో దాదాపు 80-90 శాతం మంది సికింద్రాబాద్ స్టేషన్ లోని ప్లాట్ఫాం నంబర్ -1 వైపును ఉపయోగిస్తున్నారు ఎందుకంటే ఇది ప్లాట్ ఫారం 10 వైపు స్టేషన్‌తో పోల్చితే ఆర్టీసీ బస్సులు, మెట్రోలు మరియు హోటళ్లతో బాగా అనుసంధానించబడి ఉంది. ఉదయం 5.00-8.00 గంటలు మరియు సాయంత్రం 21.00-23.00 గంటల రద్దీ సమయాల్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జిల ప్లాట్‌ఫామ్ మెట్ల ద్వారా గంటకు 10,000 కంటే ఎక్కువ మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తారు మరియు ఇది తీవ్ర రద్దీగా పరిగణించబడుతుంది. సికింద్రాబాద్ స్టేషన్ లోపల రద్దీని తగ్గించడానికి వ్యూహాలు . సికింద్రాబాద్ స్టేషన్ రాకుండా కొన్ని రైళ్ల మళ్లింపు: దక్షిణ మధ్య రైల్వే రద్దీ సమయాల్లో కొన్ని రైళ్లను సనత్‌నగర్-అమ్ముగూడ-మౌలా అలీ-చర్లపల్లి మీదుగా మళ్లించడం, చర్లపల్లి వంటి శాటిలైట్ స్టేషన్లలో అదనపు హాల్టులను ఏర్పాటు చేయడం గురించి ఆలోచిస్తోంది. నియమించబడిన ప్యాసింజర్ హోల్డింగ్ ప్రాంతాల ఏర్పాటు:పెద్ద సంఖ్యలో ప్రయాణికులు స్టేషన్‌లోకి ప్రవేశించే ప్లాట్‌ఫామ్ మరియు ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌పై వేచి ఉంటారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో టిక్కెట్లు తీసుకునే ప్రాంతం వెలుపల, ప్లాట్ ఫామ్-1మరియు ప్లాట్ ఫామ్ 10 వైపుల హోల్డింగ్ ప్రాంతాలను కేటాయించింది, ఇక్కడ ప్రయాణికులు రైలు వచ్చే సమయం వరకు వేచి ఉండవచ్చు. పిఎఫ్ -1 వైపు, రెండు హోల్డింగ్ ప్రాంతాలు, ఒకటి గేట్ నంబర్ 2 వద్ద మరియు మరొకటి గేట్ నంబర్ 5 దగ్గర 1500 మంది ప్రయాణికుల సామర్థ్యంతో అందుబాటులో ఉంటుంది. ప్లాట్‌ఫారమ్ నంబర్ 10 వద్ద, 1125 మంది ప్రయాణికుల సామర్థ్యంతో గేట్ నంబర్ 8 వద్ద ఒక హోల్డింగ్ ప్రాంతం అందుబాటులో ఉంటుంది. స్టేషన్‌లో నావిగేట్ చేయడానికి సంకేతాలను ఉపయోగించాలని మరియు ప్రకటనలను అనుసరించాలని ప్రయాణికులకు విజ్ఞప్తి చేయబడింది. . ప్లాట్ ఫామ్ 1 నుండి సికింద్రాబాద్ (పశ్చిమ) మెట్రోకు కొత్త ప్రవేశం/నిష్క్రమణ: ప్రవేశించే మరియు నిష్క్రమించే ప్రయాణీకులను వేరు చేయడానికి, పి.ఎఫ్ 1 నుండి సికింద్రాబాద్ (పశ్చిమ) మెట్రో స్టేషన్‌కు కొత్త ప్రవేశం/నిష్క్రమణను నిర్మిస్తున్నారు. .ట్రాఫిక్ క్రమబద్ధీకరణ మరియు ప్రయాణీకుల రాకపోకల ప్రవాహం: కార్లు/టాక్సీలు/క్యాబ్‌లలో ప్రయాణించే ప్రయాణీకుల ప్లాట్ ఫారం 1 వైపు కాకుండా టెర్మినల్ యొక్క ప్లాట్ ఫారం 10 వైపు ఉపయోగించడాన్ని ప్రోత్సహించబడతది నది.ప్లాట్ ఫారం 10 వైపు పికప్/డ్రాప్ ఆఫ్ జోన్ మరియు పార్కింగ్ సౌకర్యం పరిమితంగా మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ప్లాట్ ఫామ్ 10 వైపు 200 కార్లను ఉంచడానికి కొత్త బేస్‌మెంట్ పార్కింగ్ అందుబాటులో ఉంది. ప్రైవేట్ కార్లలో ప్రయాణించే ప్రయాణీకులు ప్లాట్ ఫారం 10 వైపు పార్కింగ్ సౌకర్యాన్ని పొందడానికి ప్రోత్సహించబడు నది. ప్లాట్‌ఫామ్ నంబర్ 10 వైపు నుండి స్టేషన్‌లోకి ప్రవేశించేటప్పుడు ఫోర్ వీలర్ల కోసం అమలు చేయబడిన 12 నిమిషాల ఎంట్రీ/ఎగ్జిట్ టోల్ గేట్ ఇప్పుడు వాడుకలో లేదు. ఈ విషయంలో స్టేషన్‌లో రద్దీ మరియు వాహనాల రద్దీని నిర్వహించడానికి ప్రభుత్వ రైల్వే పోలీసులు, నగర పోలీసులు మరియు రోడ్డు రవాణా సంస్థతో సన్నిహిత సమన్వయం ప్రణాళిక చేయబడింది. క్రాస్-ఫ్లో మరియు రద్దీని తొలగించడానికి, కీలకమైనఫుట్ ఓవర్ బ్రిడ్జి ల్యాండింగ్‌లను వన్-వేగా చేస్తారు మరియు ప్రయాణికులు రద్దీ సమయాల్లో (04:00-09:00 %c% 20:00-23:00) సిబ్బంది స్పష్టమైన సంకేతాల ద్వారా నిర్దిష్ట దిశకు మార్గనిర్దేశం చేస్తారు. స్పష్టత కోసం ప్రయాణీకులు సంకేతాలు ప్రకటనలను అనుసరించాలని సూచించారు. మెరుగైన టికెటింగ్ ప్రయాణీకుల సౌకర్యాలు: అదనపు హెల్ప్ డెస్కులు/ఎంక్వైరీ కౌంటర్లు కూడా పనిచేస్తాయి. రైలు కదలికను పర్యవేక్షించడానికి మరియు స్టేషన్‌లో జనసమూహాన్ని పర్యవేక్షించడానికి సీనియర్ రైల్వే అధికారులు 24 గంటలూ విధుల్లో ఉంటారు. సులభంగా మరియు త్వరగా టికెట్ జారీ చేయడానికి అదనపు టికెట్ కౌంటర్లు మరియు ఆటోమేటిక్ టికెట్ వెండింగ్ మెషీన్లు పనిచేస్తాయి.

## వ్యవసాయ విశ్వవిద్యాలయం అధ్యాపకులను అభినందించిన ఉపకులపతి అల్దాస్ జానయ్య



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం అధ్యాపకులను ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అభినందించారు. హైదరాబాద్ నగరంలోని శిల్పకళ వేదికలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డులను అందుకున్నారు. విశ్వవిద్యాలయం నుంచి అవార్డు పొందిన వారిలో డాక్టర్. జె. హేమంత్ కుమార్, డాక్టర్.వై. ప్రవీణ్ కుమార్, డాక్టర్. వి. హేమలత, డాక్టర్. జె .రాజేందర్ డాక్టర్. జె. సాయి ప్రసాద్ ఉన్నారు. సుమారు 10 ఏళ్ల తర్వాత ముఖ్యమంత్రే స్వయంగా పాల్గొన్న ఈ ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధ్యాపకులు ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు స్వీకరించడం అభినందనీయమని ఉపకులపతి ప్రొఫెసర్ జానయ్య అన్నారు.

# రైతులు తమ గోస వెళ్లగక్కితే అక్రమ కేసులా?

- యూరియా దొరకక కళ్ల ముందే పంటలు ఎండుతుంటే సర్కారుకు పట్టదా?
- ఎక్స్‌లో ట్వీట్ చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం రాజ్యాంగం కల్పించిన హక్కు అనే విషయం.. అదే రాజ్యాంగంపై ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన రేవంత్ రెడ్డికి తెలియదా ? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ లో ట్విట్ చేశారు. అబద్ధపు హామీలు, గారడీ గ్యారెంటీలను నమ్మి కాంగ్రెస్ పార్టీకి ఓటేసిన పాపానికి తమ చెప్పుతో తామే కొట్టుకునే దుస్థితి వచ్చిందని ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన రైతు లక్ష్మణ్ యాదవ్ తన గోసను వెల్లగక్కితే అక్రమ కేసుల పేరిట వేధిస్తారా ? యూరియా దొరకక కళ్లముందే పంట ఎండిపోవడంతో ఆక్రోశంలో మాట్లాడిన రైతుపై కక్షగట్టి అర్ధరాత్రి నుంచి పోలీసులను అతని ఇంటిపైకి పంపించి రైతు లక్ష్మణ్ ను అతని కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేస్తారా ? దేశానికే అన్నం పెట్టే రైతుపై ఈ రకంగా అక్రమంగా కేసు బనాయించడం దుర్మార్గమైన చర్యే కాదు.. సీఎం దిగజారుడుతనానికి కూడా నిదర్శనం అని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో బస్తా యూరియాకు దిక్కులేక అల్లాడుతున్న అన్నదాతలకు కనీసం నిరసన తెలిపే హక్కు కూడా లేదా... రాజ్యాంగాన్ని పట్టుకుని ఫోజులు కొట్టే రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలన్నారు. పదేళ్లపాటు ఎన్నడూ లేని యూరియా సంక్షోభాన్ని తన చేతకానితనంతో సృష్టించిన రేవంత్ పై కోపాగ్నితో రగిలిపోతున్న లక్షలాది రైతులపై కేసులు పెట్టే దమ్ము ఈ సర్కారుకు ఉందా ? పల్లెపల్లెనా ఈ సర్కారుపై దుమ్మెత్తిపోస్తున్న రైతులందరిని అరెస్టుచేయడానికి ఈ పోలీసులు సరిపోరు. ఈ రాష్ట్రంలో ఉన్న జైళ్లు కూడా సరిపోవు అని కేటీఆర్ పేర్కొన్నారు. కడుపుకాలిన తెలంగాణ రైతులతో పెట్టుకుంటే ఏం జరుగుతుందో రేవంత్ రెడ్డి, తన పాత గురువును అడిగి తెలుసుకుంటే మంచిది అని కేటీఆర్ ట్విట్ చేశారు.

రైతులు, కార్మికులను వేధించవద్దు..

తెలంగాణ ఉద్యమకారుడు, బీహెచ్ఈఎల్ కార్మికుడు ఎల్లయ్య మరణం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంతాపం తెలియ జేశారు. బీహెచ్ఈ ఎల్ ఎల్లయ్య తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్ర, కార్మికుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలు అపూర్వం అని అన్నారు. సాధారణ కార్మికుడిగా జీవితం ప్రారంభించి, బీహెచ్ఈఎల్ కార్మికులందరికీ ఒక బలమైన గొంతుకగా మారిన ఎల్లయ్య గారి జీవితం ఎంతోమందికి స్ఫూర్తినిస్తుందన్నారు. కార్మిక లోకానికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి. వారి మరణం కార్మిక లోకానికే కాక, తెలంగాణ సమాజానికి కూడా తీరని లోటు అని నివాళులు అర్పించారు. బీహెచ్ఈఎల్ ఎల్లయ్య ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు, అనుచరులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని అన్నారు. ఇకనైనా కార్మికులను, రైతులపై అక్రమ కేసులు బనాయించి అమాయక రైతులను వేధించడం మానుకోకపోతే, వారి కి రక్షణ కవచంగా బీఆర్ఎస్ ఉంటుందని హెచ్చరించారు. ది. రాష్ట్రంలోని అన్నదాతలను , కార్మికులను బీఆర్ఎస్ పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటంటూ జై కిసాన్ , జై తెలంగాణ అని ఆయన అన్నారు.

# న్యాక్ ట్రైనర్‌కు జాతీయ అవార్డు

- అభినందించిన మంత్రి కోమటి రెడ్డి
- రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న స్నేహలత



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్‌ను అత్యుత్తమ స్కిల్ డెవల్మపెంట్ వేదికగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి, న్యాక్ వైస్ చైర్మన్ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి చేస్తున్న కృషికి ఫలితం దక్కుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు విద్యార్థుల్లో స్కిల్ డెవల్మపెంట్ పెంపొందించాలనే లక్ష్యంతో ఇప్పటికే ప్రజా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా స్కిల్ డెవల్మపెంట్ సెంటర్స్ ఏర్పాటు చేస్తున్నది. అందులో భాగంగా హైదరాబాద్ వేదికగా,జిల్లాల్లో న్యాక్ ద్వారా శిక్షణ ఇవ్వడమే కాకుండా..100 శాతం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఎన్ఏసీ వైస్ చైర్మన్,మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఉత్తమ ఫలితాలు రాబట్టేందుకు మంత్రి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. ఈ నేపథ్యంలోనే టీచర్స్ డే పురస్కరించుకొని న్యాక్ ట్రైనర్ స్నేహలతకు రాష్ట్ర పతి చేతుల మీదుగా జాతీయ అవార్డు రావడం పట్ల మంత్రి తన హర్షం వ్యక్తం చేశారు. మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ ఎంటర్ ప్రెన్యూర్షిప్ విభాగంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారి చేతుల మీదుగా శుక్రవారం ఢిల్లీలో జాతీయ ఉత్తమ టీచర్స్ అవార్డు అందుకున్న న్యాక్ ట్రైనర్ స్నేహలతకు ఫోన్ చేసి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఆమె న్యాక్ ద్వారా నిరుద్యోగ యువతలో నైపుణ్యం పెంపొందించేందుకు ఉమ్మడి వరంగల్ జిల్లా, కరీంనగర్, జగిత్యాల పట్టణాల్లో నిరుద్యోగ యువతకు సర్టిఫికెట్ కోర్సులు, ఉద్యోగ అవకాశాలు కల్పించే వృత్తివిద్యా కోర్సులను అందిస్తూ, ఉత్తమ బోధన అందించేందుకు చేసిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డు దక్కిందని కొనియాడారు.దేశ వ్యాప్తంగా 13 మంది ఈ వార్డుకు ఎంపికైతే తెలంగాణ నుండి న్యాక్ ఇన్ స్ట్రక్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న హన్మకొండకు చెందిన నక్క స్నేహలతకు అవార్డు రావడం తెలంగాణ రాష్ట్రానికి గర్వ కారణం అన్నారు. నైపుణ్యాలకు ఉత్తమ వేదికగా నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్ష న్ ను బలోపేతం చేస్తున్నామని పేర్కొన్న మంత్రి, ప్రతిష్టాత్మక జాతీయ అవార్డు దక్కడంతో న్యాక్ ఫ్యాకల్టీ,సిబ్బందిలో మరింత ఉత్సాహాన్ని నింపిందన్నారు. స్నేహలతను ప్రోత్సహించిన న్యాక్ డైరెక్టర్ శాంతి శ్రీ ని మంత్రి ఈ సందర్భంగా అభినందించారు. రాష్ట్ర పతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న స్నేహలతకు న్యాక్ డైరెక్టర్ జనరల్(డీజీ),ప్రభుత్వ స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ అభినందనలు తెలిపారు.

## ఏడాది బాధ్యతలు పూర్తయిన డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గుత్తా అమిత్ రెడ్డి శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని జూబ్లీహిల్స్ లోని సీంఎ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించి సరిగ్గా ఏడాది ( 05-09-2024) కాలం పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి , శాలువతో సత్కరించి , ఆశీస్సులు తీసుకున్నారు. ప్రతీ నెలా రూ 10.00 కోట్ల నష్టాలలో ఉన్న విజయ డైరీని సంవత్సర కాలంలోనే నిర్వహణా లాభాల్లోకి తీసుకొని వచ్చిన ఆ సంస్థ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. మరింత పట్టుదలతో పని చేసి , లాభాలను సంస్థ ద్వారా పాడి రైతుల సంక్షేమానికి ఖర్చు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి గారు, గుత్తా అమిత్ రెడ్డి గారికి సూచించారు. మరో సంవత్సరం కాలంలో విజయ తెలంగాణ డైరీ అమ్మకాలను పెంచి, సమాఖ్యను పూర్తి లాభల్లోకి తీసుకుని వస్తానని, అందుకు పక్క ప్రణాళికతో పని చేస్తున్నామని గుత్తా అమిత్ రెడ్డి ముఖ్యమంత్రికి తెలిపారు.

# కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అనేక అద్భుతాలు సాధించింది

- ఎన్ఆర్ఐ బీఆర్ఎస్ పార్టీ ఇక్కడే పుట్టిందని వ్యాఖ్య
- లండన్‌లో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తాను మొదటిసారి 2012 - 13 లో లండన్‌కు వచ్చినప్పుడు ఎన్నారై సెల్ చైర్మన్ అనిల్ కుర్మాచలం మొదటి ఎన్ఆర్ఐ మీటింగ్ నాతోని ఇక్కడ ఏర్పాటు చేశారని, ఆయన లేని లోటు ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోందని బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం లండన్ లో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొని హరీష్ రావు మాట్లాడుతూ ఎన్ఆర్ఐ బీఆర్ఎస్ పార్టీ మొదట పుట్టిందే లండన్ లో నన్నారు. యూకే ఎన్నారై ల వల్లే ప్రపంచవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ వ్యాప్తి చెందిందన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలు, బతుకమ్మ లాంటి పండుగలను ప్రపంచానికి చాటి చెప్పింది కూడా ఇక్కడి నుండి.. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణలో మేము నిరసన కార్యక్రమాలు, ఉద్యమాన్ని చేస్తున్నప్పుడు ఆ ఉద్యమాన్ని ఈ గడ్డపై కూడా చేసింది మీరే.. కేసీఆర్ గారికి మద్దతిచ్చి రాష్ట్ర ఏర్పాటుకు సహకరించిన మీ అందరికీ తెలంగాణ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అనేక అద్భుతాలు సాధించింది.

అప్పుడు దేశంలో నానుడి ఉండేది. బెంగాల్ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది అని ఉండేది.. కానీ కెసిఆర్ గారి పాలనతో తెలంగాణ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది అని కాడికి తెచ్చాం..గత 10 ఏండ్లలో.. గూగుల్లో సెర్చ్ చేసినా మీకు తెలుస్తుంది పర్ క్యాపిటా ఇన్కమ్ లో తెలంగాణ రాష్ట్రం దేశంలో అగ్రగామిగా ఉంది అని హరీష్ రావు అన్నారు. పర్ క్యాపిటా పవర్ వాడకంలో ఇండియాలో తెలంగాణ టాప్. అని జీఎస్డీపీ గ్రోత్ లో తెలంగాణ రాష్ట్రానికి దరిదాపులో కూడా ఏ రాష్ట్రం లేదు అని తెలిపారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు నల్ల ద్వారా అందించింది కేసీఆర్ అన్నారు. మ్యానిఫెస్టోలో పెట్టుకోకపోయినా ఇంటికి తాగునీరు అందించిన గొప్ప నాయకుడు కేసీఆర్.అసెంబ్లీలో వచ్చే ఎన్నికల నాటికి ప్రతి ఇంటికి నల్ల ద్వార నీళ్ళియకపోతే ఓట్లు అడగను అని చెప్పిన గొప్ప నాయకుడు కేసీఆర్.

ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని అందించి చూపించారు. మిషన్ భగీరథ కార్యక్రమంతో.తెలంగాణ రాకముందు హైదరాబాదులో ఇండస్ట్రీస్ కి పవర్ హాలిడేస్ ఇచ్చేవారు. 4 గంటలకు కరెంటు కట్టు ఉండేది. గ్రామీణ ప్రాంతంలో 6 గంటల నుంచి 8 గంటల పవర్ కట్ ఉండేది. అని గుర్తు చేశారు. అరవై ఏళ్లలో కాని పనిని కేసీఆర్ గారు ఒక్క సంవత్సరంలో సాధించి 24 గంటల నాణ్యమైన కరెంటును ఇచ్చారు. టిఆర్ఎస్ గవర్నమెంట్ ఉన్నప్పుడు కెసిఆర్ గారు ఉదయం లేవగానే పవర్ పై సమీక్ష చేసి పవర్ కొనుగోలు టైమ్స్ ని చూసేవారు. తర్వాత మిషన్ భగీరథ ప్రోగ్రెస్ చూసేవాడు. మిషన్ భగీరథను ఆదర్శంగా తీసుకొనే ఈ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టింది అని హరీష్ రావు పేర్కొన్నారు.

## ప్రభుత్వానికి తెలంగాణఉద్యోగుల జేఏసీ కృతజ్ఞతలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా భూ భారతి చట్టం 2025 అమలులోకి తీసుకురావడంతో పాటు గ్రామీణ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయడంలో భాగంగా జీపీవోలకు నియామక పత్రాలను అందించడం వలన గ్రామీణ రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుంది. రాష్ట్రంలో ఆనవాళ్ళు కోల్పోయిన రెవెన్యూ శాఖను పునర్నిర్మాణం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి తెలంగాణ ఉద్యోగుల జేఏసీ తరుపున, డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ తరుపున, తెలంగాణ తహాసీల్దార్స్ అసోసియేషన్ తరుపున, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ తరుపున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొంది. అలాగే సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో దేశంలో ఎక్కడా కూడా లేని సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులను సృష్టించడం, రెవెన్యూ ఉద్యోగుల పదోన్నతులు కల్పించడం, ప్రభుత్వానికి రెవెన్యూ ఉద్యోగులందరం రుణపడి ఉంటామని జేఏసీ స్పష్టం చేసింది.

అలాగే సర్వేయర్ పోస్టులను భర్తీ చేయడంతో పాటు లైసెన్సుడ్ సర్వేయర్ లను నియమించ్చేందుకు ప్రభుత్వం హామీ ఇవ్వడం వలన గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు ప్రజలకు, రైతులకు మెరుగైన సేవలు నిర్ణిత కాలంలో అందుతాయి.

# ఎన్‌టీఆర్ భవన్‌లో ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి కార్యక్రమం తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘం తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్టిఆర్ భవన్‌లో ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. తదనంతరం ఎన్టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు ముంజా వెంకట్రాజం గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ముఖ్యంగా ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉపాధ్యాయుల కష్టాలు, సమస్యలను దృష్టిలో పెట్టుకుని 1972లో ఎన్టిఆర్ బడి పంతులు అనే చలన చిత్రాన్ని తీయడం జరిగిందని అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి పుట్టిన రోజును జరుపుతామంటే ఆయన నా పుట్టిన రోజున ఉపాధ్యాయ దినోత్సవంగా జరపమని చెప్పడం జరిగిందని అన్నారు. ఎన్టిఆర్, తెలుగుదేశం పార్టీని తెలుగువారి ఆత్మగౌరవం కోసం పెట్టారని అన్నారు. పార్టీని స్థాపించి 9 నెలల కాలంలోనే అధికారంలోకి తీసుకు వచ్చిన ఘనత ఎన్టిఆర్‌కే దక్కిందని అన్నారు. ప్రజలను హింసిస్తూ ఉండిన పటేల్ పట్వారీ వ్యవస్థను ఎన్టిఆర్ రద్దు చేశారని అన్నారు. కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో ఎన్టిఆర్ ప్రజలకు సేవలను అందించారని అన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారని అన్నారు. వెనుకబడిన వర్గాలకు రాజకీయ భిక్ష పెట్టిన నాయకుడు ఎన్టిఆర్, తెలుగుదేశం పార్టీ అని అన్నారు. దీనిని శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు కొనసాగిస్తున్నారని అన్నారు. నారా లోకేష్ గారు మొట్టమొదటిసారిగా కార్యకర్తలకు ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు తన బోధనలతో, నడవడికతో విద్యపట్ల విద్యార్థులు ప్రేరణ పొందేలా చేసే వారని అన్నారు. ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలను రాష్ట్ర పార్టీలో చర్చించి జాతీయ పార్టీ అధ్యక్షుల వారి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. రాష్ట్ర పార్టీ నాయకులు, అజ్మీరా రాజునాయక్ మాట్లాడుతూ... ఎన్టిఆర్, చంద్రబాబు గార్లు తెలుగుదేశం పార్టీ శ్రేణులకు శిక్షణా కార్యక్రమాలను జరిపేవారని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమాల వల్ల పార్టీ శ్రేణులకు ప్రజలలో మాట్లాడే శక్తి సామర్థ్యాలు వచ్చేవని అన్నారు. తెలుగుదేశం పార్టీలో విద్యను అభ్యసించుకున్న చాలా మంది నాయకులు ఇతర పార్టీలలోకి వెళ్లి కూడా రాణిస్తూ ఉండటం మనం చూస్తూనే ఉన్నామని అన్నారు. తెలుగునాయు ఉపాధ్యాయ సంఘాన్ని క్రింది స్థాయి నుంచి బలోపేతం చేసుకుని యంత్రాంగాన్ని తయారు చేసుకోవాలని అన్నారు. టీచర్లు సమాజాన్ని ప్రభావితం చేయగలరని అన్నారు. తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు, ముంజా వెంకట్రాజం గౌడ్ మాట్లాడుతూ... తిరుత్తణిలో జన్మించి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు వివిధ విశ్వవిద్యాలయాలలో ప్రొఫెసరగా పని చేశారని, ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా సేవలను అందించారని అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి ఆశయాలను అందరం కొనసాగిద్దామని అన్నారు. 317 జీవోను రద్దు చేసి, ఇటీవల హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పాత పెన్షన్‌ను విధానాన్ని ప్రభుత్వం అమలు చేయాలి, ప్రైవేట్ టీచర్లకు ప్రభుత్వం భద్రత కల్పించాలి. ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువలను కప్పి మెమొంటోలను అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ చంద్రబాబు గారు విజనరీ ఉన్న న్యాయకుడని, ఉమ్మడి రాష్ట్రంలో మెగా డీఎస్సీల ద్వారా ఉపాధ్యాయులను పెద్ద ఎత్తున ప్రతి సంవత్సరం నియమించారని అన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు గారి పాఠాలు పాలిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు పోలంపల్లి అశోక్ మీడియా అకాడమి ఛైర్మన్ తెలుగుదేశం ప్రకాశ్ రెడ్డి, శ్రీదేవి, పావని, సంధ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మాలలను చైతన్యం చేస్తాం

- మాల జాతికి జరిగే అన్యాయాన్ని ఎదుర్కొంటాం
- దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణమోహన్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షులుగా మద్దెల. రాయప్ప ను నియమించడం జరిగిందని సమితి జాతీయ కమిటీ చైర్మన్, సుప్రీం కోర్ట్ అడ్వకేట్, దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ తెలిపారు. నేడు సమితి కేంద్ర కార్యాలయం లో జరిగిన కార్యక్రమం లో కృష్ణ స్వరూప్ మాట్లాడుతూ... మద్దెల. రాయప్ప గారు నల్గొండ జిల్లా. మిర్యాలగూడ ప్రాంతానికి చెందిన ప్రస్తుతం తెలంగాణ హై కోర్ట్ లో అడ్వకేట్ గా ప్రాక్టీస్ చేస్తున్నారని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కు వ్యతిరేకంగా మాలమహానాడు వ్యవస్థాపకులు స్వర్గీయ పి. వి. రావు కు గతంలో ఉద్యమానికి అండదండలు అందించారన్నారు. తెలంగాణ లో ఎస్సీ వర్గీకరణ అనేది దోపిడీ సర్కార్. దోపిడీ మనువాదులు చేసిన సామాజిక. రాజకీయ కుట్రలు అని.. ఎమ్మార్పీఎస్ మందా కృష్ణ మాదిగ తో కుమ్మక్కు ఐన పాలక పార్టీ లు వర్గీకరణ చేసి ఎస్సీ జాబితా లోని మెజారిటీ 58 దళిత కులాలను విద్యా. ఉద్యోగ. ఉపాధి. ఇతర సంక్షేమ. జీవన రంగాల్లో అవకాశాలు దక్కకుండా కుట్రలు చేసారని ఆరోపణలు చేసారు. దళితుల బౌషత్ కు గొడ్డలి పెట్టులాంటి వర్గీకరణ ను రద్దు చేసికోకపోతే బతుకు లేదని కృష్ణ స్వరూప్ తెలిపారు. ఈ నెల 15 నుంచి మొత్తం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటన చేస్తామని బాధితులైన 58 కులాల దళిత ప్రజలను కూడగడతామని.. చైతన్యం చేసి వర్గీకరణ అమలు ను పెద్ద ఎత్తున అడ్డుకుంటామని...సమితి లోని భాగస్వామ్య సంస్థలతో పాటు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకం గా పోరాటం చేస్తున్న వారందరిని కూడగట్టి ఐక్యం గా పోరాటం చేస్తామని....సమితి తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు గా నియమితులైన మద్దెల. రాయప్ప ప్రకటించారు.ఈ కార్యక్రమం లో మాలమహానాడు జాతీయ అధ్యక్షులు. ప్రొఫెసర్ డాక్టర్. వి. ఎల్. రాజు. తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షులు జె. ఎన్. రావు. జాతీయ ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ భాస్కరరావు. ఎస్సీ. ఎస్టీ అడ్వకేట్స్ ఫోరమ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. రాజలింగం. రిపబ్లికన్ పార్టీ అఫ్ ఇండియా, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి

- చదువుతోనే అభివృద్ధి అంటున్న సర్కార్
- బడుగుల చదువులకు ఎందుకు ఆటంకాలు
- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల భరత్ కుమార్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః చదువుతోటే అభివృద్ధి సాధ్యం అని చెబుతున్న ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల చదువులకు ఎందుకు ఆటంకాలు కల్పిస్తోందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల భరత్ కుమార్ ప్రశ్నించారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 14 లక్షల మంది కాలేజీ విద్యార్థుల ఫీజుల బకాయిలు వెంటనే వారం రోజుల్లో చెల్లించకపోతే రాష్ట్రం అగ్నిగుండమేనని హెచ్చరించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కీము పెట్టిన తర్వాత గ్రామాల్లో వ్యవసాయ కూలీల పిల్లలు, మెడిసన్, ఇంజనీరింగ్, పీజీ, డిగ్రీలు చదువుతున్నారు, సమాజంలో గుణాత్మకమైన మార్పు ప్రారంభమైంది చైల్డ్ లేబర్, అరికట్టబడింది, ప్రతి ఒక్కరు ఉన్నత విద్యా చదువుకుంటున్నారు ఈ గుణాత్మకమైన మార్పును ఆహ్వానించేది పోయి చదువు కోకుండా అడ్డుకుంటున్నారని విమర్శించారు. ఈ ఫీజ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు అష్ట కష్టాల పాలవుతున్నారు. ఈ ఫీజులు కట్టాలని కాలేజీ విద్యార్థులపై యాజమాన్యాలు ఒత్తిడి తెస్తున్నారు కోర్సు పూర్తయిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు సర్టిఫికెట్లు లేక ఉద్యోగాలు వచ్చినవారికి అప్పులు చేసి ఫీజులు కట్టి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారు. సర్టిఫికెట్లు తెసుకోలేక కొందరు ఉద్యోగాలు కోల్పోతున్నారు. పీజీ కోర్సులలో సీట్లు పొందిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. ఉద్యోగాలు పొందిన వారు ఇతర దేశాలలో ఉద్యోగాలు వచ్చిన వారికి కూడా సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. దీనితో ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారు. విదేశాలకు చదువుకోవడానికి సీట్లు వచ్చిన వారికి కూడా సర్టిఫికెట్లు లేక వెళ్లలేకపోతున్నారు. ఇక కాలేజీ యాజమాన్యాలు కష్టాలు కూడా చెప్పతరం కాదు అద్దె భవనాల అద్దె కట్టడం లేదు. కాలేజీ లెక్చరర్ల జీతాలు నెలల తరబడి ఇవ్వక ఇబ్బందులు పడుతున్నారు లెక్చరర్లు, జీతాలు రాక కుటుంబాలు పోషించుకోలేక ఇబ్బంది పడుతున్నారు. విద్య రాజ్యాంగబద్ధమైన హక్కు ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు అభివృద్ధికి ఉపయోగపడే ఈ స్కీమును ప్రభుత్వం ఉద్దేశాపూర్వకంగా నీరుగారుస్తుందని విమర్శించారు. అనేక స్కీములకు లక్షల కోట్ల అప్పు తెస్తున్న ప్రభుత్వం లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఈ పథకం కు ఒక 6000 కోట్లు అప్పు తెస్తే ఎవరు అడ్డుకుంటారని ప్రశ్నించారు. పైగా ఈ పథకం కు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఈ 20 నెలల కాలంలో 20 రూపాయలు కూడా విడుదల చేయలేదని అన్నారు. ఈ పథకం అమలుకు ఏటా నాలుగు శాఖల ద్వారా బడ్జెట్లో 5000 కోట్ల బడ్జెట్ కేటాయించి కూడా ఒక్క రూపాయి విడుదల చేయకుండా ల్యాప్స్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ పథకం కింద వేల కోట్లు కేటాయిస్తుంది. కేంద్ర ప్రభుత్వం వేల కోట్లు కేటాయిస్తే వీటిని ఎం చేస్తున్నారని ప్రశ్నించారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండు దఫాలుగా 1500 కోట్లు విడుదల చేశారు. కానీ మన రాష్ట్రంలో ఫీజులు, స్కాలర్షిప్పు, విడుదల చేయకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు.ఈ స్కీమును సక్రమంగా అమలు చేయకపోవడం వలన లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టి వేయబడుతుంది. ఒకవైపు ఫీజు బకాయిలు చెల్లించకుండా ఇంకొక వైపు ఫీజుల స్కీములు ఎత్తివేయడానికి కొత్తగా "ట్రస్ట్ బ్యాంకు" ఏర్పాటు చేసి దాని ద్వారా ఫీజులు చెల్లిస్తామని కొత్త నాటకం కు తెర లేపారని ఈ ప్రతిపాదన ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించేది లేదని దీనిని గట్టిగా వ్యతిరేకిస్తామని గవ్వల భరత్ కుమార్ స్పష్టం చేశారు.



# బై.. బై... గణేశా

## జై.. బోలో గణేష్ మహరాజ్ కీ.. నినాదాలు హోరెత్తిన తెలుగు వాకిళ్లు... నిమజ్జనాలకు తరలిన వినాయకులు

**దేశ వ్యాప్తంగా గణేష్ ఉత్సవాలు ఎంతో వైభవంగా జరుగుతున్నాయి. తొమ్మిదిరోజులు శ్రద్ధగా పూజించిన భక్తులు... గణేష్ విగ్రహాన్ని నిమజ్జనం చేస్తారు. డప్పులు, మేళ తాళాలకు, అంగు, ఆర్భాటానికి ఇచ్చిన ప్రాధాన్యత నిమజ్జన పూజా విధానానికి ఇవ్వడం లేదు. గణేష్ నిమజ్జనానికి కూడా ప్రత్యేకమైన పూజ ఉందని పండితులు చెబుతున్నారు. నిమజ్జనం రోజున ఎలాంటి పూజ చేయాలి.. ఆ విధానం ఏమిటో తెలుసుకుందాం. . . .**

తెలుగు రాష్ట్రాలలో గణేష్ నిమజ్జనం శనివారం సాగనుంది. ఇప్పటికే చాలా ప్రాంతాలలో గణేష్ విగ్రహాలను భక్తులు నిమజ్జనం చేస్తున్నారు. హైదరాబాద్లో గణేష్ నిమజ్జనానికి ప్రత్యేక స్థానం ఉంది. నగరంచుట్టూ ఉన్నప్రాంతాల్లో కూడా గణపయ్యకు బైబై చెప్పే కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఖైరతాబాద్ లో కొలువుదీరిన గణపతి నిమజ్జనానికి అన్నిఏర్పాట్లు పూర్తయ్యాయనట్టు నిర్వాహకులు తెలిపారు.

అనంత చతుర్దశికి ఒక విశేషం వుంది. ఆ రోజు నాడే శ్రీ వినాయకుడిని నీళ్ళలో నిమజ్జనం చేస్తాం. ఆయనను ప్రతిష్టించి పది రోజులు పూజలు జరుపు కున్న తరువాత మట్టితో చేసిన ఆయన ప్రతిమను నదిలో గానీ, సముద్రం లో గానీ కలపడానికి కారణం అలా పూజలందుకున్న వినాయకుని కున్న శక్తులు ఆ నీటి ప్రవాహం ద్వారా సర్వత్రా వ్యాప్తి చెందుతాయని, ఆ విధంగా శ్రీ గణేశుని శక్తులు, తత్వమయిన పవిత్రత, వివేకం, అబోధితత్వం, విచక్షణ, తల్లిపట్ల సమర్పణా భావం ఆ అనంతమైన నీటిలో స్థిరపడి ప్రవహిస్తూ సముద్రంలోకి చేరుకుంటాయి. అనంత అంటేనే శ్రీ వినాయకుడు. అనంత అంటే నాశనం లేనివాడు. అనంతగా వ్యాపించి వున్న గణేశశక్తి.



అంతటి మహత్తు, మహిమాన్వితుడిని నిమజ్జనానికతీసుకెళుతున్నప్పుడు ఎంతో భక్తి శ్రద్ధలతో, మేళ తాళాలతో, మంగళ ప్రదమైన గణేశ్ కీర్తనలతో సాగనంపాలి. ఆయన జన్మించిన భాద్రపద శుక్ల చవితి నాడు ఆయనను ప్రతిష్టించి, ఆ తరువాత పదవ రోజున, అంటే అనంత చతుర్దశి నాడు సముద్రంలో నిమజ్జనం చేయడానికున్న ప్రాముఖ్యత అటువంటిది.

మట్టినుంచి ఉద్భవించిన గణేశుడు నీటిలోకి చేరి తద్వారా మానవాళికి, జంతువులకు, ప్రకృతికి తన శక్తులను, తత్వాన్ని ప్రసాదిస్తాడు. అందుచేత నిమజ్జనం కార్యక్రమాన్ని గౌరవిస్తూ అత్యంత భక్తి శ్రద్ధలతో ఒక పుణ్యకార్యంగా జరుపుకోవాలి తప్పించి అశ్లీలతకు, నిందారోపణలకు, ఘర్షణలకు దారితీసే వాతావరణంలో కాదు.



లంబోదరుడి నిమజ్జనోత్సవానికి నగరం ముస్తాబైంది. గురువారం పదకొండో రోజు జరగనున్న నిమజ్జనాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. హుస్సేన్సాగర్ చుట్టూ 5 చోట్ల 36 క్రేన్లు, పదుల కొద్దీ జేసీబీలు, టిప్పర్లు, వేలాది మంది సిబ్బందితో నిమజ్జన కేంద్రాలు సిద్ధమయ్యాయి. ఇతరత్రా కలిపి మరో 100 చోట్ల నిమజ్జనాలు జరగనున్నాయని, అన్ని ప్రాంతాల్లో క్రేన్లు, ఇతర యంత్రాలు, సిబ్బందికి విధులు కేటాయించామని జీహెచ్ఎంసీ తెలిపింది. శోభాయాత్ర జరిగే రహదారుల పొడవునా పారిశుద్ధ్య కార్యక్రమాలు, బారికడ్లు, సూచిక బోర్డులు, సమాచార కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. భక్తులు, నిమజ్జన సిబ్బంది, కార్మికులెవరైనా ప్రమాదవశాత్తు నీళ్లలో పడితే.. వారిని వేగంగా రక్షించేందుకు నగరవ్యాప్తంగా 200 మంది గజ ఈతగాళ్లను నియమించారు. సాగర్ చుట్టూ, పలు రహదారులపై వైద్య శిబిరాలు, 79 అగ్నిమాపకశాఖ వాహనాలు అందు బాటులో ఉంచారు. జలమండలి పది లక్షల నీళ్ల ప్యాకెట్లను అందుబాటులో ఉంచనుంది.

### వార్రూమ్.. కమాండ్కంట్రోల్

హైదరాబాద్ పోలీసులు బంజారాహిల్స్ కమాండ్ కంట్రోల్ కేంద్రంలోని వార్రూమ్ ద్వారా కీలక ప్రాంతాల్ని గమనించేలా ఏర్పాట్లు చేశారు. బాలాపూర్ నుంచి హుస్సేన్సాగర్ వరకూ 19 కిలోమీటర్లు సాగే ఊరేగింపు మార్గాల్లోని ప్రధాన ప్రాంతాలన్నీ నిఘా కెమెరాల నీడలో ఉన్నాయి. రాచకొండ కమిషనరేట్లో కమాండ్ కంట్రోల్కు 3,600 సీసీ కెమెరాలు అనుసంధానించారు. సైబరాబాద్లో 6 వేల కెమెరాలతో క్షేత్రస్థాయిలో పరిస్థితిని గమనించే వ్యవస్థ ఉంది. వీటికి అదనంగా డ్రోన్లతో నిఘా పెడుతున్నారు. జీహెచ్ఎంసీ, పోలీసుల అంచనా ప్రకారం ఈ సారి సుమారు 1.20 లక్షలకుపైగా గణేశ్ విగ్రహాలు నిమజ్జనానికి వచ్చే అవకాశముంది.

### తరలించే వాహనాలు సిద్ధం

మహా గణపతులను గంగ ఒడికి చేర్చేందుకు వినియోగించేందుకు వాడే అతి భారీ ఇతర వాహనాలను రవాణాశాఖ సిద్ధం చేసింది. 250 టస్కర్లు (16 టైర్లతో కూడుకున్నవి), మరో 2 వేల ఇతర వాహనాలు అందిచనున్నట్లు హైదరాబాద్ జిల్లా సంయుక్త రవాణాశాఖ కమిషనర్ పాండురంగనాయక్ తెలిపారు. వీటిని బుధవారం ఉదయం 8 నుంచి సాయంత్రం 6 వరకు అందించనున్నారు.

### ప్రత్యేక బస్సులు.. అర్ధరాత్రి వరకూ మెట్రో

ఆర్టీసీ నగరం నలుమూలల నుంచి హుస్సేన్సాగర్కు 535 బస్సులు నడుపుతోంది./భక్తుల కోసం రాత్రి వరకూ, 6వ తేదీ వేకువజామున ఎంఎంటీఎస్ ప్రత్యేక రైళ్లు నడుపుతోంది./శనివారం అర్ధరాత్రి దాటి 2 గంటల వరకూ మెట్రో సర్వీసులు నడుపుతున్నారు. ఖైరతాబాద్, లక్డీకాపూల్, గాంధీభవన్, నాంపల్లి మెట్రో స్టేషన్లలో ఇందు కోసం అదనపు సిబ్బందిని నియమించారు. నేపథ్యంలోనే మూడు కమిషనరేట్లలోనూ అసాధారణ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు.



### హైదరాబాద్ లో నిమజ్జనోత్సవ రూట్ మ్యాప్



వినాయక నిమజ్జనాలకు రూట్ మ్యాప్ విడులైంది. సెప్టెంబర్ 6వ తేదీ ఉదయం ఆరు గంటల నుంచి సెప్టెంబర్ 7 ఉదయం 10 గంటల వరకు ట్రాఫిక్ పరిమితులు విధించారు. బాలాపూర్ నుంచి చార్మినార్ -అబిడ్ - లిబర్టీ - ట్యాంక్బండ్-%నెక్లెస్ రోడ్డు వరకు ప్రధాన శోభాయాత్ర సాగుతోంది. సికింద్రాబాద్ నుంచి పాట్నీ-పరడైజ్%-%రాణిగంజ్%-%కర్బలామైదాన్-ట్యాంక్బండ్ మార్గం.. దిల్సుఖ్నగర్, అంబర్పేట్, నారాయణగూడ, ఉప్పల్ నుంచి ప్రొసెషన్లు లిబర్టీ వద్ద కలుస్తాయి. టోలిచౌకీ, మెహిదీపట్నం నుంచి వచ్చిన విగ్రహాలు ఖైరతాబాద్ మీదుగా నెక్లెస్ రోడ్డుకు చేరతాయి. టప్పాచబుత్రా, ఆసిఫ్నగర్ నుంచి వచ్చిన విగ్రహాలు ఎంజే మార్కెట్లో కలుస్తాయి. ప్రధాన రూట్లపై ఇతర వాహనాలకు అనుమతి లేదు.

-సౌత్ ఈస్ట్ జోన్ డైవర్షన్ పాయింట్లు: కేశవగిరి, చాంద్రాయణగుట్ట, మూసారాంబాగ్, చంచల్గూడ

-సౌత్ జోన్: అలియాబాద్, మదీనా, నయాపూల్, ఎంజే మార్కెట్, దారుషిఫా

-ఈస్ట్ జోన్: శివాజీ బ్రిడ్జ్, పుత్లిబౌలి, హిమాయత్నగర్, వైఎంసీఏ

-సెంట్రల్ జోన్: లిబర్టీ, అబిడ్స్, ఖైరతాబాద్, ట్యాంక్బండ్, బుద్ధభవన్

-నార్త్ జోన్: పాట్నీ, పారడైజ్, రాణిగంజ్

-పార్కింగ్ ప్రదేశాలు: ఎన్టీఆర్ స్టేడియం, కట్ట మైసమ్మ టెంపుల్, పబ్లిక్ గార్డెన్స్, బుద్ధభవన్ వెనుక, ఆదర్శనగర్, బీఆర్కే భవన్, ఖైరతాబాద్ ఎంఎంటీఎస్ స్టేషన్

**నిమజ్జనం అనంతరం లారీలు నగరంలోకి రాకుండా ఔటర్ రింగ్ రోడ్డు మీదుగా మాత్రమే అనుమతి :** ?సెప్టెంబర్ 6 ఉదయం 8 నుంచి సెప్టెంబర్ 7 రాత్రి 11 వరకు నగరంలోకి లారీలు ప్రవేశం లేదు

?ఆర్టీసీ బస్సులు పీక్ సమయంలో మెహిదీపట్నం, కూకట్పల్లి, సికింద్రాబాద్, ఉప్పల్, దిల్సుఖ్నగర్, నారాయణగూడ వరకు మాత్రమే.

**అంతర్ రాష్ట్ర, జిల్లా బస్సులు-చాదర్ఘాట్ వైపు మాత్రమే దారి మళ్లింపు**

**-దాటకూడని జంక్షన్లు:** ఎంజే మార్కెట్, ఖైరతాబాద్, అబిడ్స్, లిబర్టీ, రాణిగంజ్, తెలుగు తల్లి చౌరస్తా, ట్యాంక్బండ్, నెక్లెస్ రోడ్, పీపుల్స్ ప్లాజా

-విమానాశ్రయం వెళ్ళేవారు పీవీఎన్ఆర్ ఎక్స్ప్రెస్వే లేదా ఔటర్ రింగ్ రోడ్ మాత్రమే వాడాలి

-సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వెళ్లేవారు బేగంపేట్-పారడైజ్ రూట్ వాడాలి

-నిమజ్జనం కోసం 10 బేబీ పాండ్లు, 8 పోర్టబుల్ వాటర్ ట్యాంక్లు, 8 ఎక్స్కవేషన్ పాండ్లు ఏర్పాటు

హెల్ప్లైన్ నంబర్లు: 040-27852482, 8712660600, 9010203626



## నిమజ్జనాలు ఇలా

గణపతి నవరాత్రి ఉత్సవాలు దేశ వ్యాప్తంగా ఘనంగా జరిగి నిమజ్జనాలకు సిద్దమవుతున్నాయి. వినాయక విగ్రహాలు. ఇప్పటికే కొన్ని చోట్ల గణేష్ నిమజ్జనోత్సవాలు ఘనంగా జరిగాయి. కాగా తొమ్మిది రోజులు పూర్తయిన తర్వాత పదకొండవ రోజు మన దేశంలోని ప్రధాన నగరాల్లో, పట్టణాల్లో ఘనంగా నిమజ్జన వేడుకలు నిర్వహిస్తూ ఉంటారు. హిందూ మత విశ్వాసాల ప్రకారం భాద్రపద మాసంలోని అనంత చతుర్ధశి రోజున వినాయక విగ్రహాలను సమీపంలోని నదులు, చెరువు లేదా సముద్రాల్లో నిమజ్జనం చేస్తారు.

**ఉధ్వాసన పూజ ఇలా...**

వినాయక మండపంలో గణనాధుడిని కదిలించడానికి ముందు ఉధ్వాసన పూజ చేయాలి. యధాస్థానం ప్రవేశయామి ..పూజార్థం పునరాగమనాయచ అనే మంత్రాన్ని చదువుతూ విగ్రహానికి ఉధ్వాసన పలకాలి. దీని అర్థం స్వామి.. నీ స్వస్థలానికి వెళ్లి .. మళ్లీ పూజకు మమ్మల్ని అనుగ్రహించు అని అర్థం. పూలు, పండ్లు, కొత్త బట్టలు, మోదక లడ్డూలను బొజ్జ గణపయ్య ముందు ఉంచాలి. అనంతరం హారతి ఇచ్చి నైవేద్యాన్ని అందరికీ పంపిణీ చేయాలి. తదుపరి ఒక తెల్లని వస్త్రం (గుడ్డ) లో అయిదు రకాల పండ్లను, పువ్వులను, మోదకం, తమలపాకులతో పాటు ఇతర వస్తువులను కట్టి గణనాధుడి విగ్రహం వద్ద ఉంచాలి. పత్రిలోని అయిదు ఆకులను తీసుకుని వాటికి పసుపు రాసి దారంతో కంకణం చేసుకుని కుడి చేయికి కట్టుకోవాలి. ఆ తర్వాత రెండు చేతులతో నమస్కారం చేస్తూ స్వామి వారిని స్మరించుకోవాలి. నవరాత్రుల వేళ తాము ఏమైనా పొరపాట్లు చేసి ఉంటే క్షమించమని కోరుకోవాలి. అయిదు సార్లు లేదా తొమ్మిది సార్లు గుంజిళ్లు తీయాలి. మండపంలోని గణపతి విగ్రహాన్ని కదలించడానికి ముందు గణపతి బప్పా మోరియా..జే బోలో గణేష్ మహారాజ్ అనే నినాదాలు చేయాలి. అనంతరం నిమజ్జన ఊరేగింపు నిర్వహిస్తూ స్వామివారిని తరలించాలి. నిమజ్జనం చేసే సమయంలో ఈ మంత్రాలను పఠించాలి.

**యంతు దేవగణః సర్వే పూజామాదయ మామీకం....ఇష్టకామసమృద్ధర్థం పునరపి పునరాగమనా చ||"**

**'గచ్ఛ గచ్ఛ సురశ్రేష్ఠ స్వస్థానే పరమేశ్వర...మమ పూజా గ్రహీత్మేవం పునరాగమనాయ చ||**

వినాయకుడి ఏదైనా నది, చెరువు, సముద్రం ప్రాంతాలకు తీసుకెళ్లినప్పుడు ముందుగా గణనాధుడి విగ్రహానికి పూజారులు చెప్పిన పద్ధతిలో పూజ చేయాలి. వినాయకుడికి సంబంధించిన వస్తువులన్నింటినీ నీటిలో నిమజ్జనం చేయాలి. ఆ తర్వాత వినాయక విగ్రహాన్ని నెమ్మదిగా నీటిలోకి తీసుకువెళ్లి నిమజ్జనం చేయాలి. అనంతరం స్వామివారిని తలుచుకుంటూ నమస్కారం చేయాలి. వచ్చే ఏడాది కూడా తమ కాలనీకి, ఇంటికి రావాలని కోరుకోవాలి.

**నిమజ్జనంలో చేయకూడనివి**

గణనాధుడిని విగ్రహాన్ని నిమజ్జనం చేసే ప్రాంతాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ వినాయకుడికి సంబంధించిన వస్తువులు విసిరివేయకూడదు. వినాయకుడిని బొర్లా (వెనుక వైపు) నుండి నీటిలో ముంచకూడదు. కేవలం ముందు బాగం నుంచి మాత్రమే నీటిలో నిమజ్జనం చేయాలి. నీటిలో దిగే సమయంలో కింద విగ్రహాలను కాళ్లతో తొక్కకుండా జాగ్రత్త లు పాటించాలి..

# ఇంగ్లండ్‌కు డైరెక్ట్ ఎంట్రీ సంక్లిష్టం



ఐసీసీ వన్డే ప్రపంచకప్-2027కు ఇంగ్లండ్ జట్టు నేరుగా అర్హత సాధిస్తుందా? లేదా క్వాలిఫయింగ్ రౌండ్లో ఆడుతుందా? అన్న చర్చ ప్రస్తుతం క్రికెట్ వర్గాల్లో నెలకొంది. ఇటీవల కాలంలో ఇంగ్లండ్ జట్టు దారుణ ప్రదర్శన ఇందుకు కారణం. టీ20, టెస్టుల్లో పర్వాలేదన్పిస్తున్న ఇంగ్లీష్ జట్టు.. వన్డేల్లో మాత్రం పూర్తిగా తెలిపోతుంది.2019 ఛాంపియన్స్ అయిన ఇంగ్లండ్ ప్రస్తుతం వరుస ఓటములతో సతమతమవుతోంది. తాజాగా గురువారం లార్డ్స్ వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన రెండో వన్డేలో 5 పరుగుల తేడాతో ఇంగ్లండ్ ఓటమి పాలైంది. దీంతో 2-0 తేడాతో బ్రూక్ సేన సిరీస్ను కోల్పోయింది. 1998 తర్వాత సౌతాఫ్రికాపై ఇంగ్లండ్ వన్డే సిరీస్ను కోల్పోవడం ఇదే తొలిసారి.

**డైరెక్ట్ ఎంట్రీ కష్టమే..?**

వన్డే ప్రపంచకప్-2023 తర్వాత ఇప్పటివరకు 21 వన్డేలు ఆడిన ఇంగ్లండ్ కేవలం 7 మాత్రమే గెలిచింది. ఈ ఫలితాలు బట్టి వన్డే ఫార్మాట్లో ఇంగ్లండ్ ప్రదర్శన ఎలా ఉందో మనం అర్థం చేసుకోవచ్చు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో కూడా ఇంగ్లండ్ గ్రూపు స్టేజిలోనే ఇంటిముఖం పట్టింది. దీంతో జోస్ బట్లర్ కెప్టెన్సీ తప్పుకొన్నాడు. అతడి స్థానంలో యువ హ్యారీ బ్రూక్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టాడు. అయినప్పటికి ఇంగ్లీష్ జట్టు తలరాత మారలేదు. ఇప్పుడు సౌతాఫ్రికాతో సిరీస్ను కోల్పోవడంతో 2027 వరల్డ్ కప్ కు నేరుగా అర్హత సాధించే అవకాశాలను ఇంగ్లండ్ సంక్లిష్టం చేసుకుంటుంది.వన్డే ప్రపంచకప్-2027కు దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా ఆతిథ్యమివ్వనున్నాయి. ఈ మెగా టోర్నీలో మొత్తం 14 జట్లు పాల్గొంటాయి. వీటిని రెండు గ్రూపులుగా విభజిస్తారు. ప్రతీ గ్రూపులో ఏడు జట్లు చొప్పున ఉంటాయి. ఇందులో ఎనిమిది జట్లు ర్యాంకింగ్, మరో రెండు జట్లు ఆతిథ్య హోదాలో అర్హత సాధిస్తాయి. మరో నాలుగు జట్లు క్వాలిఫయర్ రౌండ్స్ నుంచి ప్రధాన టోర్నీలో అడుగుపెడతాయి. ఆతిథ్య హోదాలో దక్షిణాఫ్రికా, జింబాబ్వే ఆటోమేటిక్ అర్హత సాధిస్తాయి. అయితే నమీబియా ఆతిథ్యమిస్తున్నప్పటికి ఇంకా ఐసీసీ సభ్య దేశం కాకపోవడంతో క్వాలిఫయర్స్ ఆడాల్సిందే.ఇక ప్రస్తుతానికి ఐసీసీ వన్డే ర్యాకింగ్స్లో టాప్-8లో భారత్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, శ్రీలంక, దక్షిణాఫ్రికా, పాకిస్తాన్, అఫ్గానిస్తాన్, ఇంగ్లండ్ ఉన్నాయి. సౌతాఫ్రికా ఎలాగో నేరుగా అర్హత సాధిస్తుంది కాబట్టి ర్యాంకింగ్తో సంబంధం లేదు. అయితే ఇంగ్లండ్ మాత్రం 86 రేటియింగ్ పాయింట్లతో ఎనిమిదో స్థానంలో ఉంది.

ఇంగ్లండ్ తర్వాతి స్థానంలో వెస్టిండీస్(80), బంగ్లాదేశ్(77) ఉంది. ఇంగ్లండ్, విండీస్, బంగ్లాదేశ్కు మధ్య పెద్దగా రేటింగ్ పాయింట్లు తేడా లేవు. ఇప్పటినుంచి అయినా ఇంగ్లండ్ వన్డేల్లో మెరుగైన ప్రదర్శన చేయకపోతే పదో స్థానానికి పడిపోతుంది. దీంతో ఇంగ్లీష్ జట్టు క్వాలిఫయర్స్ ఆడాల్సి వుంటుంది. ఒకవేళ రాబోయో సిరీస్లలో విజయాలు సాధిస్తే ఇంగ్లండ్ నేరుగా అర్హత సాధిస్తుంది. ప్రపంచకప్కు ముందు ఇంగ్లండ్ న్యూజిలాండ్, శ్రీలంక, భారత్తో సిరీస్లో ఆడనున్నారు. శ్రీలంకతో రెండు సార్లు వన్డే సిరీస్లో ఇంగ్లండ్ తలపడనుంది.

# ఆసియా కప్ హాకీకి సవితా, దీపిక గైర్హాజరు

హాంగ్జౌ (చైనా): సీనియర్ గోల్కీపర్ సవితా పూనియా... స్టార్ డ్రాగ్ ఫ్లికర్ దీపిక గైర్హాజరీలో.. ఆసియా కప్ మహిళల హాకీ టోర్నమెంట్లో భారత జట్టు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనుంది. నేటి నుంచి ఈనెల 14వ తేదీ వరకు జరిగే ఈ మెగా టోర్నీలో భారత జట్టు శుక్రవారం పూల్ 'బి'లోని తమ తొలి మ్యాచ్లో థాయ్లాండ్తో ఆడుతుంది. ప్రపంచ ర్యాంకింగ్స్లో భారత్ తొమ్మిదో స్థానంలో... థాయ్లాండ్ 30వ స్థానంలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో భారత్ భారీ విజయంపై గురి పెట్టింది. పూల్ 'బి'లో భారత్, థాయ్లాండ్లతోపాటు జపాన్ (12వ ర్యాంక్), సింగపూర్ (31వ ర్యాంక్) జట్లున్నాయి. శుక్రవారం థాయ్లాండ్తో మ్యాచ్ తర్వాత... శనివారం జపాన్తో, సోమవారం సింగపూర్తో భారత్ ఆడుతుంది. పూల్ 'ఎ'లో చైనా, దక్షిణ కొరియా, మలేసియా, చైనీస్ తైపీ జట్లున్నాయి. లీగ్ దశ ముగిశాక రెండు పూల్ల నుంచి తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీఫైనల్ 'సూపర్-4' దశకు అర్హత సాధిస్తాయి. 'సూపర్-4' మ్యాచ్లు ముగిశాక టాప్-2లో నిలిచిన రెండు జట్లు ఫైనల్లో టైటిల్ కోసం పోటీపడతాయి. ఆసియా కప్ విజేత జట్టుకు వచ్చే ఏడాది బెల్జియం-నెదర్లాండ్స్ వేదికగా జరిగే ప్రపంచ కప్ టోర్నమెంట్కు నేరుగా అర్హత లభిస్తుంది. చీలమండ గాయంతో టోర్నీ నుంచి తప్పుకున్న మాజీ కెప్టెన్, గోల్కీపర్ సవితా పూనియా స్థానంలో గోల్ కీపింగ్ బాధ్యతలు బిచ్చూదేవి, బన్సారి సోలంకి తీసుకుంటారు. దీపిక లేని లోటును డిఫెన్స్లో ఉదిత, నిక్కీ ప్రధాన్, మనీషా చౌహాన్, ఇషిక, సుమన్ దేవి భర్తీ చేయాల్సి ఉంటుంది. నేహా, కెప్టెన్ సలీమా టెటె, లాల్రెమ్సియామి, షర్మిలా దేవి, సునెలితా టొప్పో, వైష్ణవిలతో భారత మిడ్ఫీల్డ్ పటిష్టంగా ఉంది. ఫార్వర్డ్ శ్రేణిలో నవ్నీత్ కౌర్, సంగీత, ముంతాజ్ ఖాన్, బ్యూటీ డుంగ్డుంగ్, రుతుజా, సాక్షి సత్తా చాటాల్సి ఉంటుంది. ఈ టోర్నీ భారత చీఫ్ కోచ్ హరేంద్ర సింగ్కు కూడా పరీక్షగా నిలువనుంది. ఇటీవల యూరోపియన్ అంచె ప్రొ లీగ్లో భారత జట్టు నిరాశాజనక ప్రదర్శన కనబరిచింది. ప్రొ లీగ్లో భారత జట్టు 100 కంటే ఎక్కువ పెనాల్టీ కార్నర్లను



సమర్పించుకోగా.. బెల్జియంతో జరిగిన పోరులో ఏకంగా 17 పెనాల్టీ కార్నర్లు ఉన్నాయి. 1985లో మొదలైన ఈ టోర్నీలో భారత జట్టు రెండుసార్లు (2004, 2017) చాంపియన్గా, రెండుసార్లు (1999, 2009) రన్నరప్గా నిలిచింది. మూడుసార్లు (1993, 2013, 2022) మూడో స్థానాన్ని పొందిన టీమిండియా ... రెండుసార్లు (1989, 2007) నాలుగో స్థానాన్ని దక్కించుకుంది.

# సచిన్ తండ్రి, కోచ్, సోదరునికు కృతజ్ఞతలు



క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా.. తనను ప్రభావితం చేసిన తండ్రి రమేశ్ తెందూల్కర్, చిన్ననాటి కోచ్ రమాకాంత్ అచ్రేకర్, తన సోదరుడు అజిత్తో దిగిన చిత్రాలను ఇన్స్టా వేదికగా పంచుకున్నారు. తాను ఈ ముగ్గురి నుంచి ఎంతో నేర్చుకున్నానని పోస్ట్ చేశారు. 'నా ప్రయాణం ఒక నాణెం, కిట్ బ్యాగ్, అలాగే దారి చూపించిన ముగ్గురు.. నా తండ్రి, అచ్రేకర్ సార్, అజిత్ ప్రోత్సాహంతో ప్రారంభమైంది. వారికి ఎప్పటికీ నేను కృతజ్ఞుణ్ని' అని సచిన్ తెందూల్కర్ ఇన్స్టా వేదికగా పంచుకున్నారు. సచిన్ చిన్ననాటి కోచ్ అచ్రేకర్ను భారత ప్రభుత్వం ప్రసిద్ధ ద్రోణాచార్య అవార్డుతో సత్కరించింది సచిన్ తండ్రి రమేశ్ ఓ ప్రముఖ మరాఠీ కవి. ఆయన 1999లో మరణించారు. తన తండ్రి తనతో ఎప్పుడూ సౌమ్యంగా వ్యవహరించేవారని సచిన్ గుర్తు చేసుకున్నారు. అలాగే తన క్రికెట్ కలను నెరవేర్చుకోవడానికి మనస్ఫూర్తిగా అనుమతించారన్నారు. 'నా తండ్రి నిత్యం నాపై శ్రద్ధ చూపేవారు. నాతో ఎప్పుడూ ఆయన కఠినంగా వ్యవహరించలేదు. నా కలలను సాకారం చేసుకోవడానికి అని సచిన్ తెందూల్కర్ పేర్కొన్నారు. సచిన్ చిన్ననాటి కోచ్ అచ్రేకర్ను ఆయన నాకు మద్దతుగా నిలిచారు. ఆయన తన పిల్లలందరినీ పెంచిన విధానం, నిత్యం మాకు ప్రేమ, స్వేచ్ఛను అందివ్వడం అద్భుతం.నేను ఆయన్ను అంతగా ప్రేమించడానికి మిలియన్ కారణాలలో ఇదీ ఒకటి. నేను ఆయన వల్లే ఇలా ఉన్నాను' అని సచిన్ తెందూల్కర్ పేర్కొన్నారు. సచిన్ చిన్ననాటి కోచ్ అచ్రేకర్ను భారత ప్రభుత్వం ప్రసిద్ధ ద్రోణాచార్య అవార్డుతో సత్కరించింది. 87 ఏళ్ల వయసులో జనవరి 2, 2019న ఆయన కన్నుమూశారు. భారత మాజీ క్రికెటర్లు రామ్నాథ్ పార్కర్, ఏక్నాథ్ సోల్కర్, బల్విందర్ సింగ్ సంధు, లాల్చంద్ రాజ్పుత్, చంద్రకాంత్ పండిత్, ప్రవీణ్ ఆమ్రే, వినోద్ కాంబ్లీ, సమీర్ డిఘే, సంజయ్ బంగర్, పరాస్ మాంబ్రే, రమేష్ పొవార్, అజిత్ అగార్కర్, సాయిరాజ్ బహుతులే వీరంతా రమాకాంత్ అచ్రేకర్ శిష్యులే కావడం విశేషం.

# మెస్సీ డబుల్‌తో అర్జెంటీనాకు ఘనవిజయం

గురువారం బ్యూనస్ ఎయిర్స్లో జరిగిన భావోద్వేగ సన్నివేశాల్లో అర్జెంటీనా తరపున లియోనెల్ మెస్సీ రెండు గోల్స్ చేయగా, వచ్చే ఏడాది జరిగే ప్రపంచ కప్లో ఉరుగ్వే, కొలంబియా మరియు పరాగ్వే ప్రస్తుత ఛాంపియన్లతో చేరాయి. ఉత్తర అమెరికాలో జరిగే టోర్నమెంట్లో అర్జెంటీనా ఇప్పటికే తమ స్థానాన్ని బుక్ చేసుకున్నందున, వెనిజులాపై 3-0 తేడాతో స్వదేశంలో జరిగిన విజయంలో మెస్సీ 39వ మరియు 80వ నిమిషాల్లో గోల్ చేశాడు. ఎనిమిది సార్లు బాలన్ డి'ఓర్ గెలుచుకున్న మెస్సీ, తన దేశం తరపున తన చివరి హోమ్ క్వాలిఫైయర్లో మాస్ మాన్యుమెంటల్ స్టేడియంలో 80,000 మంది అభిమానుల ముందు మెరిశాడు.వచ్చే ఏడాది ప్రపంచ కప్ సమయంలో అర్జెంటీనా లెజెండ్ 39 ఏళ్లు నిండుతాయి, కానీ అతని వృద్ధాప్యం ఉన్నప్పటికీ లియోనెల్ స్కాలోని జట్టు తమ కిరీటాన్ని కాపాడుకోవడంలో అతను మరో కీలక పాత్ర పోషించబోతున్నట్లు కనిపిస్తోంది.కిక్ఆఫ్కు ముందు మెస్సీ తన ముగ్గురు కుమారులతో పాటు ఉన్నాడు మరియు ఈ సందర్భంగా అతని తండ్రి జార్జ్ కూడా హాజరయ్యారు.ఉరుగ్వే తన సొంత మైదానంలో పెరూను 3-0 తేడాతో ఓడించి యునైటెడ్ స్టేట్స్, కెనడా మరియు మెక్సికోలలో తమ స్థానాన్ని సుస్థిరం చేసుకుంది, కొలంబియా అదే స్కోరుతో బొలీవియాను ఓడించింది.ఇప్పటికే అర్హత సాధించిన ఈక్వెడార్తో జరిగిన 0-0 హోమ్ డ్రా తర్వాత పరాగ్వే కూడా 2026 ఫైనల్స్కు చేరుకుంది.బ్రెజిల్ కూడా ఇప్పటికే దక్షిణ అమెరికా నుండి అర్హత సాధించింది.బియెల్సా మళ్ళీ అదే చేసింది మోంటెవీడియోలో కిక్కిరిసిన ఎస్టాడియో సెంటెనారియోలో 60,000 మంది ముందు, రోడ్రిగో అగ్యుర్రే మార్సెలో బియెల్సా యొక్క ఉరుగ్వేను 14 నిమిషాల్లో ముందుకు నడిపించాడు.క్లబ్ అమెరికా ఫార్వర్డ్ అత్యధికంగా దూసుకెళ్లి పెరూ గోల్ కీపర్ పెడ్రో గల్లీస్ను అధిగమించి టాప్ కార్నర్లోకి అద్భుతమైన హెడర్ను ఉంచాడు.1930 మరియు 1950లో ప్రపంచ కప్ విజేతలైన ఉరుగ్వేయన్లు అర్హత సాధించడానికి మరియు వారి



ఆకర్షణీయమైన అనుభవజ్ఞుడైన కోచ్ బియెల్సాను మరోసారి టోర్నమెంట్కు పంపడానికి కేవలం ఒక పాయింట్ మాత్రమే అవసరం.70 ఏళ్ల అతను ఇప్పుడు మూడవ జట్టును ప్రపంచ కప్ అర్హతకు తీసుకెళ్లాడు.2023లో ఉరుగ్వే కోచ్గా బియెల్సా నియామకం ఉత్సాహంతో, ఆనందంతో కూడా స్వాగతం పలికింది, కానీ బలహీనమైన అర్హత ప్రచారం ఆ ఉత్సాహాన్ని తగ్గించింది.%జూచీవీజుదీూా% లోని 10 జట్లలో ఆరు జట్లు 2026 కి స్వయంచాలకంగా అర్హత సాధించే వ్యవస్థలో అర్హత సాధించే అవకాశం ఎప్పుడూ ఉంటుంది, మరో జట్టు ఇంటర్-కాంటినెంటల్ ప్లే-ఆఫ్లోకి వెళుతుంది.వెనిజులా ప్రస్తుతం ఏడవ స్థానంలో ఉంది, మరో క్వాలి ఫైయర్ మిగిలి ఉంది.జార్జియన్ డి అరస్కేటా గంట ముందు ఉరుగ్వే ఆధిక్యాన్ని రెట్టింపు చేశాడు, ఉరుగ్వే రాజధానిలో పార్టీ వాతావరణాన్ని నిర్ధారించాడు.ఫెడెరికో వినాస్ సమయం ముగియడానికి 10 నిమిషాల ముందు మూడో గోల్ చేశాడు.బొలీవియాపై సునాయాస విజయంతో కొలంబియా కూడా వచ్చే వేసవిలో జరిగే మ్యాచ్లో తమ స్థానాన్ని పదిలం చేసుకుంది.2014 ప్రపంచ కప్లో బ్రేక్అవుట్ స్టార్ అయిన 34 ఏళ్ల రియల్ మాడ్రిడ్ మరియు బేయర్న్ మ్యూనిచ్ అటాకర్ జేమ్స్ రోడ్రిగ్జ్ అరగంట తర్వాత దూసుకెళ్లాడు. జాన్ కార్డోబా 74వ నిమిషంలో తన గోల్తో ఎటువంటి ఆలస్యంగా భయాలు లేకుండా చూసుకున్నాడు, జువాన్ ఫెర్నాండో క్వింటెరో మూడో గోల్ చేశాడు. ఉరుగ్వే లాగే, పరాగ్వే కూడా ఈక్వెడార్ను ఆతిథ్యమిచ్చినప్పుడు అర్హత సాధించడానికి డ్రా మాత్రమే అవసరం.

గోల్ లేని ప్రతిష్టంభనను అధిగమించి వారు తమ పనిని పూర్తి చేసుకున్నారు మరియు 2010 తర్వాత వారి తొమ్మిదవ ప్రపంచ కప్లో ఉన్నారు కానీ మొదటిసారి.

# ఎంపిక కాకున్నా స్టార్లతో వైరల్ ప్లేయింగ్-11



ఆసియాకప్-2025 సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్లో అబుదాబి వేదికగా అఫ్గానిస్తాన్, హాంకాంగ్ జట్లు తలపడనున్నాయి. ఈ టోర్నీ కోసం భారత జట్టు కూడా యూఏఈ గడ్డపై అడుగు పెట్టింది. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని భారత బృందం.. శుక్రవారం సాయంత్రం దుబాయ్లోని ఐసీసీ ఆకాడమీలో తొలి ప్రాక్టీస్ సెషన్లో పాల్గోనుంది.టీమిండియా తమ మొదటి మ్యాచ్లో సెప్టెంబర్ 10న దుబాయ్ వేదికగా యూఏఈతో తలపడనుంది. అయితే ఈ ఖండాంతర టోర్నీకి చాలా మంది స్టార్ ప్లేయర్లు దూరమయ్యారు. ముఖ్యంగా భారత జట్టులో కీలక ఆటగాళ్లు యశస్వి జైశ్వాల్, శ్రేయస్ అయ్యర్.. పాక్ జట్టులో మహ్మద్ రిజ్వాన్, బాబర్ ఆజం, నషీంలకు చోటు దక్కకపోవడం అందరని ఆశ్చర్యపరిచింది. అద్భుతమైన ఫామ్లో ఉన్న జైశ్వాల్ను సెలక్టర్లు స్టాండ్బై జాబితాలో చేర్చారు. అయ్యర్ను అయితే పూర్తిగా పరిగణలోకి తీసుకోలేదు. ఇప్పటికి భారత జట్టు సెలక్షన్పై విమర్శలు వస్తూనే ఉన్నాయి. అయితే ఆసియాకప్కు ఎంపిక కాని ఆటగాళ్లతో కూడిన ప్లేయింగ్ ఎలెవన్ జాబితా ఒకటి సోషల్ మీడియాలో వైరలవుతోంది.

**కెప్టెన్గా శ్రేయస్ అయ్యర్ :** ఈ ప్లేయింగ్ ఎలెవన్లో భారత్ నుంచి యశస్వి జైశ్వాల్, శ్రేయస్ అయ్యర్, వాషింగ్టన్ సుందర్, సిరాజ్కు చోటు దక్కగా.. పాక్ నుంచి రిజ్వాన్, బాబర్, కమ్రాన్ గుఆల్, నసీం షాకు అవకాశమిచ్చారు. అదేవిధంగా బంగ్లాదేశ్ నుంచి మెహది హసన్ మిరాజ్, నహిద్ రాణా.. శ్రీలంక నుంచి ఏంజులో మాథ్యూస్ ఈ తుది జట్టులో ఉన్నారు.ఈ జట్టుకు కెప్టెన్గా శ్రేయస్ అయ్యర్ను ఎంపిక చేశారు. ఓపెనర్లుగా జైశ్వాల్, బాబర్ ఆజం ఉండగా.. ఫస్ట్ డౌన్లో అయ్యర్కు ఛాన్స్ దక్కింది. ఇక మూడో స్థానంలో రిజ్వాన్, నాలుగో స్థానంలో కమ్రాన్ గులాం ఉన్నారు. ఆల్రౌండర్ల కోటాలో మాథ్యూస్, మెహది హసన్ మిరాజ్, సుందర్లకు అవకాశం దక్కింది. ఫాస్ట్ బౌలర్లగా నసీం షా, సిరాజ్, రాణాలకు చోటు లభించింది.

# గ్రాండ్ స్విస్‌లో భారత్‌కు మిశ్రమ ఫలితాలు



సమర్కండ్ (ఉజ్బెకిస్తాన్): అంతర్జాతీయ చెస్ సమాఖ్య (ఫిడే) గ్రాండ్ స్విస్ టోర్నమెంట్ ఓపెన్ విభాగంలో భారత గ్రాండ్మాస్టర్, ప్రపంచ చాంపియన్ దొమ్మరాజు గుకేశ్ విజయంతో ఖాతా తెరిచాడు. ఎటెని బాక్రోట్ (ఫ్రాన్స్)తో జరిగిన తొలి గేమ్లో నల్ల పావులతో ఆడిన గుకేశ్ 45 ఎత్తుల్లో గెలిచాడు. భారత్కే చెందిన గ్రాండ్మాస్టర్లు విదిత్, అభిమన్యు పురాణిక్ కూడా తొలి గేముల్లో నెగ్గగా... ఇరిగేశి అర్జున్, ప్రజ్ఞానంద, నిహాల్ సరీన్, రౌనక్ సాధ్వాని, లియోన్, ప్రణవ్, నారాయణన్ తమ గేమ్లను 'డ్రా' చేసుకున్నారు. పెంటేల హరికృష్ణ, మురళీ కార్తికేయన్, ఆర్యన్ చోప్రా, ఓపెన్ విభాగంలో పోటీపడుతున్న మహిళా గ్రాండ్మాస్టర్ దివ్య దేశ్ముఖ్కు తొలి గేమ్లో ఓటమి ఎదురైంది. మహిళల విభాగం తొలి రౌండ్లో భారత గ్రాండ్మాస్టర్ వైశాలి 56 ఎత్తుల్లో గుల్రుఖ్ బేగం (ఉజ్బెకిస్తాన్)పై, వంతిక అగర్వాల్ 65 ఎత్తుల్లో యూలియా (ఉక్రెయిన్)పై నెగగ్గా... మార్సెల్ ఎఫ్రోమ్స్కీ (ఇజ్రాయెల్)తో జరిగిన గేమ్ను ద్రోణవల్లి హారిక 55 ఎత్తుల్లో 'డ్రా' చేసుకుంది.

# జైపూర్‌పై టైటాన్స్ గెలుపు



విశాఖ స్పోర్ట్స్: ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్) 12వ సీజన్లో మొదటి రెండు మ్యాచ్లలో ఓడిన తెలుగు టైటాన్స్ జట్టు మూడో మ్యాచ్తో గెలుపు బోణీ చేసింది. గురువారం జరిగిన పోరులో టైటాన్స్ 37-32తో మాజీ చాంపియన్ జైపూర్ పింక్ పాంథర్స్ను ఓడించింది. టైటాన్స్ కెప్టెన్ విజయ్ మలిక్, ఆల్రౌండర్ భరత్ హుడా చెరో 8 పాయింట్లతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. రెయిడర్ చేతన్ సాహు, డిఫెండర్ అజిత్ పవార్ కూడా చెరో 5 పాయింట్లు సాధించి సహకరించారు. జైపూర్ తరఫున నితిన్ కుమార్ (13 పాయింట్లు) ఒంటరి పోరాటం వృథా అయింది. మ్యాచ్ 13వ నిమిషంలో ప్రత్యర్థిని ఆలౌట్ చేసి ఆధిక్యం సాధించిన టైటాన్స్, పదునైన డిఫెన్స్తో తొలి అర్ధ భాగాన్ని 16-9తో ముగించింది. మరో పది నిమిషాల తర్వాత ఇది 23-16కు మారింది.అయితే ఆ తర్వాత రెయిడర్ నితిన్ ఒక్కసారిగా చెలరేగి టైటాన్స్ను ఆలౌట్ చేయడంతో పాటు సూపర్ రెయిడ్ సాధించాడు. దాంతో చివరి మూడు నిమిషాల్లో అంతరం కేవలం మూడు పాయింట్లకు తగ్గి ఉత్కంఠ పెరిగింది. అయితే విజయ్ మలిక్ ఒత్తిడిని అధిగమించి రెండు పాయింట్లు రాబట్టడంతో టైటాన్స్ ఊపిరి పీల్చుకుంది.

**తొలిసారి గోల్డెన్‌రెయిడ్లో గెలుపు :** పుణేరి పల్టన్, దబంగ్ ఢిల్లీ మధ్య హోరాహోరీగా సాగిన మరో మ్యాచ్లో చివరకు 'గోల్డెన్ రెయిడ్' ద్వారా ఫలితం వచ్చింది. ఇందులో ఢిల్లీ విజేతగా నిలిచింది. నిర్ణీత సమయంలో ఇరు జట్లు 28-28 పాయింట్లతో సమంగా నిలిచాయి. ఆ తర్వాత 'టైబ్రేక్'లో కూడా స్కోరు 5-5తో సమంగానే ముగిసింది. అనంతరం 'గోల్డెన్ రెయిడ్' కోసం టాస్ నెగ్గిన ఢిల్లీ తరఫున అశు మలిక్ రెయిడింగ్కు వెళ్లి అద్భుతంగా 2 పాయింట్లు సాధించడంతో జట్టుకు గెలుపు దక్కింది.

suryachitramagazine@gmail.com

సూర్య సినిమా

## సెప్టెంబర్ 19న
# వీర చంద్రహాస

ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర రికార్డులు సృష్టించిన మహావతార్ నరసింహ తర్వాత హొంబలే ఫిల్మ్స్ సమర్పణలో ఈనెల 19న విడుదల కాబోతున్న వీర చంద్రహాస కంచి కామాక్షి కోల్‌కతా కాళీ క్రియేషన్స్ బ్యానర్‌పై ఎమ్‌వీ రాధాకృష్ణ తెలుగులో విడుదల చేస్తున్న కన్నడ చిత్రం 'వీర చంద్రహాస'. మంచి టేస్ట్ ఉన్న ప్రొడ్యూసర్‌గా రాధాకృష్ణకు గుర్తింపు ఉంది. గతంలో శివరాజ్ కుమార్ నటించిన 'వేద', ప్రజ్వల్ దేవరాజ్ నటించిన 'రాక్షస' చిత్రాలను తెలుగులో రిలీజ్ చేసిన ఆయన.. తాజాగా 'వీర చంద్రహాస' తెలుగు రైట్స్‌ను దక్కించుకున్నారు. సెప్టెంబర్ 19న ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. ఇటీవల ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర రికార్డులు సృష్టించి మూడు వందల కోట్లు కలెక్షన్స్ రాబట్టిన మహావతార్ నరసింహ తర్వాత హొంబలే ఫిల్మ్స్ సమర్పణలో విడుదల చేస్తున్న వీర చంద్రహాస చిత్రంపై అంచనాలు నెలకొన్నాయి. ఆ చిత్రం తరహాలోనే ఇది కూడా ప్రేక్షకుల ఆదరణ పొందుతుందని నిర్మాతలు అన్నారు.



కేజీయఫ్, సలార్ లాంటి యాక్షన్ చిత్రాలకు సంగీతం అందించి మ్యూజిక్ డైరెక్టర్‌గా ఒక సంచలనం సృష్టించిన రవి బస్రూర్.. 'వీర చంద్రహాస' చిత్రానికి దర్శకత్వం వహించారు. కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ కీలక పాత్ర పోషించిన ఈ చిత్రంలో శిథిల్ శెట్టి, నాగశ్రీ జీఎస్, ప్రసన్న శెట్టిగార్ మందార్తి, ఉదయ్ కడబాల్, రవీంద్ర దేవాడిగ, నాగరాజ్ సర్వెగర్, గుణశ్రీ ఎం నాయక్, శ్రీధర్ కాసర్కోడు, శ్వేత అరెహోల్, ప్రజ్వల్ కిన్నాల్ ప్రధాన పాత్రలు పోషించారు. కన్నడ అగ్ర నిర్మాణ సంస్థ హొంబలే ఫిల్మ్స్ సమర్పణలో ఓంకార్ మూవీస్ బ్యానర్‌పై ఎన్ ఎస్ రాజ్‌కుమార్ నిర్మించారు. కన్నడలో విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ టాక్‌ను సొంతం చేసుకుంది. దీంతో ఈ మూవీ తెలుగు రిలీజ్ కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇటీవల హీరో విశ్వక్ సేన్ విడుదల చేసిన ట్రైలర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది.

వీర చంద్రహాస అనేది 'మహాభారతం'లోని అశ్వమేధిక పర్వంలోని కథ. ఇది ఒక అనాథ కుర్రాడి గొప్ప కథను చెబుతుంది. పరాక్రమవంతుడు, సద్గుణవంతుడు వీర చంద్రహాసుడు అవుతాడు. సినిమా చరిత్రలో మొట్ట మొదటిసారిగా యక్షగానం వెండితెరపై పూర్తి వైభవంతో రావడం ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ ఎక్స్‌పీయెన్స్ ఇచ్చేలా ఈ చిత్రం ఉంటుంది.

# "లిటిల్ హార్ట్స్"కు
## హీరో విజయ్ దేవరకొండ విషెస్



మౌళి తనూజ్, శివానీ నాగరం హీరో హీరోయిన్లుగా నటించిన మూవీ "లిటిల్ హార్ట్స్". ఈ రోజు గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వచ్చిన ఈ సినిమా అన్ని కేంద్రాల నుంచి సూపర్ హిట్ టాక్‌తో ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. తాజాగా "లిటిల్ హార్ట్స్" సినిమాకు బెస్ట్ విశెస్ అందించారు స్టార్ హీరో విజయ్ దేవర కొండ. తనకు ఇష్టమైన టీమ్ ఈ చిత్రానికి పనిచేసిందని, "లిటిల్ హార్ట్స్" సినిమా ప్రేక్షకులందరి మనసు గెలుచుకోవాలని విజయ్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. త్వరలోనే "లిటిల్ హార్ట్స్" సినిమా చూస్తానని విజయ్ దేవరకొండ తెలిపారు. "లిటిల్ హార్ట్స్" చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ బ్యానర్ పై దర్శకుడు సాయి మార్తాండ్ రూపొందించారు. "90S మిడిల్ క్లాస్ బయోపిక్" ఫేమ్ డైరెక్టర్ ఆదిత్య హాసన్ "లిటిల్ హార్ట్స్" మూవీకి నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమాను నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటి థియేట్రికల్ రిలీజ్ చేశారు.

# 'ఓ.. చెలియా' పాట



ఎస్ఆర్ఎస్ మూవీ క్రియేషన్స్, ఇందిరా దేవీ ప్రొడక్షన్స్ బ్యానర్‌ల మీద రూపాశ్రీ కొపురు నిర్మిస్తున్న చిత్రం 'ఓ.. చెలియా'. ఈ మూవీకి కథ, కథనం, దర్శకత్వ బాధ్యతల్ని ఎం. నాగ రాజశేఖర్ రెడ్డి నిర్వర్తిస్తున్నారు. నాగ ప్రణవ్, కావేరి కర్ణిక, ఆద్య రెడ్డి ప్రధాన పాత్రలో నటించిన ఈ మూవీకి సంబంధించిన ప్రమోషన్స్‌ను ప్రారంభించారు. రాకింగ్ స్టార్ మంచు మనోజ్ చేతుల మీద 'ఓ.. చెలియా' నుంచి ఫస్ట్ సింగిల్‌ను రిలీజ్ చేయించారు. 'నువ్వే చెప్పు చిరుగాలి' అంటూ సాగే ఈ పాటను మంచు మనోజ్ విడుదల చేశారు. పాటను రిలీజ్ చేసిన అనంతరం చిత్ర యూనిట్ కి మంచు మనోజ్ అభినందనలు తెలియజేశారు. ఈ పాటను సాయి చరణ్ ఆలపించగా.. ఎంఎం కుమార్ బాణీని అందించారు. ఇక సుధీర్ బగడి రాసిన సాహిత్యం ఆకట్టుకునేలా ఉంది. లిరికల్ వీడియోని చూస్తుంటే మంచి ప్రేమ కథా చిత్రాన్ని అందించబోతోన్నట్టుగా కనిపిస్తోంది. ఇక హీరో హీరోయిన్ల కెమిస్ట్రీ చాలా ఫ్రెష్‌గా, ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించేలా ఉంది. ఈ మూవీకి సురేష్ బాలా కెమెరామెన్‌గా, ఉపేంద్ర ఎడిటర్‌గా పని చేస్తున్నారు. త్వరలోనే ఈ మూవీకి సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటించబోతోన్నారు.

# 'జాతస్య మరణం ధ్రువం' యూనిక్ థ్రిల్లర్
## - హీరో జెడీ చక్రవర్తి

జెడి చక్రవర్తి, నరేష్ అగస్త్య, సీరత్ కపూర్ లీడ్ రోల్స్ లో నటిస్తున్న యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ 'జాతస్య మరణం ధ్రువం'. శ్రవణ్ జొన్నాడ రచన, దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని త్రిష ప్రెజెంటర్ గా సురక్ష్ బ్యానర్‌పై మల్కాపురం శివ కుమార్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాతో ప్రీతీ జంఘియానీ రీఎంట్రీ ఇస్తోంది. ఇప్పటికే విడుదలైన టైటిల్ గ్లింప్స్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ టీజర్ లాంచ్ చేశారు. జె.డి చక్రవర్ మాట్లాడుతూ.. నిర్మాత శివగారు చాలా పాషన్ వున్న ప్రొడ్యూసర్. 'జాతస్య మరణం ధ్రువం' పోస్ట్ ప్రొడక్షన్ ముంబైలో ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా చేస్తున్నారు. సినిమా కోసం డబ్బుని మంచినీళ్లు లాగా ఖర్చు పెడుతున్నారు. మా అందరికంటే సినిమాని ఆయనే ఎక్కువగా బిలీవ్ చేశారు. నాకు ఈ అవకాశం ఇచ్చిన శివ గారికి థాంక్యూ. ఆయన పాషన్ వలనే సినిమా అద్భుతంగా జరుగుతోంది. సీరత్ మంచి డాన్సర్, కొరియోగ్రాఫర్, సింగర్. తనకి సినిమా అంటే పిచ్చి. ఈ సినిమాలో తన పెర్ఫార్మెన్స్ అందరికీ నచ్చుతుంది. నరేష్‌కి నాకు చాలా పోలికలు ఉన్నాయి. తనకి చాలా మొహమాటం. డైరెక్టర్ శ్రవణ్ సినిమాని చాలా అద్భుతంగా తీశాడు. 'జాతస్య మరణం ధ్రువం' టైటిల్ సజెస్ట్ చేసింది నేనే. టైటిల్ క్రెడిట్ నాకే వస్తుంది మలయాళం నుంచి వచ్చే సినిమాలు బావుంటాయంటాం. 'జాతస్య మరణం ధ్రువం' ఆ కోవకి చెందిన సినిమా. తప్పకుండా అందరికీ నచ్చుతుంది. హీరో నరేష్ అగస్త్య మాట్లాడుతూ..ఈ సినిమా కథ వినగానే చాలా నచ్చింది. మంచి కంటెంట్ ఓరియెంటెడ్ స్క్రిప్ట్. జె.డి చక్రవర్తి, శరత్ కపూ ర్‌తో కలిసి వర్క్ చేయడం చాలా ఆనందంగా అనిపించింది. జేడీ ఇంపాక్ట్ నా మీద చాలా వుంది. గులాబీలో చేసిన బైక్ సాంగ్ వల్ల నేను బైక్స్ మీద 70లాక్స్ ఇన్వెస్ట్ చేశాను. మా ఇద్దరికీ బైక్స్ అంటే చాలా ఇష్టం. నిర్మాత శివ చాలా ప్యాషన్‌తో ఈ సినిమా చేశారు.



# 'మటన్ సూప్' నుంచి మంచి మాస్ ఎనర్జిటిక్ సాంగ్



డిఫరెంట్ కథ, కథనాలతో రామకృష్ణ వట్టికూటి సమర్పణలో అలుక్కా స్టూడియోస్, శ్రీ వారాహి ఆర్ట్స్, భవిష్య విహార్ చిత్రాలు బ్యానర్లపై రమణ్, వర్షా విశ్వనాథ్ హీరో హీరోయిన్లుగా రామచంద్ర వట్టికూటి తెరకెక్కించిన చిత్రం 'మటన్ సూప్'. 'విట్‌నెస్ ది రియల్ క్రైమ్' ట్యాగ్ లైన్. మల్లిఖార్జున ఎలికా (గోపాల్), రామకృష్ణ సనపల, అరుణ్ చంద్ర వట్టికూటి నిర్మాతలుగా రానున్న ఈ నూతన చిత్రానికి సంబంధించిన టైటిల్ పోస్టర్, మోషన్ పోస్టర్, పాటలు ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. రీసెంట్‌గా తనికెళ్ల భరణి రిలీజ్ చేసిన 'హర హర శంకరా' అనే పాట కూడా మంచి ప్రశంసల్ని దక్కించి, మంచి వ్యూస్‌తో దూసుకుపోతోంది. ఈ క్రమంలో తాజాగా ప్రముఖ నటుడు మురళీ మోహన్ 'కల్లు కొట్టు కాడ' అంటూ సాగే మరో మంచి మాస్ ఎనర్జిటిక్ నంబర్‌ను రిలీజ్ చేశారు. ఈ ప్రత్యేక గీతాన్ని సూరన్న రచించారు. సూరన్న, రేలారే రేలా గోపాల్, సుజాత వాసు కలిసి ఆలపించిన ఈ పాటకు వెంకీ వీణ అందించిన బాణీ ఎంతో క్యాచీగా ఉంది. ఇక లిరికల్ వీడియోని చూస్తుంటే సత్య మాస్టర్ కొరియోగ్రఫీ మరో స్పెషల్ అట్రాక్షన్ కానున్నట్టుగా కనిపిస్తోంది. మురళీ మోహన్ మాట్లాడుతూ .. "మటన్ సూప్' టైటిల్ చాలా బాగుంది. మల్లిఖార్జున ఎలికా (గోపాల్), రామకృష్ణ సనపల, అరుణ్ చంద్ర వట్టికూటి నిర్మాతలుగా రామకృష్ణ వట్టికూటి సమర్పణలో రామచంద్ర వట్టికూటి తెరకెక్కించారు. యంగ్ టీం చేసిన ఈ ప్రయత్నానికి పెద్ద సక్సెస్ దక్కాలి. సాంగ్ చాలా బాగుంది. అల వైకుంఠపురములో సూరన్న మంచి పాటను పాడారు. జాన పద గీతాలు ప్రస్తుతం ఎక్కువ సక్సెస్ అవుతున్నాయి. 'మటన్ సూప్' పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. చిత్ర దర్శకుడు రామచంద్ర వట్టికూటి మాట్లాడుతూ .. "మటన్ సూప్'లోని 'కల్లు కొట్టు కాడ' పాటను రిలీజ్ చేసిన మురళీ మోహన్‌కి థాంక్స్. ఈ విషయంలో సహకరించిన మా సీనియర్ జర్నలిస్ట్ ప్రభు గారికి, మా అన్నకి థాంక్స్. సినిమా చాలా బాగా వచ్చింది.

# 'భద్రకాళి' నుంచి పవర్ ఫుల్ సాంగ్



తెలుగు ప్రేక్షకులను అలరించిన 'మార్గన్' విజయం తర్వాత విజయ్ ఆంటోనీ మరో పవర్ ఫుల్ ప్రాజెక్ట్‌తో 'భద్రకాళి' వస్తున్నారు. విజయ్ ఆంటోనీకి ల్యాండ్‌మార్క్ మూవీగా నిలిచే ఈ చిత్రానికి అరుణ్ ప్రభు దర్శకత్వం వహించగా, సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్‌పై రామాంజనేయులు జవ్వాజీ నిర్మించారు. ఈ ప్రాజెక్ట్‌ను విజయ్ ఆంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్, మీరా విజయ్ ఆంటోనీ సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ఫస్ట్ సింగిల్ కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ తాజాగా జిల్ జిల్ సాంగ్‌ని రిలీజ్ చేశారు. విజయ్ ఆంటోని పవర్ ఫుల్ సాంగ్‌గా కంపోజ్ చేశారు. భోలే షావలి స్వయంగా రాసి పాడిన ఈ సాంగ్ హై ఎనర్జీతో ఆకట్టుకుంది. సాంగ్ లోని పవర్ ప్యాక్డ్ విజువల్స్ సినిమాపై చాలా క్యురియాసిటీ పెంచాయి. తెలుగులో మార్గన్ సినిమాను విజయం దిశగా నడిపించిన ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ సినిమాను కూడా తెలుగులో రిలీజ్ చేస్తుంది. రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా సపోర్ట్ కూడా ఉండడంతో ప్రాజెక్ట్‌పై మంచి బజ్ ఉంది. ఈ సినిమాలో వాగై చంద్రశేఖర్, సునీల్ కృష్ణపాని, సెల్ మురుగన్, తృప్తి రవీంద్ర, కిరణ్, రినీ బాట్, రియా జితు, మాస్టర్ కేశవ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. టాప్ టెక్నికల్ టీం ఈ సినిమాకి పని చేస్తున్నారు. షెల్లీ కాలిస్ట్ డీవోపీ, విజయ్ ఆంటోనీ స్వయంగా మ్యూజిక్ అందిస్తున్నారు. రేమండ్ డెరిక్ ఎడిటర్. రాజశేఖర్ ఫైట్ మాస్టర్. శ్రీరమన్ ఆర్ట్ డైరెక్టర్. తెలుగులో డైలాగ్స్‌ని రాజశేఖర్ రెడ్డి రాశారు.

# డిస్నీ నుండి కొత్త పోస్టర్, 'ట్రాన్: ఏరీస్'

ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న "ట్రాన్: ఏరీస్" చిత్రానికి సంబంధించిన కొత్త పోస్టర్, ట్రైలర్‌ను డిస్నీ విడుదల చేసింది. సైన్స్ ఫిక్షన్‌లో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ట్రాన్ (1982), దాని సీక్వెల్ ట్రాన్: లెగసీ (2010) తర్వాత వస్తున్న మూడవ చాప్టర్ ఇది. ఈ చిత్రం భారతదేశంలో అక్టోబర్ 10, 2025న ఇంగ్లీష్, హిందీ,



తమిళం, తెలుగు భాషల్లో విడుదల కానుంది. డిజిటల్ ప్రపంచం నుండి రియల్ ప్రపంచంలోకి అడుగుపెట్టే అధునాతన ప్రోగ్రామ్ ఏరీస్ ఒక ప్రమాదకరమైన మిషన్‌లో నడిచే కథ ఇది. ఇదే మానవజాతి మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ జీవుల మధ్య మొదటి భేటీగా నిలుస్తుంది. జెఫ్ బ్రిడ్జెస్ మళ్లీ తన పాత్రలో కనిపించడం ఫ్రాంచైజ్ అభిమానులకు పెద్ద ఆకర్షణ. జారెడ్ లేటో ప్రధాన పాత్రలో నటించగా, గ్రెటా, ఎవాన్ పీటర్స్, హసన్ మినహాజ్, జోడీ టర్నర్–స్మిత్, గిల్లియన్ ఆండర్సన్ వంటి అంతర్జాతీయ తారాగణం కనిపించనున్నారు. గ్రామీ అవార్డు గెలుచుకున్న బ్యాండ్ నైన్ ఇంచ్ నైల్స్ అందించిన ప్రత్యేక గీతం "As Alive As You Need Me To Be" సినిమాకి మరో ముఖ్య హైలైట్. దర్శకత్వం జోయాకిమ్ రోన్నింగ్ వహించగా, సీన్ బేలీ, జారెడ్ లేటో, స్టీవెన్ లిస్బెర్గర్ వంటి ప్రముఖులు నిర్మాణ బాధ్యతలు తీసుకున్నారు.

# స్ట్రీమింగ్‌కి రెడీ అయిన రజనీకాంత్ 'కూలి'

సూపర్ స్టార్ రజనీకాంత్ ప్రధాన పాత్రలో నటించిన ఉత్సాహ భరితమైన యాక్షన్ థ్రిల్లర్ కూలి చిత్రము యొక్క ప్రత్యేక ప్రపంచ వ్యాప్త ప్రసారాన్ని ప్రకటించింది. లోకేష్ కనగరాజ్ రచించి, దర్శకత్వం



వహించిన అనిరుద్ధ్ స్వరరచన చేసిన ఈ చిత్రములో నాగార్జున, సౌబిన్, ఉపేంద్ర, శృతి హాసన్, సత్యరాజ్, ఆమీర్ ఖాన్, రచిత రామ్, మరియు పూజ హెగ్డే వంటి అగ్ర తారాగణం ముఖ్యపాత్రలలో నటించారు. కూలి సెప్టెంబరు 11 నుండి తమిళములో, భారతదేశము మరియు ప్రపంచ వ్యాప్తంగా 240 దేశాలు మరియు భూభాగాలలో ప్రైమ్ వీడియో పై ప్రత్యేకంగా ప్రసారం అవుతుంది, ఇది తెలుగు, మళయాళం మరియు కన్నడ భాషలలోకి డబ్ చేయబడింది. విశాఖపట్నం రేవుల నేపథ్యములో సెట్ చేయబడిన కూలి చిత్ర కథ, రెబెల్‌గా మారిన దేవ అనే ఒక మాజీ కూలి తన ప్రాణ స్నేహితుడి అనుమానాస్పద మరణము గురించి దర్యాప్తు చేస్తుండగా ఒక స్మగ్లింగ్ సిండికేట్ ను కనుగొనడము గురించి సాగుతుంది. రహస్య ఎలెక్ట్రిక్ కుర్చీ, భూస్థాపితం చేయబడిన నిజాలు మరియు దాగి ఉన్న ఒక ద్రోహిని కనుక్కోవడం వలన అతను ద్రోహము మరియు అసంపూర్ణ వ్యాపారాల ఒక ప్రమాదకరమైన ఆటలోకి లాగబడతాడు. న్యాయము కోసం పోరాటం తన గతానికి సంబంధించిన జ్ఞాపకాలతో ఢీకొట్టగా, దేవా ప్రయాణము న్యాయము, నిజాయితీ, మను గడ మరియు తిరిగుబాటుల కొరకు కనికరంలేని యుద్ధముగా మారుతుంది.

# 'అర్జున్ చక్రవర్తి'కిగానూ
## నాలుగు అవార్డులు

'అర్జున్ చక్రవర్తి' చిత్రంతో కెమెరామెన్‌గా జగదీష్ చీకటి పేరు ఎక్కువగా వినిపిస్తోంది. విజువల్ ట్రీట్‌గా మూవీని తెరకెక్కించిన జగ దీష్ చీకటి పనితనం గురించి ప్రస్తుతం అందరూ మాట్లాడుకుంటున్నారు. 'అర్జున్ చక్రవర్తి' చిత్రానికి గానూ ఎన్నో అంతర్జాతీయ వేడుకల్లో బెస్ట్



సినిమాటోగ్రఫర్‌గా జగదీష్ చీకటి అవార్డుల్ని అందుకున్నారు. 'అర్జున చక్రవర్తి' ప్రస్తుతం విజయవంతంగా దూసుకుపోతోండటంతో కెమెరామెన్ జగదీష్ చీకటి చెప్పిన సంగతులివే..

మీ నేపథ్యం ఏంటి? మీ సినీ ప్రయాణం ఎలా మొదలైంది?

జేఎన్టీయూ ఫైన్ ఆర్ట్స్ కాలేజీలో చదువుతున్న రోజుల్లోనే ఫోటోగ్రఫీలో ఎన్నో అవార్డులు సాధించాను. నాకు డ్రాయింగ్, ఫోటోగ్రఫీ అంటే చాలా ఇష్టం. ఫోటోగ్రఫీలోనూ మాస్టర్స్ చేశాను. దూరదర్శన్‌లోనూ పని చేశాను. స్టిల్ ఫోటోగ్రఫీలోనూ అవార్డులు వచ్చాయి. వందకు పైగా షార్ట్ ఫిల్మ్స్, డాక్యుమెంటరీ ఫిల్మ్స్, ఎన్నో కమర్షియల్ యాడ్స్, ఎన్నో ప్రాజెక్టులను చేశాను. అలా చేస్తున్న సమయంలోనే 'జత కలిసే' మూవీకి అవకాశం వచ్చింది. అక్కడ కొత్త వాళ్లందరం కలిసి ఆ మూవీని చేశాం. ఆ సమయంలోనే 'నాయకి', ఆర్జీవీ ప్రొడక్షన్స్ నుంచి 'భైరవ గీత' ఇలా చాలా ప్రాజెక్టులు వచ్చాయి.

సినిమాల్లోకి వస్తానంటే మీ ఫ్యామిలీ నుంచి ఎలాంటి సపోర్ట్ ఉండేది?

మా నాన్న ఇరిగేషన్ డిపార్ట్మెంట్‌లో ఉద్యోగం చేస్తారు. నాకు ఎప్పుడూ కూడా ఫుల్ సపోర్ట్ ఇస్తుండేవారు. నచ్చిన పని ఏదైనా సరే చేయమని, వంద శాతం ఎఫర్ట్ పెట్టమని అనేవారు. అందుకే నేను దూరదర్శన్‌లో ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలేశాను. అప్పుడు కూడా నాకు ఫుల్ సపోర్ట్ ఇచ్చారు.

'అర్జున్ చక్రవర్తి' విషయంలో మీ వర్క్ ఎక్స్‌పీరియెన్స్ గురించి చెప్పండి?

మన ఇండియాలో గొప్ప టెక్నీషియన్లు ఉన్నారు. హాలీవుడ్ స్థాయికి ధీటుగా మనం తీస్తున్నాం. మా 'అర్జున్ చక్రవర్తి' కూడా అదే స్థాయిలో ఉంటుంది. ఆ స్థాయి లుక్ వచ్చేందుకు నేచురల్ లైటింగ్‌లోనే షూటింగ్ చేశాం. సౌండ్ అయినా, సినిమాటోగ్రఫీ అయినా కూడా దర్శకుడి విజన్‌కు తగ్గట్టుగా ఉంటుంది. సినిమా సక్సెస్‌లో ఈ డిపార్ట్మెంట్‌ల ప్రాధాన్యత చాలా ఉంటుంది. దర్శకుడితో సింక్ అవ్వాలి, ప్రొడక్షన్ సపోర్ట్ ఉండాలి. అప్పుడే రిజల్ట్ బాగా వస్తుంది.

దర్శకులతో ఎప్పుడైనా క్రియేటివ్ డిఫరెన్సెస్ వచ్చాయా?

డీఓపీ అంటే.. డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ.. అంటే అతను కూడా ఓ డైరెక్టర్ అన్న మాట. అందుకే దర్శకుడితో బాగా సింక్ అవ్వాలి.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044